సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+4 వెల: ₹ 5.50
సంపుటి: 15
సంచిక: 172
సోమవారం 12-9-2022
SIMULTANEOUSLY PRINTED AT SRIKAKULAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పారిశ్రామిక రంగానికి దీటుగా సేద్యరంగం ఎదగాలి. వ్యవసాయ ఫలాలు పదింతలు పెరగాలి'

JEE ADV. 2022 ఆల్ కేటగిరీ 100 లోపు ర్యాంకులు

Rank	Name	HT No.
1	SHISHIR R.K	1033118
1	V SAI SIDDHARTHA	6092069
1	OJAS MAHESHWARI	1072025
2	LAKSHMI SAI LOHITH REDDY P	6077384
2	GNANA MAHESH.VETCHA	5044295
2	B.GIRISH	6086033
4	V SAI SIDDHARTHA	5092099
4	AKSHATH REDDY A	6081157
4	VISHAL NAIKMALOTH M	6090048
5	U ASHISH RANA	6137244
5	P. MANI RAJ	6076234
6	B HAREN SATHVIK	1036888
7	K SAI ADITYA	6085407
7	DHYEYA VAKKALAGADDA	5036018
8	DHEERAJ K	6091299
8	SNEHITH REDDY PODDUTURI	6078017
10	GNANA MAHESH.VETCHA	5044295
10	G V KRISHNA SAI SURESH	5036358
11	DEEVYANSHU MALU	5021237
11	MITHILA BANOTH	6086034
12	NANDAN MANJUNATH I	6082339
12	CH.PAVAN KUMAR	6025173
14	T SHREYAS REDDY	6082309
15	SRI RAM S	6089475
17	ARIHANT VASHISTA	1072753
17	M.SAI NIKHIL	6094874
19	CH.VARUN	6122136
21	HARSH KUMAR	2021562
21	MADHAV VUTKOORI	5084363
21	A.AMRESHWAR	6078003
22	SOURABH SUNIL ARGE	6097126
26	OJAS MAHESHWARI	1072025
26	M. LOKESH	6130156
28	ARPIT ANIL AGRAWAL	2043425
33	VENKATA SAI MUKHESH M	6092383
33	KRISH JOHNSON	1034198
38	KRISHNA TEJA SANDEEP V	6092038
38	J.UDAY KARTHIK	6089421
40	B HAREN SATHVIK	1036888
40	SAI BHANU TEJABADUGU B	5025222
40	MOURYA	7006004
43	SAI ADITYAK K	6085407
43	PANKAJ NATHV V	5086056
43	SAI DISHANTH BANOTH	6079241
44	AKSHATH REDDY A	6081157
44	VENKATESH AKULA	6079382
44	JATIN CHOWHAN	6076254
45	M PRAVEEN	6079460
49	TAPATYESH PANCHAJANYA J	6034217
54	BLOOMY KATTUPALLI	5036381
58	KANISHK SHARMA	4033132
59	SAMBHAV JAIN	2044235
59	ANUDEEP GANNOJU	6076325
60	JWALA LIKHITHA REDDY M	5039150
61	VARSHITH.A	6025095
61	S.RISHITHA	6180189
62	CHAITANYA SAI TEJA GANIPA	5051069
66	R.SREEVASTHAV	6130035
67	ABRAR SYED	6092214
69	DILEEP KUMAR SIRIPURAM	6098125
69	ANGATI JOHN BANYAN	6037436
74	HARSHAL SINGH SINDAL	1072486
76	BANOTH RAKESH	6116105
77	ANIKETH CHATTOPADYAY	6087454
77	B.SHIVANI	6090039
79	V MAHESH KUMAR	1027329
79	NAGA SASIBHUSHAN Y	6023042
81	ARNAV JAIN	1074360
81	SAI SPOORTHI MUNNANGI	5037427
82	T S S BRUHADEESWAR REDDY	6079224
82	M BHAVESH CHOWDARY	6033122
84	YASWATH SAI.VALETI	5050029
84	C V PAVANEESWAR REDDY	6079040
86	P.SAI KAMAL	6076339
86	SARAT VAMSI D	5046385
86	AMRUTH RAJ MEDIKONDA	6033308
87	PRIYANKA.AMITI	5047095
88	A SRIKAR	6079101
91	TOUSIF AHAMADP P	6025153
94	PRAVEEN KUMAR REDDY P	6037005
96	SAI SRINIVAS SRIKANTAM	6038342
97	JEEVAN.M	6023020
97	VISLAVATH. VIJAYENDRA	6083355
98	VISWA SAI HAVISH R	6036266
99	D V V JAYANTH KUMAR REDDY	6076284
100	ARAVIND GAVINIKADI	6090094

many more...

BELOW 10 ALL CAT. 18

BELOW 100 ALL CAT. 92

BELOW 1000 ALL CAT. 612

INDIA'S BIGGEST TALENT HUNT EXAM

NSAT
NARAYANA SCHOLASTIC APTITUDE TEST
• APPEAR • ASSESS • ACHIEVE
for classes I to XII students

N-SAT OFFLINE EXAM: 12 & 20 NOV 2022

N-SAT ONLINE EXAM: OCT 2022: 26, 27, 28, 29, 30; NOV 2022: 2, 3, 4, 5, 6

*WIN A TRIP TO NASA — *5 STUDENTS WILL WIN A TRIP TO NASA

JEE-MAIN & ADV.
REPEATER / LONGTERM
NEW BATCH
CLASSES COMMENCE ON 15-9-2022

SCAN QR CODE FOR TOPPERS TESTIMONIALS

UPTO 100% SCHOLARSHIP*

NO EXAMINATION FEE

SCHOLARSHIP* WORTH OF CRORES

BOARDS BOOSTER CAPSULE for CLASSES VII - XII

OLYMPIAD CAPSULE for CLASSES VII - IX

NTSE CAPSULE for CLASS X

SRAMAYEVA JAYATHE
నారాయణ విద్యాసంస్థలు

drusya

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

Call: 1800 102 3344 | SUBSCRIBE | www.narayanagroup.com


'ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు తరాలు ఎవరినీ క్షమించవు'


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 14+4 వెల: ₹ 5.50
సంపుటి: 15
సంచిక: 172

సోమవారం 12-9-2022

SIMULTANEOUSLY PRINTED AT SRIKAKULAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



శ్రీచైతన్య తరగతి గదినే టాపర్లకు నిలయంగా మార్చాం
అందుకే... వేలాదిగా ఐఐటీ ర్యాంకులు సాధించాం
Super 60, IPL ప్రోగ్రాములతో విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు
డా॥ బి.ఎస్. రావు
ఫౌండర్-ఛైర్మన్
శ్రీమతి సుష్మ
అకడమిక్ డైరెక్టర్
ఆలిండియా టాప్ 10 లోపు ర్యాంకులు (ఆల్ కేటగిరి)
1 1 2 2 3 3 4 4 5 5 6 6 8 9
P KARTHIKEYA
D. JOHN JOSEPH
MENDA HIMA VAMSI
NUTHAKKI RITHIK
PALLI JALAJAKSHI
KAARAN JASHWANTH
SANSKAR SHAURYA
K. VARUN GUPTHA
GANDU HARIDEEP
GOLLA SAI HARSHITH
MANDALA RAHUL
R. RUSHIKESH
ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య సాధించిన టాప్ 1000 లోపు 124 ర్యాంకులు
109 110 113 119 125 126 139 142 149 152 188 191 194 201
203 206 210 223 230 232 247 250 255 263 267 281 292 299
312 320 322 331 332 336 346 352 368 389 396 398 405 408
413 444 451 475 483 497 510 513 518 529 534 536 539 547
559 576 598 600 606 622 628 630 654 655 662 670 680 691
704 757 760 766 781 784 787 788 800 801 804 811 818 823
824 842 849 872 873 883 886 899 924 931 937 941 954 998
RANK
శ్రీచైతన్య ఆలిండియా కేటగిరీ ర్యాంకులు
11 RANK K BHAVYA SRI HT.No. 6036339
11 RANK K GIREESH HT.No. 6039209
12 RANK M YASHWANTH HT.No. 6036377
13 RANK B JASWANTH K R HT.No. 6036002
13 RANK MADHAVA S G HT.No. 6036015
14 RANK P RAVIKISHORE HT.No. 6037002
14 RANK KOYYANA SUHAS HT.No. 6036138
15 RANK B C VENKATA VIGNESH HT.No. 6089199
16 RANK B SHASHANK HT.No. 6039119
17 RANK ADITYA AJEY HT.No. 3020011
18 RANK E SARATH C HT.No. 6039003
19 RANK MRINAL GARG HT.No. 7017231
19 RANK T U KARTHIKEYA HT.No. 6037116
19 RANK C D SWAROOP HT.No. 5046343
21 RANK HARSH KUMAR HT.No. 2021562
22 RANK MENDA HIMA VAMSI HT.No. 6038250
22 RANK N HARSHA VARDHAN HT.No. 6038367
22 RANK D CHETHAN SWAROOP HT.No. 6038250
23 RANK J Y V VENKATA SAI HT.No. 6089322
23 RANK A RAJENDRA M HT.No. 2070173
24 RANK P JALAJAKSHI HT.No. 6039005
INDIA'S LARGEST SCHOLARSHIP EXAM
SCORE STEM CHALLENGE
INDIA'S LARGEST SCHOLARSHIP EXAM
For Grades 1-13
OFFLINE Exam Dates
OCT 9th & 16th (SUNDAY)
REGISTER NOW
₹1000* Crores worth Scholarships
100 Cash Rewards
5 Trips to NASA
Upto 100% SCHOLARSHIP
For more details visit:
infinitylearn.com/score
JEE-MAIN | JEE-ADVANCED
LONG-TERM 2023
అడ్మిషన్లు జరుగుచున్నవి
Scan QR Code for Website
శ్రీచైతన్య విద్యాసంస్థలు
www.srichaitanya.net
క్లాసులు 15 సెప్టెంబర్ 2022 నుండి ప్రారంభం
ప్రతిభావంతమైన విద్యార్థులకు ఆకర్షణీయమైన ఫీజ్ రాయితీ కలదు
వివరాలకు సంప్రదించండి:
విజయవాడ: 96526 99222, 97040 65666, 97019 11666, గుంటూరు: 97042 88444
విశాఖపట్నం: 91776 39378, 91772 06961, హైదరాబాద్: మాదాపూర్: బాలురు-91777 36808, 91005 89991, బాలికలు-91000 54074, నల్లకుంట: 91775 49043, 72889 61311

సోమవారం 12-9-2022


'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 172

SIMULTANEOUSLY PRINTED AT SRIKAKULAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



సూపర్ స్వియాటెక్

ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న ప్రపంచ నంబర్‌వన్, పోలాండ్ టెన్నిస్ స్టార్ ఇగా స్వియాటెక్ యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ చాంపియన్‌గా అవతరించింది. ఫైనల్లో 6–2, 7–6 (7/5)తో ప్రపంచ ఐదో ర్యాంకర్ ఆన్స్ జబర్‌పై గెలిచింది. విజేతగా నిలిచిన స్వియాటెక్‌కు రూ.20 కోట్ల 71 లక్షలు ప్రైజ్‌మనీగా లభించాయి. స్వియాటెక్ కెరీర్‌లో ఇది మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్.

9లో



రష్యాకు ఎదురుదెబ్బ

తూర్పు ఉక్రెయిన్‌లోని పలుచోట్ల రష్యా సేనలు ఓటమి చవిచూశాయి. యుద్ధంలో దీనిని కీలక మలుపుగా భావిస్తున్నారు.

వివరాలు 6లో



కేరళ డీఎన్‌ఏలోనే 'జోడో' సందేశం

కేరళ రాష్ట్రం అందరినీ గౌరవిస్తుందని, విద్వేషాల వ్యాప్తిని ఎంతమాత్రం అనుమతించదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రశంసించారు.


వివరాలు 6లో



ఒకే వేదికపై సీజేఐతో షిండే

సీజేఐ జస్టిస్ యు.యు.లలిత్‌తో మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే ఒకే వేదికను పంచుకోవడం రాజకీయ వివాదానికి దారి తీసింది.

వివరాలు 6లో



పునరుద్ధరణ సాధ్యం కాదు

కశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 పునరుద్ధరణ సాధ్యం కాదని కాంగ్రెస్ మాజీ నేత గులాంనబీ ఆజాద్ తేల్చిచెప్పారు.

వివరాలు 6లో

రారాజు ఇకలేరు

పోస్ట్ కోవిడ్ సమస్యలతో నెలరోజులుగా ఆస్పత్రిలో కృష్ణంరాజు

చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున కన్నుమూత

శోక సంద్రంలో కుటుంబ సభ్యులు, అభిమానులు

జూబ్లీహిల్స్‌లోని నివాసానికి తరలివచ్చిన సినీ, రాజకీయ ప్రముఖులు

సంతాపం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రులు వైఎస్ జగన్, కేసీఆర్

నేడు తెలంగాణలోని మొయినాబాద్ సమీపంలో ఉన్న ఫామ్‌హౌస్‌లో అంత్యక్రియలు

అధికార లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఆదేశం

2లో



వెండితెరపై కృష్ణంరాజుది నిండురూపం..	అభినయం.. అమోఘం / వాచికం.. అద్భుతం	సిల్వర్ స్క్రీన్‌పై చెరిగిపోని ముద్ర.. ఆ కటౌట్



పౌరాణికం, జానపదం, సాంఘికం.. ఇలా అన్ని రకాల చిత్రాల్లో నిరూపించుకున్న పరిపూర్ణ నటుడు కృష్ణంరాజు. తెరపై శక్తివంతమైన పాత్రలతో 'రెబల్‌స్టార్' అనిపించుకున్న ఈ వెండితెర 'భక్త కన్నప్ప' శివైక్యం పొందారు. అయితే చేసిన సినిమాల ద్వారా.. మంచి పనుల ద్వారా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోతారు. 1940 జనవరి 20న పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరులో జన్మించారు కృష్ణంరాజు. బీకాం మూడో సంవత్సరం చదువుతూ మధ్యలోనే చదువు మానేశారు. ఆ తర్వాత ఫొటోగ్రఫీ అంటే ఇష్టంతో హైదరాబాద్‌లో స్టూడియో ఆరంభించారు. అంతకుముందు జర్నలిస్ట్‌గానూ పనిచేశారు. సినిమాల్లోకి రావాలనే ఆలోచన లేనప్పటికీ.. వచ్చిన అవకాశం కాదనలేక 'చిలకా గోరింక'తో వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత విలన్‌గా, సపోర్టింగ్ యాక్టర్‌గా, హీరోగా, నిర్మాతగా తనదైన ముద్ర వేశారు. రాజకీయాల్లోనూ అడుగుపెట్టారు. ఈ 'వెండి తెర రారాజు' అనారోగ్యం కారణంగా ఆదివారం తుదిశ్వాస విడిచారు.

కృష్ణం రాజసం 8లో ఆకలి బాధ.. తీరని ఆశలు



బీజేపీ సీనియర్ నేత, సినీ నటుడు కృష్ణంరాజు మరణం కలచివేసింది. రాబోయే తరాలు కృష్ణంరాజు నటనా కౌశలాన్ని స్మరించుకుంటూ ఉంటాయి. సమాజ సేవలోనూ ముందున్న ఆయన రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తున్నా. -ప్రధాని మోదీ



కేంద్ర మాజీ మంత్రి, ప్రముఖ సినీ నటుడు రెబల్ స్టార్ కృష్ణంరాజు గారి మృతి బాధాకరం. నటుడిగా, రాజకీయ నాయకుడిగా ఆయన ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. - సీఎం జగన్

ఏది నిజం?

ఇసుక కాదది.. ఎల్లో బురద

- వాస్తవాలతో పనిలేకుండా 'ఈనాడు' తప్పుడు కథనాలు
- బాబు హయాంలో ఉచిత మంటూ అడ్డగోలు దోపిడీ.. జనానికి భారీ రేటు.. చంద్రబాబు ఇంటి వెనకే రాత్రీపగలూ లారీలు
- అడ్డొచ్చిన అధికారులపై దౌర్జన్యం
- ఇప్పుడు ప్రభుత్వానికి ఏటా రూ.750 కోట్ల ఆదాయం
- ధరపై ప్రతి వారం పత్రికల్లో ప్రకటనలు.. తేడా వస్తే ఎస్‌ఈబీకి ఫిర్యాదు
- కట్టుదిట్టంగా పర్యవేక్షణ
- ప్రజలకు అప్పటికన్నా తక్కువ ధరకే.. వర్షాకాలంలోనూ ఇబ్బంది లేకుండా రీచ్‌లలో నిల్వలు
- జేపీ సంస్థకు టెండర్ దక్కినప్పుడూ విషపురాతలు
- ఆ సంస్థ సబ్ కాంట్రాక్టరుకిస్తే.. అంతా తమిళం వాళ్లే అంటూ కథనాలు.. ఇప్పుడేమో తమిళ సంస్థ తప్పుకుంటోందంటూ అబద్ధాలు
- 'వైఎస్సార్ కళ్యాణమస్తు' నుంచి దృష్టి మరల్చడానికే ఈ చీప్ ట్రిక్

4లో

న్యూస్‌రీల్

తప్పిన వాయు'గండం'



బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడి ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వైపు కదులుతోంది. దీనివల్ల రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. వాయుగుండం సోమవారానికి అల్పపీడనంగా బలహీనపడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.

వివరాలు 3లో

శ్రీలంక 'సిక్సర్'



ఆసియా కప్ క్రికెట్ టోర్నీలో ఆరోసారి విజేతగా నిలిచిన శ్రీలంక. పాకిస్తాన్‌తో ఆదివారం జరిగిన ఫైనల్లో శ్రీలంక 23 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించింది. తొలుత శ్రీలంక 20 ఓవర్లలో 170 పరుగులు చేయగా... పాక్ 147 పరుగులకు ఆలౌటై ఓడిపోయింది.

వివరాలు 9లో

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాలపై సర్వత్రా హర్షం

పేదిళ్లలో పెళ్లి సందడి

బాలికల విద్యను ప్రోత్సహించడమే లక్ష్యంగా పథకానికి రూపకల్పన

- కనీసం పదో తరగతి పాసయ్యే వరకు చదివించాలన్నది సామాజిక బాధ్యత
- ఇందులో భాగంగానే ఈ పథకాల అర్హతలో స్వల్ప మార్పు
- పదవ తరగతి పూర్తి చేయడం కాదు.. ఉత్తీర్ణత సాధించాలని సవరణ
- ఈ నిబంధనకు ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టీకరణ
- అర్హతలో మార్పు చేస్తూ సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వులు
- సీఎం జగన్‌కు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభినందనలు
- గత ప్రభుత్వంలో కంటే ఎక్కువ సాయం చేస్తున్నారని ప్రశంసలు


విశాఖ బీచ్ రోడ్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ప్రజలు

సాక్షి, అమరావతి: పేద వర్గాల యువతుల వివాహాలకు అండగా నిలవడంతో పాటు బాలికల్లో అక్షరాస్యత శాతం పెంపుదలే లక్ష్యంగా అక్టోబర్ 1వ తేదీ నుంచి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాను అమలు చేస్తామని ప్రకటించడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులు, భవన నిర్మాణ కార్మిక వర్గాల నుంచి

మిగతా 2వ పేజీలో ▶

'పార్టీల' ఐక్యత తక్షణావసరం

- బీజేపీకి కాంగ్రెస్ ప్రత్యామ్నాయం కాదని తేలిపోయింది.. జాతీయ రాజకీయాల్లోకి రావాలంటూ ఒత్తిడి పెరుగుతోంది
- త్వరలో జాతీయ పార్టీ ఏర్పాటు..
- కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామితో భేటీలో తెలంగాణ సీఎం కేసీఆర్

- వివరాలు 2లో


ఆదివారం హైదరాబాద్‌లో కేసీఆర్‌తో సమావేశమైన కుమారస్వామి

తెలుగు విద్యార్థుల విజయకేతనం

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఏపీ, తెలంగాణ విద్యార్థుల ర్యాంకుల మోత

- ఆలిండియా 2, 4, 6, 10 ర్యాంకులతో ఏపీ ధమాకా
- 100లోపు ర్యాంకుల్లో 25 మంది తెలుగు విద్యార్థులే
- రేపటి నుంచి జోసా కౌన్సెలింగ్
- 6 విడతల్లో సీట్ల కేటాయింపు
- ఈసారి ఐఐటీ, ఎన్ఐటీ తదితర సంస్థల్లో 54,477 సీట్లు


లోహిత్‌రెడ్డి ఆలిండియా 2వ ర్యాంక్


సాయి సిద్ధార్థ ఆలిండియా 4వ ర్యాంక్

సాక్షి, అమరావతి: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ల్లో ప్రవేశానికి నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్–2022 ఫలితాల్లో రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు దుమ్మురేపారు. ఏపీ, తెలంగాణ నుంచి దాదాపు 30 వేల మంది విద్యార్థులు హాజరవ్వగా.. అఖిల భారత స్థాయిలో 100లోపు ర్యాంకుల్లో 25 మంది, 200లోపు 48 మంది, 300లోపు 79 మంది, 400లోపు ర్యాంకుల్లో 100 మందికి పైగా విద్యార్థులు సత్తా చాటారు. ఇక 2, 4, 6, 10 ర్యాంకులతో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను నిర్వహించిన ఐఐటీ–బాంబే ఆదివారం ఈ ఫలితాలను విడుదల చేసింది. కామన్ ర్యాంకులతో పాటు వివిధ కేటగిరీల్లోని ఆలిండియా ర్యాంకుల్లోనూ తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. ఆలిండియా కామన్ ర్యాంకుల్లో పోలు లక్ష్మీసాయి లోహిత్‌రెడ్డి 2వ ర్యాంకు..

మిగతా 7వ పేజీలో ▶

'జేఈఈ అడ్వాన్స్‌డ్'లో ఎస్సీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

అర్హత సాధించిన 37 మంది

7లో

ప్రతీ ఆర్బీకేలో ఓ వలంటీర్

- రైతులకు నిరంతర సేవల కోసం ఏర్పాటు
- సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు
- ఆర్బీకే కార్యకలాపాలపై ఈ వలంటీర్లకు ప్రత్యేక శిక్షణ.. ఈనెల 20 నుంచి అందుబాటులోకి వారి సేవలు

- వివరాలు 3లో



ఆప్ సర్కార్‌పై మరో దర్యాప్తు

బస్సుల కొనుగోలు అక్రమాలపై సీబీఐ'.. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ నిర్ణయం



- ఢిల్లీలో 1,000 లో–ఫ్లోర్ బస్సుల కొనుగోలు వ్యవహారంపై సీబీఐ దర్యాప్తుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆదేశాలు జారీ చేశారు. అవినీతి ఆరోపణలపై ఆప్ ప్రభుత్వం ఇంకా స్పందించలేదు. మరోవైపు సీఎం పదవిలో కొనసాగే అర్హత కేజ్రీవాల్‌కు లేదని బీజేపీ నేతలు విమర్శలు చేశారు.

- వివరాలు 6లో

మూడేళ్లలోనే 98.44 శాతం హామీల అమలు




- ఎన్నికల మేనిఫెస్టోలోని 98.44 శాతం హామీలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. రాజకీయాల్లో నిబద్ధత, నిజాయితీకి సీఎం జగన్ నిదర్శనమన్నారు. టీడీపీ హయాంలో హామీలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని దుయ్యబట్టారు.

2లో


..గేమ్‌లో భాగంగానే అలా చేశాడట సార్!

దిగ్భ్రాంతికి గురయ్యాను



తెలుగు సినీ దిగ్గజ నటుడు, కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు మనల్ని విడిచిపెట్టారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. ఆయన బహుముఖ నటనతో, సమాజ సేవతో కోట్ల మంది హృదయాలను గెలుచుకున్నారు. ఆయన మరణం తీరని లోటు

– అమిత్‌షా, కేంద్ర హోంమంత్రి

రాజకీయాలు, సినీ రంగంపై ప్రత్యేక ముద్ర



పాత్రికేయుడిగా ప్రస్థానం ప్రారంభించి హీరోగా, రాజకీయ నాయకుడిగా, పారిశ్రామికవేత్తగా కృష్ణంరాజు తనదైన ముద్ర వేశారు. అలాంటి మంచి మనిషి మరణం తీరని లోటు.

– కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి

కృష్ణంరాజు మృతిపట్ల గవర్నర్ విచారం



సాక్షి, అమరావతి: కేంద్ర మాజీ మంత్రి, సినీ నటుడు కృష్ణంరాజు మృతి పట్ల గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ విచారం వ్యక్తం చేశారు. కృష్ణంరాజు కుటుంబసభ్యులకు గవర్నర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారని రాజ్‌భవన్ వర్గాలు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నాయి.

సినీ, రాజకీయ లోకానికి తీరని లోటు



కేంద్ర మాజీ మంత్రి, రెబల్‌స్టార్ కృష్ణంరాజు మృతి సినీ పరిశ్రమకు, రాజకీయ లోకానికి తీరని లోటు. ఆయన కుటుంబంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. రాజకీయాల్లో మేమిద్దరం కలిసి పనిచేశాం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి.

– తమ్మినేని సీతారాం, స్పీకర్

మంచితనానికి మారుపేరు



సినీ, రాజకీయ రంగాలలో రెబల్‌స్టార్ కృష్ణంరాజు చెరగని ముద్ర వేశారు. మంచితనానికి మారుపేరైన ఆయన మరణం నన్ను కలిచివేసింది. తన విలక్షణ నటనతో ప్రేక్షకుల మదిలో రెబల్ స్టార్‌గా శాశ్వత స్థానం సంపాదించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. పార్లమెంటు సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ప్రజలకు మెరుగైన సేవలందించారు. కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.

– జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖ మంత్రి

సినీ పరిశ్రమలో రారాజు



తెలుగు సినీ పరిశ్రమ మానవత్వం కలిగిన గొప్ప వ్యక్తిని కోల్పోయింది. రెబల్‌స్టార్ కృష్ణంరాజు మరణం తీరనిలోటు. తెలుగు సినీ రంగానికి ఆయన ఒక రారాజు. విలక్షణ నటనతో ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నారు. కృష్ణంరాజు కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా.

– విజయ్‌చందర్, ఏపీఎఫ్‌డీసీ చైర్మన్

ఇది తీరని లోటు



తన యాభై ఏండ్ల సినీ ప్రస్థానంలో విలక్షణ నటనాశైలితో రెబల్ స్టార్‌గా ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిన కృష్ణంరాజు మరణం తీరని లోటు. లోక్‌సభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా రాజకీయ రంగం ద్వారా ప్రజలకు సేవలు అందించిన ఆయన మరణం బాధాకరం. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నా..

– కేసీఆర్, తెలంగాణ సీఎం

సంతాపం తెలిపిన ప్రముఖులు

లోక్‌సభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ప్రజలకు సేవలందించిన కృష్ణంరాజు మరణం విచారకరమని, తెలుగు చిత్ర పరిశ్రమ ఒక దిగ్గజ నటుడిని కోల్పోయిందని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ కూడా సంతాపం ప్రకటించారు. మంచితనానికి మారుపేరుగా అనేకమంది అభిమానాన్ని చూరగొన్న కృష్ణంరాజు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్టు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. నటుడిగా, రాజకీయ నాయకుడిగా ఆయన కృషి గొప్పదని టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

ప్రజలకు ఎనలేని సేవలందించారు



గుడివాడలో నివాళులర్పిస్తున్న భారతీ ప్రవీణ్‌పవార్, నాయకులు

కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు మరణం పట్ల కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి భారతీ ప్రవీణ్‌పవార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు తదితరులు సంతాపం తెలిపారు. విజయవాడ, గుడివాడలోని బీజేపీ కార్యాలయాల్లో కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. కృష్ణంరాజు మరణం దిగ్భ్రాంతి కలిగించిందని.. ఆయన లేని లోటు తీర్చలేనిదని పేర్కొన్నారు. బీజేపీకి, ప్రజలకు ఎనలేని సేవలందించారని కొనియాడారు.

కృష్ణంరాజు అంత్యక్రియలకు ప్రభుత్వ ప్రతినిధులు

హాజరుకానున్న మంత్రి చెల్లుబోయిన, చీఫ్ విప్ ప్రసాదరాజు

సాక్షి, అమరావతి: హైదరాబాద్‌లో సోమవారం జరిగే కేంద్ర మాజీ మంత్రి, ప్రముఖ నటుడు కృష్ణంరాజు అంత్యక్రియలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులుగా బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు హాజరుకానున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలన (రాజకీయ) శాఖ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రసూతి సమస్యలకు ఆధునిక వైద్యం

తిరుపతిలో ముగిసిన రాష్ట్ర స్థాయి సదస్సు

తిరుపతి తుడా: మూడు రోజులుగా తిరుపతిలో ప్రసూతి, గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైద్య సదస్సు ఆదివారంతో ముగిసింది. ఆధునిక విధానాలతో పాటు ప్రసూతి వైద్యంలో సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు. చివరి రోజు మొత్తం నాలుగు సెషన్లలో సదస్సు జరిగింది. గర్భిణుల్లో మూర్ఛ వ్యాధి, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్విమ్స్ డైరెక్టర్ వెంగమ్మ సూచనలు చేశారు. 'సేఫ్ మదర్, సేఫ్ బేబీ, సేఫ్ గైనకాలజిస్ట్' అనే అంశంపై డాక్టర్ పద్మజ మాట్లాడారు. ఈ ఏడాది ప్రసూతి, గైనకాలజీ సొసైటీ నినాదం కూడా అదే కావడం విశేషం. గర్భిణిల్లో థైరాయిడ్, తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ కావ్య వివరించారు. ఇన్ ఫెర్టిలిటీలో ల్యాప్రోస్కోపీ పాత్రపై డాక్టర్ రామచంద్రయ్య ప్రసంగించారు. అనంతరం పీజీ వైద్య విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. పేపర్ ప్రజెంటేషన్‌లో విజేతలుగా నిలిచిన వారికి జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో తిరుపతి గైనకాలజీ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ భారతి, ఉపాధ్యక్షులు సునీత సుబ్రమణ్యం, ఆశాలత, ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్ లక్ష్మీ సుశీల, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పార్థసారథిరెడ్డి, శేషసాయి, సునీత, మాధవి, భవాని, శ్రీదేవి, పద్మావతి, రాధ, ఉమాదేవి, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రారాజు ఇకలేరు

పోస్ట్ కోవిడ్ సమస్యలతో నెలరోజులుగా గచ్చిబౌలిలోని ఆస్పత్రిలో కృష్ణంరాజు

సాక్షి, హైదరాబాద్/మొయినాబాద్ రూరల్: కేంద్ర మాజీ మంత్రి, రెబల్ స్టార్ ఉప్పలపాటి కృష్ణంరాజు (83) ఆదివారం తెల్లవారుజామున కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. తెల్లవారుజామున 3.16 గంటలకు గుండె పోటుతో తుది శ్వాస విడిచారని వైద్యులు ప్రకటించారు. ఈ వార్తవిని కుటుంబ సభ్యులు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. కృష్ణంరాజు భౌతికకాయాన్ని ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 27లోని స్వగృహానికి తరలించి.. సందర్శనార్థం ఉంచారు.

నెల రోజులుగా వెంటిలేటర్‌పై..

కృష్ణంరాజు (83) కొంతకాలం నుంచి మధుమేహం, గుండె జబ్బులతో బాధపడుతున్నారు. గతేడాది రక్తనాళాల్లో అడ్డంకులతో వచ్చే పెరిఫెరల్ వాస్క్యులర్ వ్యాధి కారణంగా కాలుకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఏడాదిన్నర కింద కోవిడ్ సోకిన అనంతరం న్యుమోనియా, ఇన్ఫెక్టివ్ బ్రాంకై టిస్, కిడ్నీ సమస్యలు తలెత్తాయి. ఆరోగ్యం మరింతగా దెబ్బతినడంతో ఈ ఏడాది ఆగస్టు 5న ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. అప్పటి నుంచి ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. కృష్ణంరాజు దాదాపు నెల రోజులుగా వెంటిలేటర్ సపోర్టుతోనే ఉన్నారని.. ఆరోగ్యం విషమించి కన్నుమూశారని వైద్యులు తెలిపారు. కృష్ణంరాజుకు భార్య శ్యామలాదేవి, కుమార్తెలు ప్రసీద, ప్రకీర్తి, ప్రదీప్తి ఉన్నారు. ఆయన సోదరుడు ఉప్పలపాటి సూర్యనారాయణరాజు కుమారుడే సినీ నటుడు ప్రభాస్. కృష్ణంరాజు మరణవార్త తెలిసిన వెంటనే ప్రభాస్ కన్నీరుమున్నీరయ్యారు. ఇంటి వద్ద ఏర్పాట్లను ఆయనే స్వయంగా పర్యవేక్షించారు.

పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రముఖులు

కృష్ణంరాజు భౌతికకాయాన్ని పెద్ద సంఖ్యలో సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు సందర్శించి నివాళులు అర్పించారు. సినీ ప్రముఖులు చిరంజీవి, పవన్ కల్యాణ్, మహేశ్‌బాబు, జూనియర్ ఎన్టీఆర్, వెంకటేశ్, మోహన్‌బాబు, మురళీమోహన్, కోదండ రామిరెడ్డి, సి.కల్యాణ్, మంచు మనోజ్, దిల్‌రాజు, రాఘవేంద్రరావు, త్రివిక్రమ్, ప్రశాంత్ నీల్, వంశీ పైడిపల్లి, కీరవాణి, రాజు సుందరం, విజయ్ దేవరకొండ, నాని, గోపీచంద్, నరేశ్‌తోపాటు మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, కాంగ్రెస్ నేత వీహెచ్ తదితరులు నివాళులు అర్పించారు.



కృష్ణంరాజు భౌతికకాయం వద్ద విలపిస్తున్న ఆయన సతీమణి శ్యామలాదేవి

నేడు కనకమామిడి ఫాంహౌజ్‌లో అంత్యక్రియలు

రెబల్ స్టార్ కృష్ణంరాజు అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో జరగనున్నాయి. కృష్ణంరాజు సుమారు నాలుగేళ్ల క్రితం కనకమామిడి 3.25 ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని కొనుగోలు చేశారు. అందులో భవన నిర్మాణానికి కూడా చేపట్టారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఫామ్‌హౌజ్‌లో ఏర్పాట్లతోపాటు అక్కడికి వెళ్లే రహదారులను సిద్ధం చేస్తున్నారు. కృష్ణంరాజు అంత్యక్రియలకు ఏపీ ప్రభుత్వ ప్రతినిధులుగా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు హాజరుకానున్నారు.



కృష్ణంరాజు భౌతికకాయం వద్ద చిరంజీవి, ప్రభాస్, కృష్ణ, మోహన్‌బాబు తదితరులు

రాజకీయాల్లో పడిలేచిన కెరటం!

సాక్షి, హైదరాబాద్: రెబల్ స్టార్ కృష్ణంరాజు సినిమాల్లోనే కాకుండా రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేశారు. సినిమాలతో ఓ వెలుగు వెలుగుతున్న సమయంలోనే ఆయన రాజకీయాల వైపు ఆకర్షితులు అయ్యారు. 1991లో కాంగ్రెస్‌లో చేరిన ఆయన.. అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నరసాపురం నుంచి పోటీ చేశారు. అయితే టీడీపీ అభ్యర్థి భూపతిరాజు విజయకుమార్‌రాజు చేతిలో ఓటమి చవిచూశారు. కొంతకాలం సినిమాలపైనే దృష్టిపెట్టిన ఆయన 1998లో బీజేపీలో చేరారు. అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాకినాడ నుంచి ఎంపీగా గెలిచారు. ఆ లోక్‌సభ రద్దయి 1999లో మధ్యంతర ఎన్నికలు జరగడంతో బీజేపీ తరఫున నరసాపురం నుంచి పోటీ చేసి.. కాంగ్రెస్ అభ్యర్థి కనుమూరు బాపిరాజుపై గెలుపొందారు. రెండోసారి లోక్‌సభలోకి అడుగుపెట్టిన ఆయన కేంద్రంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1999–2000 మధ్య లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ స్కీమ్ కమిటీ సభ్యుడిగా, 2000లో కేంద్ర వాణిజ్య శాఖ సలహాకమిటీ సభ్యుడిగా పనిచేశారు. తొలిసారిగా 2000 సెప్టెంబర్ 30న వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2001 జూలై 22 వరకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రిగా, అప్పటి నుంచి 2002 జూన్ 20 వరకు రక్షణశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. ఇదే ఏడాది జూలై 1న వినియోగదారుల వ్యవహారాలు, ప్రజాపంపిణీ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2003 జనవరి 29 నుంచి 2004 మే 22 వరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిగా సేవలు అందించారు.

కలిసి రాని సెకండ్ ఇన్నింగ్స్

2004 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తరఫున నరసాపురం నుంచి పోటీచేసిన కృష్ణంరాజు.. కాంగ్రెస్ అభ్యర్థి చేగొండి హరిరామజోగయ్య చేతిలో ఓటమి చవిచూశారు. తర్వాత ఐదేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. 2009లో సినీ నటుడు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ టికెట్‌పై రాజమండ్రి నుంచి పోటీచేసి పరాజయం పాలయ్యారు. అయితే ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశాక.. కొంతకాలం రాజకీయాలకు దూరం పాటించారు. మళ్లీ 2014లో బీజేపీలో చేరి కొంత యాక్టివ్‌గా పనిచేశారు. ఈ సమయంలో కృష్ణంరాజుకు గవర్నర్ పదవి రాబోతున్నదనే ప్రచారం జరిగింది. కానీ ఆరోగ్యం సహకరించలేదు. బీజేపీలోనే కొనసాగినా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరమయ్యారు.

ప్రాంతీయ పార్టీల ఐక్యత తక్షణావసరం

సాక్షి, హైదరాబాద్: 'ప్రాంతీయ పార్టీల ఐక్యత ప్రస్తుత దేశ రాజకీయాల్లో తక్షణ అవసరం. కాంగ్రెస్ నాయకత్వంపై దేశ ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయిన పరిస్థితుల్లో బీజేపీకి ఆ పార్టీ ఎంతమాత్రం ప్రత్యామ్నాయం కాదని తేలిపోయింది. జాతీయ రాజకీయాల్లోకి రావాలంటూ నాపై ఒత్తిడి పెరుగుతోంది. బీజేపీ, మోదీ విధానాలపై పోరాడాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు..' అని సీఎం కేసీఆర్ కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామికి వివరించారు. ప్రగతిభవన్‌లో ఆదివారం వీరిద్దరూ సుమారు మూడు గంటలపాటు భేటీ అయ్యారు. ఇటీవల రైతు సంఘాల ప్రతినిధులతో జరిగిన చర్చల వివరాలను కూడా కేసీఆర్ ఆయనకు వివరించారు. త్వరలోనే జాతీయ పార్టీ ఏర్పాటు, విధివిధానాల రూపకల్పన జరుగుతుందన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ సుదీర్ఘ రాజకీయ అనుభవం ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి ఎంతో అవసరముందని, దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషిస్తున్న కేసీఆర్‌కు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని కుమారస్వామి తెలిపారు. అవసరమని, ఆయన జాతీయపార్టీ ఏర్పాటుచేయడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. తెలంగాణ మోడల్ దేశానికి ప్రజల మధ్య విభజన సృష్టించేందుకు జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టడంసహా పలు అంశాలపై వారు చర్చించారు. బీజేపీ ముక్త్ భారత్ కోసం సమిష్టి కృషిచేయాలని నిర్ణయించారు.

మూడేళ్లలోనే 98.44 శాతం హామీల అమలు

• సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నాగార్జున



సాక్షి, అమరావతి : ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల్లో 98.44 శాతం హామీలను అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. రాజకీయాల్లో నిబద్ధత, నిజాయితీ కలిగిన నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని.. దేశంలో మరే ముఖ్యమంత్రి కూడా ఈ విధంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని ప్రశంసించారు. ఆదివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని గుర్తు చేశారు. చంద్రబాబుకు ఆర్భాటం ఎక్కువ.. అమలు చేసింది తక్కువ.. అని దుయ్యబట్టారు. దళిత ద్రోహి చంద్రబాబు అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలను కాగితాలకే పరిమితం చేసి.. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం పిల్లలకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. మంత్రి ఇంకా ఏమన్నారంటే..

సాయంలో అప్పటికి, ఇప్పటికి ఎంతో తేడా

- టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క పథకమూ అన్ని వర్గాల వారికి అందిన దాఖలాలు లేవు. 2017లో ఈ పథకాల్లో లబ్ధిదారులుగా బీసీకులాల వారిని చేర్చినా, వారికి లబ్ధిమాత్రం చేకూరలేదు. 2018–19లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 17,709 మందికి ఈ సహాయం అందకుండా ఆపేశారు. తద్వారా బీసీలకు రావాల్సిన రూ.68 కోట్లు ఎగ్గొట్టారు.
- అక్టోబర్ 1 నుంచి వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేయనున్న కళ్యాణమస్తు, షాదీ తోఫాల ద్వారా.. గత టీడీపీ ప్రభుత్వం ప్రకటించిన దానికంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎక్కువగా లబ్ధి చేకూరుతుంది.
- ఎస్సీలకు వైఎస్సార్ కళ్యాణమస్తు కింద రూ.లక్ష లబ్ధి చేకూర్చుతుంటే.. గతంలో చంద్రబాబు ప్రకటించింది కేవలం రూ.40 వేలే. ఎస్సీల కులాంతర వివాహాలకు బాబు ప్రభుత్వం ప్రకటించింది రూ.75 వేలు. ప్రస్తుతం రూ.1.2 లక్షలు. ఎస్టీలకు రూ.లక్ష ఇస్తుంటే.. గతంలో చంద్రబాబు ప్రకటించింది రూ.50 వేలే. ఎస్టీల కులాంతర వివాహాలకు ఇప్పుడు రూ.1.2 లక్షలు. గతంలో చంద్రబాబు ప్రకటించింది రూ. 75 వేలే.
- ఇప్పుడు బీసీలకు రూ.50 వేలు ఇస్తుంటే, గతంలో బాబు ప్రకటించింది రూ.35 వేలే. బీసీల కులాంతర వివాహాలకు ఇప్పుడు రూ.75 వేలు. గతంలో చంద్రబాబు ప్రకటించింది రూ.50 వేలే. ప్రస్తుతం మైనార్టీలకు రూ.లక్ష ఇస్తుంటే.. గతంలో చంద్రబాబు ప్రకటించింది రూ.50 వేలే. ప్రస్తుతం వికలాంగుల వివాహాలకు రూ. 1.5 లక్షలు ఇస్తుంటే.. గతంలో చంద్రబాబు ప్రకటించింది రూ.1 లక్ష మాత్రమే. భవన నిర్మాణ కార్మికులకు ఇప్పుడు రూ.40 వేలు ఇస్తుంటే.. గతంలో చంద్రబాబు ప్రకటించింది రూ.20 వేలే.

బాబూ.. బహిరంగ చర్చకు సిద్ధమా?

- రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి న్యాయం జరుగుతోంది. దళితులపై దాడులు, అత్యాచారాలు, అఘాయిత్యాలు చంద్రబాబు హయాంలోనే ఎక్కువగా జరిగాయి.
- చంద్రబాబూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎవరి హయాంలో ఏం జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధమా? టీడీపీ పిచ్చి చేష్టలు, పిచ్చి ప్రేలాపనలను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నాం. సీఎం వైఎస్ జగన్‌పై నిందలు మోపుతూ, ఎల్లోమీడియాలో అసత్య కథనాలు రాయిస్తూ, దళితులను అడ్డుపెట్టుకుని చంద్రబాబు దుష్ట రాజకీయం చేయాలనుకుంటే ఈ రాష్ట్రంలో ఏ దళితుడూ సహించడు. అమరావతి రాజధాని ప్రాంతంలో ఎస్సీలకు భూములు ఇస్తే డెమో గ్రాఫిక్ ఇంబ్యాలెన్స్ ఏర్పడుతుందని చెప్పిన చంద్రబాబు.. అంటరానితనానికి, అట్రాసిటీకి నిదర్శనం.

పేదిళ్లలో పెళ్లి సందడి

▶ మొదటి పేజీ తరువాయి

హర్షం వ్యక్తమవుతోంది. అయితే శనివారం విడుదలైన జీవోలో పథకం విధివిధానాలు వెల్లడిస్తూ.. 'పదవ తరగతి పూర్తి చేసి ఉండాలి' అన్నదాన్ని 'పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి' అని సవరిస్తూ ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వులు (కొరిజెండమ్) జారీ చేసింది. ఈ నిబంధనకు 2024 వరకు మినహాయింపు లేదని పేర్కొంది. పేద బాలికల వివాహాలకు ఆర్థిక సాయం అందించడమే కాకుండా బాలికల విద్యను ప్రోత్సహించడానికే ఈ నిబంధనను విధించింది. బాలికలు కోరుకున్న విద్యా స్థాయికి చేరుకునే విధంగా ప్రోత్సహించడంలో భాగంగా అర్హతల్లో దొర్లిన తప్పును సరిచేశారు. తద్వారా అతిపెద్ద సామాజిక మార్పునకు నాంది పలికినట్లైందని మేధావులు అభిప్రాయ పడుతున్నారు. పేద వర్గాల చదువుల కోసం ప్రభుత్వం ఇప్పటికే అమ్మ ఒడి, విద్యా కానుక, నాడు–నేడు, గోరు ముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన.. తదితర ఎన్నో పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కనీసం పదవ తరగతి పాసయ్యే వరకు చదివించడం అన్నది తప్పనిసరి చేయడం వల్ల ఆయా వర్గాల కుటుంబాలకు గొప్ప మేలు జరుగుతుందని విద్యా రంగం, సామాజిక రంగం నిపుణులు చెబుతున్నారు.

వైఎస్సార్ విగ్రహానికి, సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ముస్లిం మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫరూఖ్ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి, సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముస్లిం మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్, మాజీ వుడా చైర్మన్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల్లోనూ ఆనందం

'పెళ్లి చేయాలంటే ఎన్ని వ్యయ ప్రయాసలు పడాలో నాకు తెలుసు. అదే పేదోళ్ల ఇంట్లో పెళ్లి అంటే ఆనందం మాటేలా ఉన్నా అప్పుల తిప్పలు తప్పవు. అందుకే పెళ్లి చేసి చూడు.. ఇల్లు కట్టి చూడు.. అని పెద్దలు అనేవారు. అలా అప్పుల పాలు కాకుండా ఆనందాల అనుభూతులను మిగిల్చేలా ప్రభుత్వం అమలుచేయనున్న కళ్యాణమస్తు పథకం అండగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం ఆడపిల్ల ఉన్న ప్రతి పేదింట్లో పెళ్లి సందడి తేనుండటంపట్ల ఆడపిల్ల తల్లిగా చాలా ఆనందంగా ఉంది' అని ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడికి చెందిన గృహిణి దేవకి ముద్రబోయిన ఆనందం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయనున్న వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలపై రాష్ట్ర వ్యాప్తంగా సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఈ హామీని అమలు చేస్తున్నామని సీఎం వైఎస్ జగన్ శుభవార్త చెప్పడంతో రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో పాటు భవననిర్మాణ కార్మికులు, వికలాంగుల కుటుంబాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అక్టోబర్ 1 నుంచి అమలు చేయనున్న ఈ పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసిన నంగతి తెలిసిందే. పేద ఆడపిల్లల కుటుంబాలు అప్పులపాలు కాకుండా గౌరవప్రదం గా వివాహం జరిపించేందుకు ఈ పథకాలు తోడ్పడనున్నాయి.

బలహీన వర్గాలకు గొప్ప వరం



సంఘం కార్యాలయంలో మాట్లాడుతున్న మారేష్

వైఎస్సార్ కళ్యాణమస్తు పథకం బలహీన వర్గాలకు గొప్ప వరం అని ఏపీ బీసీ సంఘం ఉద్ఘాటించింది. ఎన్నికల హామీని ఆచరణలోకి తేస్తూ గొప్ప పథకాన్ని ప్రకటించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏపీ బీసీ సంఘ రాష్ట్ర సమావేశం తీర్మానం చేసింది. విజయవాడలోని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మారేష్ అధ్యక్షతన ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బీసీ నేతలు మాట్లాడుతూ.. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతోపాటు భవన కార్మికుల కుటుంబాలకు ఒక భరోసా ఇస్తాయన్నారు. ఈ వర్గాలు అప్పులపాలు కాకుండా ఆత్మగౌరవాన్ని కాపాడిన నేతగా సీఎం వైఎస్ జగన్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని కితాబిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కమిటీ చైర్మన్ జక్కా శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి రాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగితా అజయ్, ఎన్టీఆర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కరణం అశోక్ మాట్లాడారు.

ఇక అప్పుల ఊబిలో ఇరుక్కోరెవరూ..



అనేక కుల వృత్తులపై ఆధారపడి జీవించే వెనుకబడిన వర్గాల్లో పెళ్లి చేయాలంటే పడే కష్టాలు వర్ణనాతీతం. బీసీల్లో చాలా మంది తమ ఆడబిడ్డ కాపురం బాగుండాలని అప్పోసప్పో చేసి మరీ పెళ్లిళ్లు చేస్తున్నారు. నగా నట్రా, దుస్తుల కొనుగోలు, ఏర్పాట్లు తదితరాలకు అప్పు చేయక తప్పని పరిస్థితి. పేదలు కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ పథకాలను ప్రకటించడం గొప్ప విషయం. గతంలో చంద్రబాబు హడావుడిగా రూ.35 వేలు ప్రకటించారు కానీ, అమలు చేయలేదు. సీఎం వైఎస్ జగన్ మాత్రం ఇచ్చిన హామీని ఆచరణలో చూపిస్తూ రూ.50 వేలు అందించనున్నారు. బీసీ కులాంతర వివాహాలకు చంద్రబాబు ఆరంభ శూరత్వంగా రూ.50 వేలు ప్రకటించారు. కానీ అమలుచేయలేదు. సీఎం వైఎస్ జగన్ రూ.75 వేలు అందించనుండటం అభినందనీయం. బీసీలు పెళ్లి పేరుతో అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఈ పథకాలు దోహదం చేస్తాయి.

– వేముల బేబీరాణి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, ఏపీ బీసీ సంఘం

ఎస్సీల ఇంట నిజమైన పెళ్లి సందడి



రెక్కలు ముక్కలు చేసుకుని శ్రమించినా కుటుంబాన్ని పోషించుకోవడమే కష్టంగా ఉండే ఎస్సీల ఇంట్లో పెళ్లి చేయడం అంటే చాలా భారం. ఎస్సీల ఇళ్లలో పెళ్లికి చందాలు, అప్పులు చేయక తప్పని దయనీయ స్థితి గతంలో ఎక్కువ. ఇప్పటికీ చాలా చోట్ల ఉంది. అంబేద్కర్ మహనీయుడి రాజ్యాంగంతో ఎస్సీలు అనేక రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకుంటే వైఎస్సార్ పుణ్యమా అని ఆర్థికంగా ఊతమిచ్చారు. తండ్రి కంటే రెండు అడుగులు ముందుంటానని చెప్పిన సీఎం వైఎస్ జగన్ ఎస్సీల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. చంద్రబాబు ఎస్సీల పెళ్లికి రూ.40 వేలు, కులాంతర వివాహానికి రూ.75 వేలు ప్రకటించి అమలు చేయలేదు. సీఎం వైఎస్ జగన్ మాత్రం మాటలతో సరిపెట్టకుండా ఆచరణలోకి తెచ్చేలా కళ్యాణమస్తు ద్వారా ఎస్సీలకు రూ.లక్ష, కులాంతర వివాహానికి రూ.1.20 లక్షలు ప్రకటించడం గొప్ప విషయం.

– నత్తా యోనారాజు, జాతీయ అధ్యక్షుడు, పీవీరావు మాల మహానాడు

భవన నిర్మాణ కార్మికుల ఇంట్లో పెళ్లికి భరోసా



నిర్మాణ రంగంలో సర్వశక్తులు ధారపోస్తూ ఆరోగ్యాన్ని సైతం కోల్పోతున్న భవన నిర్మాణ కార్మికులకు సీఎం వైఎస్ జగన్ అండగా నిలిచారు. భవన నిర్మాణ కార్మికులు తమ ఇంట్లో పెళ్లికి అప్పుల పాలు కాకుండా భరోసా ఇచ్చారు. కళ్యాణమస్తు పథకం ద్వారా రూ.40 వేలు అందించేలా చర్యలు తీసుకోవడం ఆనందంగా ఉంది. గత ప్రభుత్వం రూ.20 వేలు ప్రకటించి దరఖాస్తు చేసుకొమ్మని చెప్పిందే కానీ ఆర్థికసాయం అందించలేదు. భవన నిర్మాణ కార్మికులకే కాకుండా దివ్యాంగులకు సైతం అండగా నిలిచేలా వారి పెళ్లికి రూ.1.50 లక్షలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టిన సీఎం జగన్ పెద్దమనసు చాటుకున్నారు.

– తాళం మావుళ్లు, భవన నిర్మాణ కార్మికుడు, మహాదేవపట్నం, పశ్చిమగోదావరి జిల్లా

గత ప్రభుత్వంలో కాగితాలకే పరిమితం



గత ప్రభుత్వం ఆర్భాటం జాస్తి.. ఆచరణ నాస్తి అనే రీతిలో వ్యవహరించింది. ఎన్నికల ముందు హడావుడిగా పథకాలను ప్రకటించిన చంద్రబాబు వాటిని అమలులోకి తేకుండా కాగితాలకే పరిమితం చేశారు. మేనిఫెస్టోను ఖురాన్, భగవద్గీత, బైబిల్‌గా అత్యంత పవిత్రంగా భావించిన సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి 'వైఎస్సార్ షాదీ తోఫా' పథకాన్ని ప్రకటించడం గొప్ప విషయం. మేనిఫెస్టోకు విశ్వసనీయత అద్దడంలో సీఎం జగన్ చేతల్లో మరోసారి చూపించారు. మైనార్టీలకు చంద్రబాబు రూ.50 వేలు ప్రకటించి ఇవ్వకపోగా, సీఎం జగన్ ఏకంగా రూ.లక్షకు పెంచి అందించేందుకు చర్యలు చేపట్టడం అభినందనీయం.

– షేక్ మునీర్ అహ్మద్, కన్వీనర్, ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ

గిరిజనులకు గొప్ప వరం



అడవుల్లో, మైదాన ప్రాంతాల్లో జీవించే గిరిజనులు దాదాపు అందరూ నిరుపేదలే. బతుకుదెరువే కష్టమనుకునే తరుణంలో వారింట్లో పెళ్లి తంతు మరీ కష్టం. చాలా మంది గిరిజనులు పెళ్లి ఖర్చులకు కూడా లేక అవస్థలు పడేవారు. అటువంటి వారికి కళ్యాణమస్తు పేరుతో సీఎం వైఎస్ జగన్ గొప్పవరం ఇచ్చారు. గత ప్రభుత్వం గిరిజనుల పెళ్లికి రూ.50 వేలు, కులాంతర వివాహాలకు రూ.75 వేలు ప్రకటించి మమ అన్పించింది. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సీఎం వైఎస్ జగన్ ఎస్టీల పెళ్లికి రూ.1 లక్ష, కులాంతర వివాహానికి రూ.1.20 అందించనుండటం అభినందనీయం.

– పడిత్యా శంకర్ నాయక్, గిరిజన నాయకుడు

శ్రీశైలానికి తగ్గుతున్న వరద



శ్రీశైలం డ్యాం నుంచి విడుదలవుతున్న నీరు

శ్రీశైలం ప్రాజెక్ట్/విజయపురిసౌత్: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. ఇన్‌ఫ్లో తగ్గడంతో నాలుగు గేట్లను ఆదివారం మూసేశారు. ఆరు గేట్లను పదడుగులు ఎత్తి 1,66,248 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 2,47,385 క్యూసెక్కుల వరద ప్రవాహం శ్రీశైలం జలాశయానికి చేరుతోంది. ప్రస్తుతం జలాశయంలో 884.20 అడుగుల మట్టంలో 210.9946 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

సాగర్ 10 గేట్ల నుంచి నీటి విడుదల

నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం తగ్గింది. జలాశయానికి 1,89,488 క్యూసెక్కుల నీరు వస్తోంది. సాగర్ పది రేడియల్ క్రస్ట్ గేట్లను పదడుగులు ఎత్తి 1,45,760 క్యూసెక్కులు, విద్యుదుత్పాదనతో 32,886 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయంలో 587.80 అడుగుల మట్టంలో 305.9818 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

మాంసం, చేపల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

సాక్షి, అమరావతి: తూనికలు–కొలతలు, మున్సిపల్ అధికారులతో కలసి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా పలు చేపలు, మాంసం దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. రాష్ట్రంలోని 424 దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని 125 దుకాణాలపై కేసులు నమోదు చేశారు. నిబంధనలు పాటించని దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ శంఖబ్రత బాగ్చీ చెప్పారు.

వైఎస్సార్‌సీపీ వార్డు సభ్యుడిపై దాడి

చీపురుపల్లి రూరల్ (గరివిడి): విజయనగరం జిల్లా గరివిడి మండలం కుమరాం గ్రామంలో వైఎస్సార్‌సీపీ వార్డు సభ్యుడు పాసి సూరయ్యపై ఆదివారం అదే గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు ఇద్దరు దాడిచేసి గాయపరిచారు. గ్రామానికి సమీపంలో తోటపల్లి కాలువ వద్ద గొర్రెలు మేపుతున్న సూరయ్యతో టీడీపీ కార్యకర్తలు గొర్లె గోవింద్, అంపోలు సిమ్మినాయుడు వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ భూముల్లో గొర్రెలు మేపరాదని గొడవపడి సూరయ్య తలపై కర్రతో కొట్టారు. తలపై గాయమైన సూరయ్య ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తనతో సిమ్మినాయుడు గొడవపడుతుండగా, గోవింద్ కర్రతో కొట్టినట్లు సూరయ్య ఫిర్యాదు చేశారని ఎస్‌ఐ బి.మురళి చెప్పారు.

ప్రతీ ఆర్బీకేలో ఓ వలంటీర్

ఈనెల 20 నుంచి అందుబాటులోకి వారి సేవలు

సాక్షి, అమరావతి: గ్రామస్థాయిలో అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం మరింత నాణ్యమైన సేవలను అందించనుంది. ఇందుకోసం ప్రతీ ఆర్బీకేకు ప్రత్యేకంగా ఒక వలంటీర్‌ను నియమిస్తోంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీచేసింది. గ్రామాల్లో చురుగ్గా పనిచేసే వలంటీర్లను ఎంపికచేసి వారికి ఆర్బీకే కార్యకలాపాలపై ప్రత్యేక శిక్షణనిచ్చి ఈ నెల 20 నుంచి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లుచేస్తోంది. సాగు ఉత్పాదకాలను రైతుల ముంగిటకు తీసుకెళ్లాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం 10,778 ఆర్బీకేలను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలను వీటి ద్వారా గ్రామస్థాయిలోనే అందిస్తోంది.

ఆర్బీకేల్లో 14,435 మంది సేవలు

ప్రతీ ఆర్బీకేకు ఒక వ్యవసాయ, దాని అనుబంధ శాఖలకు సంబంధించిన సహాయకులను నియమించింది. వీటిల్లో ప్రస్తుతం 14,435 మంది సిబ్బంది సేవలందిస్తున్నారు. వీరిలో 6,321 మంది గ్రామ వ్యవసాయ, 2,356 మంది ఉద్యాన, 4,652



మంది పశుసంవర్ధక, 731 మంది మత్స్య, 375 మంది పట్టు సహాయకులు ఉన్నారు. వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్యను బట్టి ప్రతీ ఆర్బీకేలో ఒక వ్యవసాయ, ఉద్యాన, మత్స్య సహాయకుల్లో ఒకరు ఇన్‌చార్జిగా ఉంటారు. స్థానికంగా ఉన్న పాడి, పట్టు విస్తీర్ణాన్ని బట్టి ఆయా సహాయకులు కూడా సేవలు అందిస్తున్నారు. ఇలా మెజార్టీ ఆర్బీకేల్లో ఒకరు లేదా ఇద్దరు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతీ ఆర్బీకేకు ఒక బ్యాంకింగ్ కరస్పాండెంట్‌ను కూడా అనుసంధానించారు.

సిబ్బందిలేని వేళ ఇబ్బంది లేకుండా..

సాధారణంగా ప్రతిరోజు ఉ.7 నుంచి 9 గంటల వరకు, తిరిగి సా.3 నుంచి 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. మిగిలిన సమయాల్లో పంటల నమోదు (ఈ–క్రాప్)తో పాటు రైతులకు అందించే వివిధ రకాల సేవల కోసం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్తుంటారు. దీంతో ఆయా సమయాల్లో సిబ్బంది అందుబాటులో లేక ఆర్బీకేలకు వచ్చే రైతులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆర్బీకేలు తెరిచి ఉంచడమే కాదు.. రైతులు ఎప్పుడు ఏ అవసరం కోసం వచ్చినా ఎవరో ఒకరు అందుబాటులో ఉండాలన్న ఆలోచనతో ప్రతీ ఆర్బీకేకు ఓ వలంటీర్‌ను అనుసంధానం చేయాలని నిర్ణయించింది. గత నెలలో జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. దీంతో ఆర్బీకేకి ఒకరు చొప్పున వలంటీర్లను అనుసంధానం చేస్తూ గ్రామ, వార్డు సచివాలయాల విభాగం డైరెక్టర్ సగిలి షాన్‌మోహన్ ఉత్తర్వులు జారీచేశారు. వ్యవసాయ శాఖ అభ్యర్థన మేరకు గ్రామాల్లో చురుగ్గా పనిచేస్తూ సేవాతత్పరత కలిగిన వలంటీర్‌ను ఎంపిక చేయాలన్నారు.

నిరంతర సేవలే లక్ష్యంగా..

అన్నదాతలు ఎప్పుడు ఏ అవసరం కోసం వచ్చినా ఆర్బీకేలు తెరిచే ఉండాలి. సిబ్బంది లేని పక్షంలో ఎవరో ఒకరు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ప్రతి ఆర్బీకేకు ఒక గ్రామ వలంటీర్‌ను అనుసంధానం చేస్తున్నాం. వారికి ఆర్బీకే కార్యకలాపాలపై ప్రత్యేక శిక్షణను ఇవ్వనున్నాం. ఈ నెల 20 నుంచి వారి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.
– వి.శ్రీధర్, జాయింట్ డైరెక్టర్ (అగ్రికల్చర్), ఆర్బీకేల ఇన్‌చార్జి

ఆర్బీకే కార్యకలాపాలపై ప్రత్యేక శిక్షణ

ఎంపికైన వలంటీర్లకు మండల వ్యవసాయ శాఖాధికారులు, జిల్లా రిసోర్స్ సెంటర్ సిబ్బంది ద్వారా ఆర్బీకే కార్యకలాపాలపై శిక్షణ ఇస్తారు. సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లినప్పుడు ఆర్బీకేలకు వచ్చే రైతులతో మర్యాదగా నడుచుకోవడం, వారికి అవసరమైన ఇన్‌పుట్స్‌ను కియోస్క్ ద్వారా బుక్ చేయించడం, గోడౌన్ల నుంచి వచ్చే ఇన్‌పుట్స్‌ను తీసుకుని స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయడం, సాగు సలహాలకు సంబంధించిన వీడియోలను రైతులకు స్మార్ట్ టీవీల్లో ప్రదర్శించడం, ఇతర సేవలపై తర్ఫీదు ఇస్తారు.

తప్పిన వాయు'గండం'

వర్షాలు తగ్గుముఖం
- ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వైపు కదులుతున్న వాయుగుండం
- నేడు, రేపు మోస్తరు వానలు

సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం: బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం ఆదివారం వాయుగుండంగా బలపడి ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వైపు కదులుతోంది. దీంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. ఈ వాయుగుండం ఆదివారం సాయంత్రానికి ఒడిశాలోని భవానీపట్నానికి 80 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కు 110 కిలోమీటర్లు, ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌కు 210 కిలోమీటర్లు, కంకేర్‌కి 260 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది దక్షిణ ఒడిశా, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా ప్రయాణిస్తూ సోమవారానికి అల్పపీడనంగా బలహీనపడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం అక్కడక్కడా భారీవర్షాలు కురవగా చాలా ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. సోమ, మంగళవారాల్లో మోస్తరు జల్లులు కురిసే అవకాశం ఉందని, తీరం వెంబడి గంటకు 40 నుంచి 50కిలోమీటర్లు.. గరిష్ఠంగా 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మత్స్యకారులు సముద్రంలోకి చేపలవేటకు వెళ్లవద్దని సూచించింది. గడచిన 24 గంటల్లో పాలకోడేరులో 14 సెంటీమీటర్లు, నూజివీడులో 11, సెట్టిగుంటలో 10.3, పూసపాటిరేగ, బలిజపేటల్లో 9, భీమడోలు, భీమవరం, కళింగపట్నాల్లో 8, ఆళ్లగడ్డలో 7.8, ఇబ్రహీంపట్నంలో 7.4, చింతలపూడి, తెర్లాం, జియ్యమ్మవలసల్లో 7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

'స్మార్ట్ యోజన' కార్యాలయం సీజ్

సీబీసీఐడీ విచారణ ప్రారంభం



నర్సీపట్నం: ఉద్యోగాల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది నిరుద్యోగులను మోసగించి కోట్ల రూపాయలు కాజేసిన స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ కార్యాలయాన్ని సీబీసీఐడీ అధికారులు ఆదివారం సీజ్ చేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం కేంద్రంగా ఉన్న ఈ సొసైటీ మోసాలపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైన నేపథ్యంలో సీబీసీఐడీ దర్యాప్తు ప్రారంభించింది. సొసైటీ రీజనల్ మేనేజర్ ఇందుపూడి సుధాకర్‌ను ఇప్పటికే అదుపులోకి తీసుకున్న అధికారులు విచారణను వేగవంతం చేశారు. సీబీసీఐడీ సీఐ బుచ్చిరాజు నేతృత్వంలో అధికారులు ఆదివారం నర్సీపట్నం పరిధిలోని శివపురంలో ఉన్న స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ కార్యాలయాన్ని పరిశీలించారు. ల్యాప్ ట్యాప్ స్వాధీనం చేసుకుని కార్యాలయాన్ని సీజ్ చేశారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్లో సొసైటీపై నమోదైన కేసుల వివరాలను సీఐ ఎస్.గణేష్‌ను అడిగి తెలుసుకున్నారు. స్మార్ట్ యోజన కార్యాలయం నిర్వహణ చూసే జోనల్ ఇన్‌చార్జి రజాక్, మరో ఐదుగురు వ్యక్తులను సీబీసీఐడీ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా సీబీసీఐడీ సీఐ బుచ్చిరాజు విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో డబ్బులు కాజేసిన స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులపై నర్సీపట్నం, చోడవరం, ఎస్.రాయవరం పోలీసు స్టేషన్లలో కేసులు నమోదైనట్లు చెప్పారు. ఈ సొసైటీ కార్యాలయాల్లో జరిగిన మోసాలు, దొంగతనం, ఇతర అంశాలపై విచారిస్తున్నట్లు తెలిపారు.

పారదర్శకంగా ఇసుక విధానం

- చంద్రబాబు పాలనలో రూ.4 వేల కోట్లు ఇసుక దందా: మంత్రి పెద్దిరెడ్డి
- అడ్డుకున్న వనజాక్షిపై చింతమనేని దాడిని ఎవరూ మరచిపోలేదు
- అక్రమ తవ్వకాలపై నాడు టీడీపీ సర్కారుకు ఎన్జీటీ రూ.100 కోట్ల జరిమానా

తిరుపతి మంగళం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాకే ఇసుక విధానం పారదర్శకంగా అమలవుతోందని అటవీ, విద్యుత్, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఇసుక దందాను అడ్డుకున్న తహసీల్దార్ వనజాక్షిపై టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జుత్తు పట్టుకుని దాడి చేశారని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో రూ.4 వేల కోట్లకు పైగా ఇసుక దోపిడీకి పాల్పడ్డారని చెప్పారు. ఇసుకను విచ్చలవిడిగా తవ్వేయడంతో టూరిస్టు బోటు తిరగబడి ఆరుగురు చనిపోయిన ఘటన కూడా టీడీపీ హయాంలోనే జరిగిందన్నారు. నాడు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చంద్రబాబు సర్కారుకు రూ.వంద కోట్లు జరిమానా విధించడం టీడీపీ అనుకూల ఎల్లో



మీడియాకు కనపడలేదా? అని ప్రశ్నించారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకే

పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాలను సీఎం జగన్ ప్రకటించారని చెప్పారు. దాని నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే 'ఇక నేతలదే ఇసుక' అంటూ ఈనాడు పత్రికలో పిచ్చిరాతలు రాస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలను మూడేళ్లలోనే సీఎం జగన్ 99 శాతం అమలు చేశారని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. చంద్రబాబు 100 పేజీల మేనిఫెస్టో ప్రకటించి ఏ ఒక్కటీ నెరవేర్చిన పాపాన పోలేదని విమర్శించారు. దోచుకోవడం, దాచుకోవడం మినహా ప్రజా సంక్షేమం చంద్రబాబుకు పట్టదని ధ్వజమెత్తారు.

ఓటుకు కోట్లు నిర్వాకం బాబుదే

ఢిల్లీలో లిక్కర్ మాఫియాతో ముఖ్యమంత్రి కుటుంబానికి ముడిపెడుతూ ఎల్లో మీడియా కథనాలు రాస్తోందని మంత్రి పెద్దిరెడ్డి మండిపడ్డారు. ఓటుకు కోట్లు కేసులో పట్టపగలే సాక్ష్యాధారాలతో సహా దొరికిపోయిన చంద్రబాబు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లో ఉన్న మహిళను రాజకీయాల్లోకి లాగడం సిగ్గు చేటన్నారు. ఈ సమావేశంలో టీటీడీ పాలక మండలి సభ్యుడు పి.అశోక్‌కుమార్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎంఆర్‌సి రెడ్డి పాల్గొన్నారు.

'పంచాయతీరాజ్'లో భారీగా పదోన్నతులు

దాదాపు 220 మంది ఏవోలు, ఈవోపీఆర్‌డీలకు ఒకేసారి ఎంపీడీవోలుగా అవకాశం

సాక్షి, అమరావతి: పంచాయతీరాజ్ శాఖలో ప్రస్తుతం ఈవోపీఆర్డీలుగా పనిచేస్తున్న వారితోపాటు జిల్లా, మండల పరిషత్ కార్యాలయాల్లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు (ఏవో)గా పనిచేస్తున్న వారికి ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించే ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పాతికేళ్ల తర్వాత 237 మంది ఎంపీడీవోలకు ఇటీవల ఒకేసారి పదోన్నతి కల్పించిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ ఎంపీడీవోల పోస్టులు పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉండడంతో కిందిస్థాయి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇక సాధారణ నిబంధనల ప్రకారం మండలాల్లో ఎంపీడీవో పోస్టుల్లో ఖాళీలు ఏర్పడినప్పుడు మూడు మార్గాల్లో వాటిని భర్తీచేస్తుంటారు. మొత్తం ఖాళీల్లో 30 శాతం పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీచేస్తారు. మిగిలిన పోస్టులను ఈవోపీఆర్‌డీలు.. జెడ్పీలు, ఎంపీడీవో ఆఫీసుల్లో ఏవోలుగా పని చేసే వారికి పదోన్నతుల ద్వారా భర్తీచేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే, 20 రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్–1 పరీక్షల్లో ఉత్తీర్ణులైన 45 మందిని నేరుగా ఎంపీడీవోలుగా నియమించింది. మిగిలిన వాటిలో సుమారు 220 ఎంపీడీవో పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేసేందుకు ఇప్పుడు అధికారులు చర్యలు చేపట్టారు.

నెలాఖరుకల్లా సీనియారిటీ జాబితాలు..

ఇక సెప్టెంబరు మొదటి వారానికల్లా ఈ పదోన్నతుల ప్రక్రియను పూర్తిచేసేందుకు పంచాయతీరాజ్ శాఖాధికారులు కార్యాచరణను సిద్ధంచేసుకున్నారు. ఇందులో భాగంగా.. జోన్ల వారీగా ఈఓపీఆర్డీలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల సీనియారిటీ జాబితాలను రూపొందించే ప్రక్రియ ఇప్పటికే ఆరంభమైంది. సెప్టెంబరు నెలాఖరుకల్లా ఈ ప్రక్రియ పూర్తయితే, అక్టోబరులో డిపార్ట్‌మెంటల్ పదోన్నతుల కమిటీ ద్వారా పదోన్నతులు పొందే వారి తుది జాబితాలను అధికారులు రూపొందిస్తారు. నవంబరు ఐదో తేదీ కల్లా పదోన్నతులు పొందిన అధికారులకు కొత్త పోస్టింగ్‌లు కూడా ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు.



నా ప్రేమ హృదయపు ఆకలి కాదు ; నా ప్రేమ మాంసపు తృష్ణ కాదు ; అది నాకు దేవుడి నుంచి వచ్చింది ; దేవుడికి తిరిగి చేరుతుంది.

– అరవిందులు

సాక్షి

సోమవారం, సెప్టెంబర్, 12

శాస్త్ర సాహిత్యం

మనకు శాస్త్ర సాహిత్యం కొత్తదేమీ కాదు. కాకుంటే, శాస్త్ర సాంకేతిక రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో కూడా మనకు ఆశించిన స్థాయిలో శాస్త్ర సాహిత్యం రాకపోవడమే శోచనీయం. క్లిష్టమైన శాస్త్రీయ అంశాలను సామాన్యులకు తేలికగా అర్థమయ్యేలా సాహిత్య రూపంలో అందించిన కవులు, రచయితలు తెలుగువాళ్లలో చాలామందే ఉన్నారు. తెలుగులో తొలి శాస్త్ర కావ్యం గణిత శాస్త్రానికి సంబంధించినది. క్రీస్తుశకం పదకొండో శతాబ్దికి చెందిన కవి పండితుడు పావులూరి మల్లన్న 'గణితశాస్త్ర సంగ్రహం' రాశాడు. మహావీరాచార్యుడు సంస్కృతంలో రాసిన గణిత గ్రంథాన్ని మల్లన్న పద్యాల్లో అనువదించాడు. ఆయన కృషికి మెచ్చిన రాజరాజ నరేంద్రుడు ఆయనకు నవఖండవాడ అనే అగ్రహారాన్ని బహూకరించాడట.

ప్రజల్లో విజ్ఞానాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ఉద్దేశంతో హైదరాబాద్ కేంద్రం 1906లోనే మునగాల రాజా నాయని వేంకట రంగారావు పోషణలో విజ్ఞాన చంద్రికా మండలి ఏర్పడింది. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు దీనికి ప్రధాన సంపాదకుడిగా వ్యవహరిస్తూ, తెలుగులో తొలి విజ్ఞాన సర్వస్వాన్ని అందించారు. విజ్ఞాన చంద్రికా మండలి చరిత్ర, శాస్త్ర విషయాలకు సంబంధించిన ఎన్నో గ్రంథాలను ప్రచురించింది. ఆచంట లక్ష్మీపతి రాసిన 'జీవశాస్త్రము', 'జంతుశాస్త్రము', 'కలరా', 'చలిజ్వరము'; మంత్రిప్రగడ సాంబశివరావు రాసిన 'పదార్థ విజ్ఞానశాస్త్రము', వేమూరి విశ్వనాథశర్మ రాసిన 'రసాయన శాస్త్రము' వంటి గ్రంథాలను విజ్ఞాన చంద్రికా మండలి అప్పట్లోనే వెలుగులోకి తెచ్చింది. ఇంచుమించు అదేకాలంలో కృష్ణా జిల్లా వ్యవసాయ సంఘం గోపిశెట్టి నారాయణస్వామి నాయుడు సంపాదకత్వంలో 'వ్యవసాయము' మాస పత్రికను ప్రారంభించింది. తెలుగులో అదే తొలి వ్యవసాయశాస్త్ర పత్రిక. తర్వాత కొంతకాలానికి బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో రసాయనిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేసే కాశీపట్నం కొండయ్య 1935లో 'విజ్ఞానం' మాసపత్రికను ప్రారంభించి, దాదాపు ఐదేళ్లు నడిపారు. అంతేకాదు, జేమ్స్ జీన్స్ రాసిన 'యూనివర్స్ అరౌండ్ అజ్'ను తెలుగులో 'విశ్వరూపం' పేరిట తెలుగులోకి అనువదించారు. శాస్త్రవేత్తలు, విజ్ఞానశాస్త్ర విద్యార్థులు కాకుండా, సాధారణ పాఠకులకు అర్థమయ్యే శాస్త్రీయ అంశాలను వివరిస్తూ వెలువడే ఇలాంటి గ్రంథాలు జనరంజక శాస్త్ర గ్రంథాలుగా పేరుపొందాయి.

శాస్త్ర సాంకేతిక అంశాలను సామాన్యులకు చేరవేయడాన్నే పనిగా పెట్టుకుని ఒక ఉద్యమంలా రచనలు సాగించిన రచయితలు మనకు ఉన్నారు. వీరిలో సాహిత్యరంగంలో దిగ్గజాలుగా గుర్తింపు పొందినవారు కూడా ఉన్నారు. అలాంటి వారిలో వసంతరావు వెంకటరావు ఒకరు. ఆయన 1949లో 'ఆధునిక విజ్ఞానం' రాశారు. శాస్త్ర విషయాలను పద్యాలు, పాటల రూపంలో పిల్లలకు సైతం అర్థమయ్యే రీతిలో విరివిగా రాసి, 'భౌతికశాస్త్ర విజ్ఞాన ప్రచార యోధాగ్రణి'గా ప్రసిద్ధుడయ్యారు. విస్సా అప్పారావు 'విజ్ఞానం–విశేషాలు' పుస్తకం రాశారు. అలాగే ఆయన పిల్లల కోసం నక్షత్రాల గురించి పుస్తకం రాశారు. లండన్‌లో డాక్టరేట్ చేసిన శ్రీపాద కృష్ణమూర్తి 'విజ్ఞాన సాధన', 'విజ్ఞాన వీధులు, 'ఇంటింటా విజ్ఞాన సర్వస్వము', 'రాకెట్లు–ఆకాశయానము', 'వైజ్ఞానిక గాథాశతి' వంటి పుస్తకాలను రాశారు. ఖగోళ శాస్త్రంపై ఏవీఎస్ రామారావు 'వినువీధి' పుస్తకం రాశారు. తాపీ ధర్మారావు 'పెళ్లి–దాని పుట్టుపూర్వోత్తరాలు', 'దేవాలయాలపై బూతుబొమ్మలు ఎందుకు?' వంటి శాస్త్ర పరిశోధన పుస్తకాలను రాశారు. డాక్టర్ ఉప్పల లక్ష్మణరావు 'నిత్యజీవితంలో భౌతికశాస్త్రం', 'జంతుశాస్త్రం' వంటి శాస్త్ర గ్రంథాలను రష్యన్ నుంచి తెలుగులోకి అనువదించారు. శాస్త్రీయ దృక్పథం గల తెలుగు రచయితల్లో ఒకరైన కొడవటిగంటి కుటుంబరావు 'బుద్ధికొలత వాదాన్ని' ప్రతిపాదించారు. మహీధర రామమోహనరావు 'సైన్స్ ప్రపంచం' పత్రికను నడిపారు. ఆయన కుమారుడు మహీధర నళినీమోహన్ పిల్లలకు అర్థమయ్యే రీతిలో శాస్త్ర సాంకేతిక విషయాలపై 'నిప్పు కథ', 'టెలిగ్రాఫు కథ', 'టెలిఫోను కథ', 'విద్యుత్తు కథ', 'ఆలోచించే యంత్రాలు', 'ఇతర లోకాల్లో ప్రాణులు' వంటి అనేక పుస్తకాలు రాశారు. పాత్రికేయ రచయిత నండూరి రామమోహనరావు ఖగోళ, మానవ పరిణామ శాస్త్ర అంశాలపై 'విశ్వరూపం', 'నరావతారం' వంటి పుస్తకాలు రాశారు. పాల్ డి క్రూఫ్ రాసిన 'మైక్రోబ్ హంటర్స్' ప్రపంచ ప్రసిద్ధి పొందింది. దీనిని జమ్మి కోనేటిరావు తెలుగులో 'క్రిమి అన్వేషకులు' పేరిట అనువదించారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ పిల్లల కోసం 'ప్లాస్టిక్ ప్రపంచం' వంటి పుస్తకాలు రాశారు. వృత్తిరీత్యా వైద్యులైన డాక్టర్ గాలి బాలసుందరరావు, డాక్టర్ జి.సమరం, డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు వైద్య, ఆరోగ్యశాస్త్ర అంశాలపై విరివిగా పుస్తకాలు రాశారు.

ఇదివరకు 'భారతి', 'పుస్తక ప్రపంచం' వంటి సాహిత్య పత్రికలు సైతం శాస్త్ర సాంకేతిక వ్యాసాలను విరివిగా ప్రచురించేవి. పూర్తిగా శాస్త్ర సాంకేతిక అంశాల కోసం తెలుగులో 'సైన్స్‌వాణి', 'సైన్స్ ప్రపంచం' వంటి పత్రికలు వెలువడేవి. ఇప్పుడవన్నీ కాలగర్భంలో కలిసిపోయాయి. ఇప్పటి కాలంలో ప్రధాన స్రవంతి సాహిత్యంలో గుర్తింపు పొందిన రచయితలెవరూ శాస్త్ర సాంకేతిక అంశాలపై రచనలు సాగించడం లేదు. చక్కని శైలి గల రచయితలు శాస్త్ర సాంకేతిక అంశాల రచనలు చేస్తే పాఠకులు ఆదరించకుండా ఉండరు. ఈ అంశాలపై ఇదివరకటి పుస్తకాలను ఎన్నిసార్లు పునర్ముద్రణ చేసినా పాఠకులు ఇంకా వాటిని కొంటూ ఉండటమే ఇందుకు నిదర్శనం. తెలుగులో శాస్త్ర సాంకేతిక రచనలు ఇంకా విరివిగా రావాల్సిన అవసరం ఉంది. దీనిని సాహిత్య అకాడమీలు, ప్రచురణకర్తలు, రచయితలే గుర్తించాల్సి ఉంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు
భాద్రపద మాసం, **తిథి:** బ.విదియ ప.1.14 వరకు, తదుపరి తదియ
నక్షత్రం: ఉత్తరాభాద్ర ఉ.9.31 వరకు, తదుపరి రేవతి
వర్జ్యం: రా.9.26 నుండి 11.04 వరకు, **దుర్ముహూర్తం:** ప.12.21 నుండి 1.11 వరకు, తదుపరి ప.2.47 నుండి 3.36 వరకు
అమృతఘడియలు: లేవు.

సూర్యోదయం : 5.50
సూర్యాస్తమయం: 6.04
రాహుకాలం : ఉ.7.30 నుండి 9.00 వరకు
యమగండం : ఉ.10.30 నుండి 12.00 వరకు



అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి నివాసం సమీపంలో కృష్ణా నదిలో ఇసుక తవ్వకాలు (ఫైల్)

ఇసుక కాదది.. ఎల్లో బురద

వాస్తవాలతో పనిలేకుండా 'ఈనాడు' తప్పుడు కథనాలు.. 'వైఎస్సార్ కళ్యాణమస్తు' నుంచి పాఠకుల దృష్టి మరల్చడానికే ఈ చీప్ ట్రిక్

అయ్యా... రామోజీరావూ!! కాస్త సలహా చెప్పకూడదూ.. రాష్ట్రంలో ఇసుక ఎలా విక్రయించాలో? ఎవరిద్వారా విక్రయించాలో? ఎంతకు విక్రయించాలో? ఎందుకంటే మీ సలహా సూచనల ప్రకారం.. మీ అడుగుజాడల్లో నడిచే చంద్రబాబు ఇప్పుడు ముఖ్యమంత్రి కాదు. కాబట్టి మీ వాటాలు మీకు రావు. ఆ కడుపుమంటతో రగిలిపోతూ మీరు రాసే కథనాలకు విశ్వసనీయత కాదు కదా... వాటిలో వీసమెత్తు విజ్ఞత కూడా ఉండటం లేదు. ఎందుకంటే జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచి జేపీ సంస్థకు అప్పగిస్తే... ఇక్కడి సంస్థలు లేవా అంటూ వాపోయింది మీరే. ఆ సంస్థ చెన్నైకి చెందిన మరో సంస్థకు సబ్ కాంట్రాక్టుకిస్తే... రీచ్‌లన్నీ తమిళనాడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయని, లేబర్ కూడా కనీసం తెలుగువారు లేరని ఆక్రందనలు చేసిందీ మీరే. ఇప్పుడేమో ఏమీ లేకున్నా... చెన్నై సంస్థ తప్పుకుంటోందని, అంతా స్థానిక నేతల చేతుల్లోకి వెళ్లిపోతోందని గుండెలు బాదుకుని రోదిస్తున్నదీ మీరే!!. అసలేంటి మీ బాధ? ప్రభుత్వ వ్యతిరేకత అనే ఏకసూత్ర ఎజెండాతో రోజూ కాలాల కొద్దీ వార్తలు వండి వారుస్తున్న మీకు... మనస్సాక్షి ఉండదా? పోనీ మీ పాఠకులకైనా అది ఉంటుందని మీరనుకోరా? బాబుకు అధికారం లేకపోతే.. ఆయన, మీరు ఇలా పోటీపడి మరీ దిగజారిపోవాలా!?






ఫైల్ ఫొటోలు

ఈ రాష్ట్రంలో ఏ మంచిపని జరిగినా 'ఈనాడు'కు నచ్చదు. 'వైఎస్సార్ కళ్యాణమస్తు' పేరిట నిరుపేదల కళ్యాణానికి ప్రభుత్వం బాసటగా నిలవటమనేది రామోజీ ఒంటిపై తేళ్లూ జెర్రులూ పాకించినట్లుంది. అందుకే ఆ వార్తకు ప్రాధాన్యమివ్వకుండా పాఠకుల్ని పక్కదోవ పట్టించడానికి 'ఇక నేతలదే ఇసుక' అనే బురద కథనాన్ని పతాక శీర్షికల్లో వార్చేశారు. అసలు చంద్రబాబునాయుడి హయాంలో జరిగిన ఇసుక దోపిడీని వర్ణించడం సాధ్యమా? ఉచితమనే పేరుతో టీడీపీ లీడర్లంతా దందా చేస్తూ... జనానికి భారీ రేట్లకు విక్రయిస్తూ సాగించిన అరాచకాలపై 'ఈనాడు' ఏనాడైనా ఒక్క అక్షరం ముక్క రాసిందా? అడ్డు వచ్చిన మహిళా అధికారిని టీడీపీ ఎమ్మెల్యే జుట్టుపట్టుకుని ఈడ్చేసినా... చంద్రబాబు ఇంటి పెరట్లో రాత్రీపగలూ లారీలకొద్దీ ఇసుకను కుమ్మేసినా అదంతా బాబు ఘనతేనని చెబుతూ తరించిపోయారు రామోజీరావు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక వీటన్నిటికీ అడ్డుకట్ట వేయడంతో పాటు... ఏటా ప్రభుత్వానికి రూ.750 కోట్లు... అంటే ఐదేళ్లలో దాదాపు రూ.4వేల కోట్లు ఆదాయం వచ్చేలా చేశారు. ఆ టెండర్లను కూడా జాతీయ స్థాయిలో... కేంద్ర ప్రభుత్వ సంస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. నిజంగా ఇసుక విక్రయం తాను రాసినంత లాభసాటిగా ఉంటుందని భావిస్తే ఆనాడే రామోజీరావు నేరుగా రూ.120 కోట్లు డిపాజిట్ కట్టి టెండర్లలో పాల్గొని ఉండొచ్చు. అలా చేయకుండా విమర్శలు చేయటాన్ని ఏమనుకోవాలి?

ఏది నిజం?

మీకసలు కల్లోనైనా ఇలాంటి ఆలోచన వచ్చిందా?

ఇప్పుడు ఇసుకపై ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. పైపెచ్చు ప్రజలకు ఏ ధరకు విక్రయించాలో ప్రభుత్వమే నిర్దేశిస్తోంది. ఇందుకోసం 'ఈనాడు'తో సహా పత్రికల్లో ప్రతి ఆదివారం ప్రకటనలిస్తోంది. దీన్లోనే ధరను నిర్దేశించటంతో పాటు... ఆ ధరకు విక్రయించకపోతే ఫిర్యాదు చేయాల్సిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) నెంబర్లూ ఇస్తోంది. ఫిర్యాదులొచ్చిన చోట ఎస్ఈబీ దాడులు చేయటమే కాక కేసులూ నమోదు చేస్తోంది. ఇవి చాలవా రామోజీ... ఇసుక విషయంలో ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందో చెప్పటానికి? అసలు చంద్రబాబు హయాంలో వీటిలో ఏ ఒక్కటైనా ఉందా? ప్రభుత్వ ఖజానాకు పైసా కూడా రాలేదు. అలాగని ప్రజలకూ ఫ్రీగా అందలేదు. ఇప్పటికన్నా ఎక్కువ ధరలకే విక్రయించారు. ఇక నేతల దందాపై ఫిర్యాదు చేసే అవకాశం లేదు. చేసినా పట్టించుకునే దిక్కూ లేదు. నేతలు చెలరేగిపోయి దౌర్జన్యాలకు పాల్పడినా... వాటన్నిటినీ హీరోగారి చర్యల్లానే చూస్తూ తాదాత్మ్యం చెందారు రామోజీరావు. ఇప్పుడు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా... వాటికి లేని రంధ్రాలు వెదుకుతూ మరీ దిగజారుడు కథనాలు అచ్చేయటమే ఘోరాతిఘోరం.



సబ్ కాంట్రాక్టులకివ్వటం తప్పా?

ప్రభుత్వమైనా, ప్రయివేటు సంస్థలైనా కాంట్రాక్టు ఇచ్చేటపుడు కొన్ని అర్హతలను నిర్దేశించి, కాంట్రాక్టు సంస్థకు కొన్ని నిబంధనలు విధిస్తారు. ఆ అర్హతలకు లోబడి కాంట్రాక్టును సాధించిన సంస్థ... సదరు నిబంధనలను పాటిస్తోందో లేదో పర్యవేక్షించటమే ప్రభుత్వ విధి. ఆ నిబంధనలకు లోబడి సదరు కాంట్రాక్టు సంస్థ ఎవరికైనా సబ్ కాంట్రాక్టుకిస్తే వద్దనే హక్కు ఎవరికీ ఉండదు. ఇవన్నీ రామోజీకి తెలియనివి కావు. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను చంద్రబాబు నాయుడు టీడీపీ నేత శ్రీనివాస్‌కు అప్పగిస్తే... ఆయన సదరు పనులను సీఎం రమేష్ కంపెనీకి సబ్ కాంట్రాక్టుకిచ్చాడు. ఇక పోలవరం పనుల్లో ఏకంగా రూ.3వేల కోట్లకు పైగా పనుల్ని రామోజీ వియ్యంకుల కంపెనీ నవయుగకు కేవలం నామినేషన్‌పై ఇచ్చేశాడు చంద్రబాబు. ఇవన్నీ 'ఈనాడు'కు సమయోచిత నిర్ణయాలుగా కనిపించటమే దౌర్భాగ్యం.

నిరంతర పర్యవేక్షణ... అవసరమైన నిల్వలు

జేపీ సంస్థ నిర్వహిస్తున్న ఇసుక రీచ్‌లు, ఇసుక డిపోలను గనుల శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఎప్పటికప్పుడు ఇసుక నిల్వలు, ఏ మేరకు అనుమతులకు దరఖాస్తు చేశారనే దానిని గనుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించుకోవడం సాధారణం. దీనికి విరుద్ధంగా.. ఇప్పటివరకు గనుల శాఖ రీచ్‌లు, ఇసుక డిపోలను పరిశీలించనే లేదంటూ 'ఈనాడు' అచ్చేసిన కథనం లక్ష్యం ప్రభుత్వంపై విషం చిమ్మటమేననటానికి నిదర్శనం... ఆ శాఖ వివరణ కూడా తీసుకోకపోవటమే. మరో విశేషమేంటంటే చంద్రబాబు హయాంలో వర్షాకాలం 4 నెలల పాటు ఇసుక లభించక రాష్ట్రంలో భవన నిర్మాణ పనులు నిలిచిపోయేవి. కార్మికులు ఉపాధి లేక ఇబ్బందులు పడేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దీనికి ప్రణాళికాబద్ధంగా అడ్డుకట్ట వేసింది. వర్షాకాలంలోనూ ఇసుక లభ్యమయ్యేందుకు దాదాపు 50 లక్షల టన్నులకుపైగా ఇసుకను డిపోల్లో నిల్వ చేయించారు. దీంతో ఎక్కడా నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడలేదు. ఇవన్నీ 'ఈనాడు' చెప్పదు.

ఇసుక ఆపరేషన్స్‌పై పటిష్టమైన నిఘా

రాష్ట్రంలో ఇసుక ఆపరేషన్స్‌పై పటిష్టమైన నిఘా వ్యవస్థ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జేపీ వెంచర్స్ ఇసుక విక్రయాలకు క్యూఆర్ కోడ్‌తో ఉన్న రశీదులను జారీ చేస్తోంది. ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలించకుండా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన నిఘా ఉంది. ఎస్ఇబి, గనుల శాఖ, రెవెన్యూ, స్థానిక పోలీస్ అధికారులకు అక్రమ తవ్వకాలు, రవాణాపై చర్యలు తీసుకునే అధికారమిచ్చింది. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా కేసుల్లో రెండు లక్షల జరిమానాతో పాటు రెండేళ్ల పాటు జైలు శిక్ష కూడా విధించేలా చట్టంలో మార్పులు చేశారు. ప్రతి జిల్లాకు విజిలెన్స్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. ఇలాంటి వాస్తవాలతో పనిలేదు కాబట్టి రామోజీ తన మార్కు పాత్రికేయానికి పదునుపెడుతున్నారు.

ఆ వేల కోట్లు ఎవరి జేబుల్లోకి పోయాయి?

ఇప్పుడు ఇసుకను కాంట్రాక్టుకు ఇవ్వటం ద్వారా ప్రభుత్వానికి ఐదేళ్లలో వచ్చే రూ.4వేల కోట్లు అప్పుడు ఐదేళ్లలో ఎవరి జేబుల్లోకి పోయాయన్నది జవాబులేని ప్రశ్నేమీ కాదు. చంద్రబాబు, ఆయన మీడియా మిత్రులైన ట్రిపుల్ ఆర్ (రామోజీ, రాధాకృష్ణ, టీవీ5 రవీంద్రనాథ్ నాయుడు) చేతుల్లోకేనన్నది ఎవరికీ తెలియనిదీ కాదు. ఈ చతుష్టయం బరి తెగించేసి దోచుకో, పంచుకో, తినుకో (డీపీటీ) అంటూ చెలరేగి పోయిందని, అవన్నీ ఇప్పుడు సాగటం లేదు కనకే ఇసుకపై నిత్యం ఏదో ఒకటి రాస్తూ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారనేది జగమెరిగిన సత్యం. అందులో భాగమే... ఆదివారంనాటి కథనం. ఎక్కడో చెన్నైలోని హోటల్లో సమావేశం జరిగిందని, అందులో ఒక నిర్ణయం తీసేసుకున్నారని... అందులో పాల్గొన్నట్టుగా, బల్ల కింద ఉండి గమనించినట్లుగా రామోజీ రాసి పారేయడాన్ని ఏమనుకోవాలి? కళ్యాణమస్తు అనే మంచి పథకానికి ప్రచారం కల్పించకుండా ఉండేందుకే ఇలా చేశారనుకోవాలి. అయినా సబ్ కాంట్రాక్టు ఎవరికివ్వాలనే దానిపై జేపీ సంస్థ అత్యంత రహస్యంగా, స్టార్ హోటల్‌లో చర్చలు జరపాల్సినంత అవసరం వుందా? 'ఈనాడు' రాసినట్లు నిజంగా వైసీపీ నాయకులే ఇసుక తవ్వకాలు, తరలింపులు చేస్తుంటే ప్రభుత్వం ఎస్ఈబీని ఎందుకు ఏర్పాటు చేస్తుంది? అక్రమంగా తరలించిన వారిపై కేసులెందుకు పెడుతుంది? ఇదంతా రామోజీరావు బుర్రకు తట్టదా? తట్టకేం... కావాలని నాలుగు రాళ్లు విసిరితే సరి అనుకునే పాత్రికేయం మరి.

ఇవీ... ఇసుక వెనక నిజాలు



- పారదర్శకంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ నిర్వహించిన టెండర్లలో.. రెండేళ్లపాటు రాష్ట్రంలో ఇసుక ఆపరేషన్స్ నిర్వహించే కాంట్రాక్టును జేపీ పవర్ వెంచర్స్ సంస్థ దక్కించుకుంది. దీనికోసం ఏటా ప్రభుత్వానికి రూ.750 కోట్లు చెల్లిస్తోంది.
- సబ్ కాంట్రాక్టుకు ఇవ్వాలా.. వద్దా? ఎవరికివ్వాలి? వంటివన్నీ పూర్తిగా కాంట్రాక్టు సంస్థ ఇష్టం. సబ్ కాంట్రాక్టరు ఎవరైనా బాధ్యత మాత్రం జేపీదే.
- ఇందులో భాగంగానే జేపీ సంస్థ టర్న్ కీని ఎంచుకుంది. దీంతో ప్రభుత్వానికెలాంటి సంబంధం ఉండదు. ఇదే విషయాన్ని పలుమార్లు ప్రభుత్వం చెప్పినా... రామోజీ బురద రాతలు మానలేదు.
- ఇప్పుడు టర్న్ కీ సంస్థ తప్పుకుందంటూ... అదికూడా ప్రభుత్వ పెద్దలతో పొసగకనే అంటూ అడ్డగోలు రాతలకు దిగజారారు. అసలు సబ్ కాంట్రాక్టరు విషయంలోనే జోక్యం చేసుకోని ప్రభుత్వం, ఆ సబ్ కాంట్రాక్టరు పనుల్లో ఎందుకు జోక్యం చేసుకుంటుంది?

అమరావతి నిర్మాణం ఎలా సాధ్యమో మీరే చెప్పండి!

సందర్భం



మాకిరెడ్డి పురుషోత్తమ రెడ్డి

అమరావతి రాజధాని పేరుతో రాజధాని రైతుల ఆందోళనకు 1,000 రోజులు. నేటి నుంచి 'అమరావతి – అరసవిల్లి పాదయాత్ర' ప్రారంభిస్తున్నారు. ఈ మధ్యనే 'అమరావతి వివాదాలు–నిజాలు' పేరుతో ఓ పుస్తకాన్ని కూడా విడుదల చేశారు. 1,000 రోజుల ఆందోళన, పుస్తకాలు, వేల కొద్దీ ఏకపక్ష మీడియా చర్చలు జరిపారు. కానీ కీలకమైన అనుమానాలకు మాత్రం సమాధానం చెప్పే ప్రయత్నం చేయకపోగా తమపై దాడి చేస్తున్నారంటూ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.

ఏపీలో మరో కొత్త నగరం సాధ్యమా? నూతన నగర నిర్మాణానికి అవసరమైన నిధులు ఎలా సమకూరుతాయి? విశాఖతో సహా ఐదారు నగరాలు ఉన్న రాష్ట్రంలో మరో నగరానికి అవకాశం ఉన్నదా? కీలకమైన ఈ ప్రశ్నలకు ఎలాంటి సమాధానాలూ లేవు.

పంజాబ్ – హరియాణా రెండు ధనిక రాష్ట్రాల ఉమ్మడి రాజధానిగా, కేంద్రపాలిత ప్రాంతంగా 1966లో చండీగఢ్ పేరుతో నూతన నగరంతో కూడిన రాజధాని నిర్మాణం ప్రారంభించారు. రెండు రాష్ట్రాల జనాభా దాదాపు 5 కోట్లు. నూతన నగర నిర్మాణానికి పూనుకున్న నాటికే రెండు రాష్ట్రాలలో లూథియానా, అమృత్‌సర్, పాటియాలా, జలంధర్, పానిపట్, ఫరీదాబాద్, గురుగావ్ లాంటి పట్టణాలు ఉన్నాయి. నేడు అవి నగరాలుగా మారి 90 లక్షల జనాభాకు చేరాయి. మొత్తం రెండు రాష్ట్రాల జనాభాలో 20 శాతం జనాభా నగరాలలోనే ఉన్నది. పట్టణ జనాభా శాతం పంజాబ్‌లో 36 అయితే, హరియాణాది 33 శాతం. దాని ఫలితంగా రెండు ధనిక రాష్ట్రాల రాజధాని చండీగఢ్ నగర జనాభా 56 ఏళ్ల తర్వాత కూడా 11 లక్షలకు చేరుకోలేదు. అలాగే ఛత్తీస్‌గఢ్ నూతన రాష్ట్రంగా ఏర్పడిన తొలి నాళ్లలోనే రాయపూర్ సమీపంలో 'నవరాయపూర్ అటల్ నగర్' పేరుతో కొత్త నగర నిర్మాణానికి పూనుకున్నారు. నూతన నగర నిర్మాణం ప్రారంభించడానికి ముందే 3 కోట్ల ప్రస్తుత జనాభా కలిగిన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో భిలాస్ పూర్, రాయ్‌పూర్, భిలాయ్ లాంటి నగరాలు ఉన్నాయి. ప్రస్తుతం వాటి జనాభా 25 లక్షలు. రాష్ట్ర జనాభాలో మొత్తం పట్టణ జనాభా దాదాపు 30 శాతం ఉన్నది. 20 సంవత్సరాల క్రితం నిర్మాణం ప్రారంభించిన రాజధాని నగర జనాభా నేటికీ 5.6 లక్షలే.

అలాగే ఢిల్లీ సమీపంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గౌతమ బుద్ధ నగర్ జిల్లాలో నోయిడాను 1976లో ప్రారంభించారు. నేడు అది పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రంగా మారింది. నోయిడా ఢిల్లీకి 40, ఘాజియాబాద్‌కు 27, ఫరీదాబాద్‌కు 30 కిలోమీటర్ల సమీపంలో ఉన్నది. 40 ఏళ్ల తర్వాత కూడా నోయిడా జనాభా 6.4 లక్షలే. పారిశ్రామికంగా అభివృద్ధి చెందినా కూడా అప్పటికే సమీపంలో అభివృద్ధి చెందిన నగరాలు ఉంటే మరో కొత్త నగర అభివృద్ధి సాధ్యం కాదు అని ఈ ఉదాహరణలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నగరంగా అమరావతిని నిర్మించడం సాధ్యమేనా అనేది పరిశీలించడం సమంజసం.

ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత రాష్ట్ర జనాభా 5.5 కోట్లు. వెలగపూడి కేంద్రంగా అమరావతిని నూతన రాజధానిగా నిర్మించాలనుకునేనాటికి విశాఖ, విజయవాడ, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, కర్నూలు నగరాలు అందుబాటులో ఉన్నాయి. ఇవి కాక ప్రతి జిల్లాలో 2 లక్షల జనాభా కలిగిన పట్టణాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. మన రాష్ట్రంలో



ఇప్పటికే అందుబాటులో ఉన్న కేవలం 6 నగరాల జనాభా 70 లక్షల పైమాటే. ఇది రాష్ట్ర జనాభాలో 15 శాతం. పదుల సంఖ్యలో ఉన్న పట్టణ జనాభా మొత్తం కోటి దాటింది. స్థూలంగా రాష్ట్ర జనాభాలో పట్టణ జనాభా 34 శాతం. దేశంలో మిగతా చోట్ల నిర్మించిన కొత్త రాజధానుల అభివృద్ధి సరళిని దృష్టిలో పెట్టుకుని చూసినప్పుడు... హైదరాబాద్ వంటి మెట్రోపాలిటన్ సిటీగా అమరావతి ఎదగాలంటే సాధ్యమయ్యే పనేనా?

సమీపంలో నగరాలు ఉంటే కొత్త నగరంలో ఉపాధి అవకాశాలు ఉన్నా ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకోరని నోయిడా నేర్పుతున్న పాఠం! అలాంటిది ప్రతిపాదిత అమరావతికి 35 కిలోమీటర్ల దూరంలో గుంటూరు, 19 కిలోమీటర్ల దూరంలో విజయవాడ, 15 కిలోమీటర్ల దూరంలో మంగళగిరి అభివృద్ధి చెంది ఉన్నాయి. ఈ పరిస్థితులలో నూతన మహానగరం ఎలా సాధ్యం? కోటికిపైగా జనాభా కలిగిన హైదరాబాద్ స్థాయిలో అమరావతిని నిర్మించడం ఎలా సాధ్యం అవుతుందో ఆందోళన చేస్తున్న రైతులు చెప్పకపోయినా... ఆ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న నేతలూ, మద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీలూ రాష్ట్ర ప్రజలకు చెప్పాలి.


రాష్ట్ర ప్రజలు రాజధాని రైతు ఉద్యమం పేరుతో సెంటిమెంట్ రాజకీయాలకు అతీతంగా వాస్తవిక దృక్పథంతో ఆలోచించాలి. రాజధాని ఉద్యమ నాయకత్వానికి రాజకీయాలు ఉండవచ్చు. మద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీలకు రాజకీయ ప్రయోజనాలు ఉండవచ్చు. కానీ దాదాపు 34 వేల ఎకరాల భూమి ప్రభుత్వానికి ఇచ్చి ఒప్పందం చేసుకున్న రైతులకు రాజకీయాలు ఆపాదించకూడదు. సమాచారం లోపం, నాటి ప్రభుత్వం కల్పించిన ఆశలు, వివేచన లేకుండా రాజకీయ కోణంలో మద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీల మాటలు నమ్మి రైతులు మహానగరం సాధ్యమనే ఆశతోనే నేటికీ ఉన్నారు. ప్రభుత్వం రైతులకు సావధానంగా నిజాలు చెప్పాలి.

అంతిమంగా ''ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రస్తుత పరిస్థితుల్లో కావాల్సినది నూతన నగరం కాదు. ప్రాంతాల మధ్య సమతుల్యత. రాష్ట్ర వనరులను, శక్తి సామర్థ్యాలను రాజధాని ప్రాజెక్టు కోసం వెచ్చించడం అంటే ఆత్మహత్యా సదృశమే అవుతుంది'' అన్న విభజన చట్టం ప్రకారం ఏర్పడిన శివరామకృష్ణన్ కమిషన్ చెప్పిన మాటలు బాధ్యత కలిగిన ప్రభుత్వం, విపక్షాలు, అమరావతి రైతులు– ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరిచిపోకూడదు.

వ్యాసకర్త 'రాయలసీమ మేధావుల ఫోరం' కన్వీనర్

అసమాన ప్రతిభావంతుడు

భారత తోళ్ల పరిశ్రమకు నిరుపమాన సేవలందించినవారు డాక్టర్ యలవర్తి నాయుడమ్మ. గుంటూరు జిల్లా యలవర్రు గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో 1922 సెప్టెంబరు 10న జన్మించారు. భారత్‌లో విద్యాభ్యాసం అనంతరం అమెరికా చర్మ శుద్ధి పరిశ్రమలో అఖండ పరిశోధనలు చేసి, అద్భుత విజయాలను సాధించారు. తిరిగి మాతృదేశానికి వచ్చి, తాను చదువుకున్న సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో చేరి చివరకు దాని డైరెక్టర్ అయ్యారు.



డాక్టర్ యలవర్తి నాయుడమ్మ

నాయుడమ్మ ఖనిజాలు, మొక్కలు, ఆల్డీహైడ్స్ వంటి వాటి కలయిక, నిర్మాణశైలిపై కూడా విశేష పరిశోధనలు చేశారు. ఇవన్నీ తోళ్లను పదును చేసే వినూత్న ఏజెంట్స్‌గా వివరించి, అంతర్జాతీయ గుర్తింపు పొందారు. అనేక పరిశోధనలలో అగ్రగామిగా భాసిల్లారు.

నాయుడమ్మ పరిశోధనా కృషి ఫలితంగా మన దేశపు చర్మంతో తయారైన వస్తువులకు విదేశాలలో విశేషమైన ఆదరణ, గిరాకీ ఏర్పడ్డాయి. అలీన దేశాలకు, ఇతర దేశాలకు మధ్య స్నేహ వారధిగా నాయుడమ్మ ప్రఖ్యాతి గాంచారు. నూతన లేబరేటరీలకు ప్రణాళికలు రచించి, స్వయంగా రూపకల్పన చేసి, స్థాపింప జేశారు. అత్యాధునిక శైలిలో తోళ్ళ పదునుకు, శుద్ధికి పైలట్ ప్లాంట్‌లను దేశ స్థాయిలో తొలిసారిగా నెలకొల్పడానికి దోహదపడ్డారు. 'లెదర్ సైన్స్' మాస పత్రికకు చాలాకాలం సంపాదకులుగా ఉన్నారు.

ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి వైస్–ఛాన్సలర్‌గా (1981–1982), భారత శాస్త్ర సాంకేతిక పరిశోధనా సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా పనిచేసి పేరుప్రఖ్యాతులు పొందారు. ఐక్యరాజ్య సమితి సలహాదారుగా పలు ఆఫ్రికా దేశాలలో తోళ్ళ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడిన నాయుడమ్మ దేశానికి, మరీ ముఖ్యంగా తెలుగు జాతికీ ఎనలేని ఖ్యాతిని ఆర్జించి పెట్టారు. పద్మశ్రీ సహా అనేక పురస్కారాలు పొందారు. 1986 నుండి ఆయన పేరుమీద నెలకొల్పిన అవార్డును సైన్స్, టెక్నాలజీ రంగాలలో అపూర్వ ప్రతిభను చూపిన వారికి ఏటా అందిస్తున్నారు.

– డాక్టర్ తన్నీరు కళ్యాణ్ కుమార్, తెలుగు లెక్చరర్, తెనాలి

(శాస్త్రవేత్త నాయుడమ్మ శతజయంతి)

క్లుప్తంగా..


సాధారణ డిగ్రీతో పాటు ఉపాధి కోర్సులు

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లు ప్రారంభం



మాట్లాడుతున్న ఎల్.విజయకృష్ణారెడ్డి

మద్దిలపాలెం(విశాఖ తూర్పు): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సులకు, ఉపాధి కల్పించే కోర్సులను అనుసంధానం చేసినట్లు యూనివర్సిటీ సహాయ సేవా విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి అన్నారు. విశాఖ వచ్చిన ఆయన ఆదివారం మద్దిలపాలెం డాక్టర్ వీఎస్ కృష్ణా కళాశాలలో గల ఓపెన్ యూనివర్సిటీ ప్రాంతీయ అధ్యయన కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. సాధారణ డిగ్రీ కోర్సులకు అదనంగా, ఉపాధి కల్పించే స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను జోడించినట్లు తెలిపారు. దీని ద్వారా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు పైచదువులతో పాటు, ఉపాధి పొందేలా రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. ఇకపై విధిగా సాధారణ డిగ్రీ కోర్సులతో పాటు ఉపాధి కోర్సును ఓ పాఠ్యాంశంలా చదవాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా 2022–23 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని, ఫీజులను కూడా ఇకపై ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాలన్నారు. స్టడీ మెటీరియల్‌ను స్పీడ్ పోస్టు ద్వారా విద్యార్థుల చిరునామాలకు పంపుతామని చెప్పారు. ఆన్‌లైన్ అడ్మిషన్‌ల కోసం డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.బీఆర్‌ఓయూఆన్‌లైన్.ఇన్ అనే వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. ఇంటర్.. దానికి సమాన విద్యార్హతగల వారు డిగ్రీలో జాయిన్ కావచ్చునన్నారు. పాత విద్యార్థులకు రీ అడ్మిషన్ అవకాశం కల్పించినట్లు తెలిపారు. 1999 తర్వాత అడ్మిషన్ తీసుకున్న డిగ్రీ విద్యార్థులకు, 2005 తర్వాత అడ్మిషన్ తీసుకున్న పీజీ విద్యార్థులకు ఆయా కోర్సులు పూర్తి చేసుకోవడానికి రీ అడ్మిషన్ ఇస్తున్నట్లు విజయకృష్ణారెడ్డి వివరించారు.



శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూ కంపార్ట్‌మెంట్ నిండి క్యూ లైన్ రాంభగీచ వద్దకు చేరుకుంది. శనివారం అర్ధరాత్రి వరకు 80,741 మంది స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీవారి హుండీలో కానుకల రూపంలో భక్తులు రూ.4.22 కోట్లు సమర్పించుకున్నారు. శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం పడుతోంది.

కల్యాణకట్టల్లో భక్తులకు సత్వర సేవలు

బ్రహ్మోత్సవాలకు అందుబాటులో 1,189 మంది క్షురకులు

తిరుమల: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో తలనీలాలు సమర్పించనున్న భక్తులకు సత్వర సేవలు అందించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేపట్టింది. ఎక్కడా అలస్యం లేకుండా 1,189 మంది క్షురకులు మూడు షిఫ్టుల్లో భక్తులకు సేవలందించేలా ఏర్పాట్లు చేసింది. వీరిలో 214 మంది మహిళా క్షురకులు ఉన్నారు. రెండేళ్ల తర్వాత ఆలయ మాడ వీధుల్లో వాహనసేవలు నిర్వహించనుండటంతో విశేషంగా భక్తులు విచ్చేసే అవకాశం ఉందని టీటీడీ అంచనా వేస్తోంది. ఇందుకు అనుగుణంగా విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతోంది. తిరుమలలో ప్రధాన కల్యాణకట్టతోపాటు 10 మినీ కల్యాణకట్టలు ఉన్నాయి. ప్రధాన కల్యాణకట్టతో పాటు, పీఏసీ-1, పీఏసీ-2, పీఏసీ-3, శ్రీ వేంకటేశ్వర విశ్రాంతి గృహం, శ్రీ పద్మావతి విశ్రాంతి గృహం వద్ద గల మినీ కల్యాణకట్టలు కూడా 24 గంటలు పని చేస్తున్నాయి. జీఎన్‌సీ, నందకం విశ్రాంతి గృహం, హెచ్‌వీసీ, కౌస్తుభం, సప్తగిరి విశ్రాంతి గృహం మినీ కల్యాణకట్టలు తెల్లవారుజామున 3 నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తాయి. వీటిలో రెగ్యులర్ క్షురకులు 337 మంది, పీస్ రేటు క్షురకులు మరో 852 మంది 3 షిఫ్టుల్లో పని చేస్తారు. అన్ని కళ్యాణకట్టల్లో యాత్రికులకు ఉచితంగా కంప్యూటరైజ్డ్ టోకెన్ అందజేస్తారు.



దృష్టి మళ్లించేందుకే దుష్ప్రచారం

- దుష్టచతుష్టయంపై మంత్రి బొత్స మండిపాటు
- టీడీపీ హయాంలో ఇసుక దోపిడీ ఈనాడుకు కనపడలేదా?
- అమరావతి నుంచి అరసవల్లి దాకా రైతుల పాదయాత్ర ఎందుకు?



సాక్షి, అమరావతి: సీఎం జగన్ ఎన్నికల హామీలను నెరవేరుస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతుల వివాహాలకు ఆర్థిక సాయం అందించేలా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలను ప్రవేశపెట్టారని విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల నుంచి ప్రజల దృష్టి మరల్చడమే లక్ష్యంగా చంద్రబాబు, ఎల్లో మీడియాతో కూడిన దుష్టచతుష్టయం దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఆదివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు పూర్తి న్యాయం చేయాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు. కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాల కింద చంద్రబాబు చెప్పిన దానికంటే రెండింతలు అధికంగా ఇస్తున్నామని చెప్పారు. టీడీపీ హయాంలో వివాహ కానుక కింద 18 వేల మందికి రూ.69 కోట్లను ఎగ్గొట్టిన చంద్రబాబు ఇప్పుడు వేదాలు వల్లిస్తుండటం సిగ్గుచేటని బొత్స ధ్వజమెత్తారు. అక్టోబర్ 1 నుంచి కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాలను అమలు చేయనుండటంతో ప్రజల దృష్టి మరల్చడానికి 'ఈనాడు'లో ఇసుకపై అసత్య కథనాలను ప్రచురించారని మండిపడ్డారు. ప్రస్తుతం ఇసుక ద్వారా ప్రభుత్వానికి రూ.నాలుగు వేల కోట్ల ఆదాయం వస్తోందని, టీడీపీ హయాంలో అదంతా ఆ పార్టీ నేతలు దోచుకుంటే రామోజీరావుకు ఇంపుగా అనిపించిందా? అని ప్రశ్నించారు. ఇసుక సరఫరా కాంట్రాక్టర్ నిబంధనల ప్రకారం పని చేయాల్సిందేనని, టీడీపీ హయాంలో మాదిరిగా వారి సామాజిక వర్గంవారో, వారి అనుయాయులే తింటామంటే కుదరదని తేల్చిచెప్పారు.

మూడు రాజధానులకు కట్టుబడ్డాం

అమరావతి నుంచి అరసవల్లికి పాదయాత్ర ఉద్దేశం ఏమిటని మంత్రి బొత్స ప్రశ్నించారు. అమరావతిలాగే విశాఖపట్నం అభివృద్ధి చెందితే చంద్రబాబుకు ఇష్టం లేదా? అని నిలదీశారు. సాధారణ భవనం కట్టినా వందల అడుగుల లోతులో పునాదులు వేయాల్సిన ప్రాంతంలో రాజధానిని చంద్రబాబు ఎంపిక చేశారని చెప్పారు. అక్కడ రాజధాని నిర్మించాలంటే రూ.లక్షల కోట్లు ఖర్చవుతుందని, అంత వ్యయాన్ని 29 గ్రామాల అభివృద్ధికి వెచ్చించడం భావ్యమా? అని ప్రశ్నించారు. అమరావతి రైతులతో చేసుకున్న ఒప్పందాన్ని తాము పక్కదారి పట్టించలేదని స్పష్టం చేశారు. తాము అమరావతికి వ్యతిరేకం కాదని, మూడు రాజధానులకు కట్టుబడ్డామని తేల్చిచెప్పారు. రాజధాని ప్రాంతంలో అన్ని వర్గాల వారు ఉండాలనే సీఆర్‌డీఏ చట్టంలో మార్పులు చేశామని పునరుద్ఘాటించారు. చంద్రబాబు ఆయన సామాజిక వర్గం బాగుండాలని కోరుకుంటారే కానీ రాష్ట్రాభివృద్ధిని కాంక్షించరని విమర్శించారు. రాజధాని పేరుతో రూ.ఆరువేల కోట్లు అప్పులు తెచ్చిన చంద్రబాబు ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. అమరావతిలో శాసన రాజధాని, కర్నూలులో న్యాయ రాజధాని, విశాఖలో కార్యనిర్వాహక రాజధానిని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా వ్యతిరేకించడమంటే ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకోవడమేనని, దీన్ని ఆ ప్రాంత ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు.

టీడీపీ నేతల హంగామా

- పామర్రు వద్ద రోడ్డుపై కార్లలో కూర్చొని ఆందోళన
- ఆగిపోయిన వాహనాలు.. ఇబ్బందులు పడ్డ జనం
- పోలీసులు బతిమాలినా వినిపించుకోని వైనం
- గుడివాడలో పోలీసులతో వాగ్వాదం



పోలీసులతో వాదులాడుతూ బారికేడ్లు తోసివేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

సాక్షి, మచిలీపట్నం/పామర్రు/గుడివాడ టౌన్/సాక్షి ప్రతినిధి, విజయవాడ : గొడవలు సృష్టించడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలనుకునే వ్యూహంలో భాగంగా టీడీపీ నేతలు ఆదివారం ప్రయాణికులను, పోలీసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్, రాష్ట్ర ప్రభుత్వంపై టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ బాబు ఇటీవల తీవ్ర స్థాయిలో చేసిన విమర్శలను మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని శుక్రవారం విలేకరుల సమావేశంలో ఖండించారు. ఆ విమర్శలు నచ్చకుంటే ప్రతి విమర్శలో లేక ఫిర్యాదో చేయకుండా పామర్రు, గుడివాడలో నానా హంగామా చేశారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు తదితరులు కృష్ణా జిల్లా కేంద్రమైన బందరు నుంచి తమ అనుచరులతో గుడివాడ వెళ్లేందుకు పామర్రు చేరుకున్నారు. అక్కడ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బోడెప్రసాద్, మాజీ ఎమ్మెల్సీలు బచ్చుల అర్జునుడు, వై.వి.బి.రాజేంద్రప్రసాద్, టీడీపీ నేత వర్ల రామయ్య తదితరులు వారికి జత కలిసి హైడ్రామాకు తెరలేపారు.

గూడూరు పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీసులు టీడీపీ నేతలను పామర్రు వద్ద అడ్డుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని గుడివాడ డీఎస్పీ సత్యానంద్ వారిని కోరారు. అయినా వారు ఒప్పుకోకుండా కార్లలో రహదారిపై భీష్మించుకుని కూర్చున్నారు. వాహనాల రాకపోకలకు టీడీపీ నేతలు అంతరాయం కలిగించారు. కార్ల వెలుపల ఉన్న వారు రహదారిపై నానా హంగామా చేశారు. మహిళా కార్యకర్తలు పోలీసులను నెట్టుకుంటూ రచ్చచేశారు. పోలీసులు వారందరినీ గూడూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా గుడివాడలో ఆ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ రావి వెంకటేశ్వరరావు, నేతలు కాగిత కృష్ణ ప్రసాద్, బోడె ప్రసాదు, జయమంగళం వెంకటరమణ పోలీస్‌స్టేషన్‌కు ర్యాలీగా బయలుదేరారు. మధ్యలో పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదానికి దిగారు.

పెయిడ్ ఆర్టిస్టులను తరిమికొడతాం



పామర్రులో టీడీపీ నేతల తీరుపై ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మండిపడ్డారు. విజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ కుటుంబ సభ్యులపై అవాకులు, చవాకులు పేలితే టీడీపీ నాయకులు, పెయిడ్ ఆర్టిస్టులను తరిమి కొడతామని హెచ్చరించారు. సీఎం వైఎస్ జగన్ కుటుంబ సభ్యులపై నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని మండిపడ్డారు. సీఎంను ఇష్టానుసారం దుర్భాషలాడటం తప్పని తెలియదా? అని ప్రశ్నించారు. గుడివాడకు వెళ్లడానికి దమ్ము లేక పామర్రులో ప్రజలను ఇబ్బంది పెట్టడం మీ చేతగానితనమని.. డ్రామాలు, నాటకాలు మానుకోవాలని హితవు పలికారు.

'పాలపర్తి'కి విశ్వనాథ సాహిత్య పురస్కారం



డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్‌ను సత్కరిస్తున్న లక్ష్మీపార్వతి, వీసీ ప్రసాద్‌రెడ్డి

మద్దిలపాలెం (విశాఖ తూర్పు) : కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ 127వ జయంతి వేడుకలను మద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ విశ్వనాథ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి పాల్గొని అచ్చ తెలుగు అష్టావధాని డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్‌కు విశ్వనాథ సాహితీ పురస్కారాన్ని ఏయూ వీసీ ప్రసాదరెడ్డితో కలిసి అందజేశారు. లక్ష్మీపార్వతి మాట్లాడుతూ.. ఎన్టీ రామారావు ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో తెలుగు పండిట్‌గా విశ్వనాథ సత్యనారాయణ తెలుగు పలుకులో మెళకువలను నేర్పించారని.. ఈ విషయాన్ని ఎన్టీఆర్ తనకు చెప్పేవారన్నారు. తొలిసారిగా వేషాలు వేయించిన గురువు కూడా ఆయనేనని తనకు చెప్పేవారని ఆమె గుర్తుచేశారు. అలా విశ్వనాథుని సత్యనారాయణ తోడ్పాటు, ఆయన నేర్పించిన విద్య ఆంధ్రుల ఆరాధ్యదైవంగా ఎన్టీఆర్ నిలిచేందుకు దోహదపడిందని లక్ష్మీపార్వతి వివరించారు. స్వతహాగా విశ్వనాథుని రచనలు తనకెంతో ఇష్టమని కూడా ఆమె తెలిపారు.

రెచ్చగొట్టి.. రెచ్చిపోయారు

- వినాయక నిమజ్జనంలో టీడీపీ శ్రేణుల కవ్వింపు
- గంటల తరబడి ఒకే చోట పాటలు, సినీ డైలాగులతో హంగామా
- వైఎస్సార్ కాంస్య విగ్రహంపైకి చెప్పులు విసిరిన వైనం
- పరిస్థితి అదుపుతప్పి చెప్పులు, రాళ్లు రువ్వుకున్న ఇరువర్గాలు
- ప్రత్తిపాడు ఎస్‌ఐ ప్రతాప్‌కుమార్ తలకు తీవ్రగాయం, పలువురికి గాయాలు





వినాయక నిమజ్జనంలో టీడీపీ శ్రేణులు (ఇన్‌సెట్‌లో) తీవ్ర గాయాలతో ఎస్‌ఐ ప్రతాప్‌కుమార్

ప్రత్తిపాడు : వినాయక నిమజ్జన వేడుకల్లో టీడీపీ నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడి రెచ్చగొట్టి.. రెచ్చిపోయి, పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చారు. దీంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు చెప్పులు, రాళ్లు రువ్వుకున్నారు. ఈ ఘర్షణలో ప్రత్తిపాడు ఎస్‌ఐ సీహెచ్ ప్రతాప్‌కుమార్ తలకు తీవ్రగాయమైంది. పలువురికి గాయాలయ్యాయి. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు చౌదరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఆదివారం సాయంత్రం నిమజ్జనానికి తరలించారు. ఊరేగింపు అంకమ్మ గుడి, రెడ్ల రామాలయం, పాతమల్లాయపాలెం కూడలికి చేరుకుంది. అక్కడ టీడీపీ శ్రేణులు తెలుగుదేశం పాటలతో పాటు పార్టీ జెండాలు ఊపుతూ రెచ్చగొట్టే సినిమా డైలాగు (నీ జీవో గాడ్స్ ఆర్డర్, నా జీవో నా ఆర్డర్, నరకడం మొదలు పెడితే ఏ పార్ట్ ఏదో మీ పెళ్లాలకు కూడా తెలియదు నా కొడకల్లారా)లు పదే పదే పెట్టారు. గంటల తరబడి ఒకే చోట అవే పాటలు, అవే డైలాగులు పెట్టి రెచ్చగొడుతుండటంతో, కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు సర్దిచెప్పి ఊరేగింపు ముందుకు సాగేలా ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ టీడీపీ శ్రేణులు ఏమాత్రం సంయమనం పాటించకుండా ఇందిరాగాంధీ బొమ్మ సెంటరులోని వైఎస్సార్ కాంస్య విగ్రహం వద్ద, రజకుల రామాలయం వద్ద ఉన్న వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలను చింపేశారు. దీంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు సీఎం ఫ్లెక్సీలను చేతిలో పట్టుకుని ప్రదర్శించారు. టీడీపీ వైఖరిని నిరసిస్తూ వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అంతలో టీడీపీ శ్రేణులు వైఎస్సార్ కాంస్య విగ్రహంపైకి, వైఎస్సార్‌సీపీ శ్రేణులపైకి చెప్పులు విసిరారు. రాళ్లు రువ్వారు. దీంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు వారి దాడిని ప్రతిఘటిస్తూ రాళ్లు రువ్వాల్సి వచ్చింది. ఈ క్రమంలో ప్రత్తిపాడు ఎస్‌ఐ సీహెచ్ ప్రతాప్‌కుమార్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇతరులు కూడా గాయపడ్డారు. అంతలో సీఐ సుబ్బారావు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని, ఇరువర్గాలను చెదరగొట్టారు.

స్వధర్మ వాహిని ద్వారా ధర్మప్రచారం

- విశాఖ శ్రీశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి వెల్లడి
- శ్రీ శారదాపీఠానికి చేరుకున్న స్వామీజీకి ఘన స్వాగతం

సింహాచలం(విశాఖ జిల్లా): స్వధర్మ వాహిని సంస్థ ద్వారా తెలుగు రాష్ట్రాల్లోవిశాఖ శ్రీ శారదాపీఠం హిందూ ధర్మప్రచారం సాగించాలని నిర్ణయించినట్లు పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి తెలిపారు. తపస్సును తలపించేలా ధర్మ ప్రచారాన్ని సాగించేందుకు రుషికేష్ వేదికగా కంకణం కట్టుకున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఆంధ్రా, తెలంగాణ, ముంబాయి, ఢిల్లీ ప్రాంతాలకు చెందిన భక్తులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. రుషికేష్‌లోని శారదాపీఠంలో 60 రోజులపాటు చేపట్టిన చాతుర్మాస్య దీక్షను ముగించుకుని శారదా పీఠాధిపతులు ఆదివారం విశాఖపట్నంలోని చినముషిడివాడలో ఉన్న పీఠానికి చేరుకున్నారు. స్వామీజీకి భక్తులు అఖండ స్వాగతం పలికారు.



అమ్మవారికి హారతి ఇస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి

సింహాచలం దేవస్థానం, కనకమహాలక్ష్మి దేవస్థానానికి చెందిన పండితులు వేద ఆశీస్సులు అందజేశారు. అనంతరం రుషికేష్ నుంచి తీసుకువచ్చిన గంగాజలంతో పీఠం ప్రాంగణం, ఆలయాలను స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి సంప్రోక్షణ చేశారు. రాజశ్యామల అమ్మవారికి పూజలు నిర్వహించి హారతులు అందజేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మీడియాతో మాట్లాడుతూ చాతుర్మాస్య దీక్షను తపోకాలంగా పూర్తిచేశామన్నారు. దీక్షా కాలంలో నిత్యం గంగాస్నానం, రాజశ్యామల ఆరాధన, శంకరాచార్యుల వారి ప్రస్థాన త్రయ భాష్య విచారణ నిర్వహించామని వివరించారు. స్వామిజీకి స్వాగతం పలికిన వారిలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, భీమిలి, పెందుర్తి ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, దేవదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్, పలువురు అధికారులు, పండితులు ఉన్నారు. తొలుత శారదాపీఠానికి వెళ్లే మార్గంలో వేపగుంట-సుజాతానగర్ ప్రధాన రహదారిపై గజమాలతో స్వామీజీకి భక్తులు స్వాగతం పలికారు. స్వామీజీ ఆశీస్సుల కోసం తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

- సముద్రంలో ముగ్గురి గల్లంతు
- ఒకరి మృతి.. • మరో ఇద్దరి కోసం గాలింపు

పిఠాపురం: వినాయక నిమజ్జనంలో అపశ్రుతి చోటుచేసుకుంది. కాకినాడ జిల్లా ఉప్పాడ వద్ద సముద్రంలో ఆదివారం ముగ్గురు గల్లంతయ్యారు. వీరిలో ఒకరు మృతిచెందగా, ఇద్దరి ఆచూకీ తెలియరాలేదు. యు.కొత్తపల్లి మండలం నాగులాపల్లికి చెందిన సుమారు 70మంది యువకులు వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. ఉప్పాడ సమీపాన హార్బర్ నిర్మాణ స్థలం వద్దకు విగ్రహాన్ని తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. విగ్రహం మళ్లీ వెనక్కి కొట్టుకు రాసాగింది. ఈ విషయాన్ని గమనించిన చింతపల్లి సతీష్‌రెడ్డి, తమిలిశెట్టి విజయవర్ధనరెడ్డి, అనిశెట్టి వెంకటరెడ్డిలతోపాటు మరో ముగ్గురు యువకులు విగ్రహాన్ని తిరిగి లోపలకు నెట్టేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో సముద్ర ఉధృతి ఎక్కువగా ఉండడంతో విగ్రహంతోపాటు వారిని కూడా కెరటాలు ఒక్కసారిగా సముద్రంలోకి లాగేశాయి. భయంతో కేకలు వేస్తున్న వారిని అక్కడే ఉన్న మత్స్యకారులు గమనించి బోటుపై వెళ్లి ఆరుగురిలో నలుగురు యువకులను రక్షించి ఒడ్డుకు తీసుకు వచ్చారు. ఆ నలుగురిలో అనిశెట్టి వెంకటరెడ్డి అలియాస్ వంశీరెడ్డి పరిస్థితి విషమంగా ఉండడంతో పిఠాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు. చింతపల్లి సతీష్‌రెడ్డి, తమిలిశెట్టి విజయవర్ధనరెడ్డి ఆచూకీ కోసం పోలీసులు, అగ్నిమాపక, రెస్క్యూ సిబ్బంది గాలిస్తున్నారు. ఘటనాస్థలాన్ని అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ పరిశీలించారు.

మరో ఇద్దరి గల్లంతు

ఇదిలా ఉండగా, వినాయక నిమజ్జనం చేస్తుండగా కాకినాడ జిల్లా పిఠాపురం శాలిపేటకు చెందిన ఇద్దరు గల్లంతయ్యారు. నవఖండ్రవాడ వద్ద పిఠాపురం బ్రాంచి కెనాల్ (పీబీసీ)లో వినాయక విగ్రహ నిమజ్జనం కోసం విగ్రహాన్ని దించుతుండగా ఐదుగురు వ్యక్తులు కాలువ ఉధృతికి కొట్టుకుపోయారు. వారిలో ముగ్గురిని స్థానికులు రక్షించారు. జోగా కుమారస్వామి (36), దోనూరి నరసింహాచారి (35) గల్లంతయ్యారు.



నవఖండ్రవాడ వద్ద పీబీసీలో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది గాలింపు

సంక్షేమ, అభివృద్ధి పాలనను చూసి ఓర్వలేక..

- రాష్ట్రంలో అలజడులకు చంద్రబాబు యత్నాలు
- ఉత్తరాంధ్ర పాదయాత్రలో ఏదైనా జరిగితే ఆయనదే బాధ్యత
- మేనిఫెస్టోలో 98.44 శాతం హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌దే
- రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణు



రామచంద్రపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలనను చూసి ఓర్వలేని విపక్ష నేత చంద్రబాబు.. ఉత్తరాంధ్ర పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో అశాంతి, అలజడులు రగిల్చేందుకు ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలూ సమగ్రంగా అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో విశాఖను కార్యనిర్వాహక రాజధానిని చేసేందుకు ప్రయత్నిస్తే చంద్రబాబు అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. తన సామాజిక వర్గానికి చెందిన వారు అభివృద్ధి చెందాలని కోరుకుంటూ అమరావతి మాత్రమే రాజధానిగా ఉండాలనుకుంటున్న చంద్రబాబు ఏ ముఖం పెట్టుకుని ఉత్తరాంధ్ర పాదయాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టేందుకే చేస్తున్న ఈ పాదయాత్రలో ఎక్కడైనా ఏదైనా జరిగితే చంద్రబాబే బాధ్యత వహించాలని మంత్రి స్పష్టం చేశారు. లేని అమరావతిని, పోలవరాన్ని చూపించడానికి ప్రజలకు తీసుకువెళ్తున్నామని చెప్పి అప్పట్లో రూ. 7 కోట్లు దోచుకున్నారన్నారు. ఇక చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ ఒకదానితో మరోటి పొంతన లేకుండా రోజుకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వివాహ సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులను ఆర్థికంగా ఆదుకునేందుకు వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాల్ని ప్రారంభిస్తున్నామన్నారు. అక్టోబర్ 1నుంచి అమలయ్యే ఈ పథకాన్ని సచివాలయాల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 98.44 శాతం నెరవేర్చటంలో ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు. చంద్రబాబు గతంలో కళ్యాణమస్తు ప్రకటన చేసి 17,909 మందికి రూ.68.68 కోట్లు ఎగ్గొట్టారని మంత్రి వేణు చెప్పారు.

అమరావతి యాత్ర పేరుతో వైషమ్యాలను రెచ్చగొడుతున్నారు

టీడీపీపై 714వ రోజు రిలే దీక్షల్లో బహుజన పరిరక్షణ సమితి ఆగ్రహం

తాడికొండ: రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా మూడు రాజధానులకు కట్టుబడి ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై కులవాదులు దుష్ప్రచారానికి దిగడం సిగ్గుచేటని బహుజన పరిరక్షణ సమితి నాయకులు మండిపడ్డారు. అమరావతి యాత్ర పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం(714వ రోజు) కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. అమరావతి పేరుతో ఆర్థిక ఉగ్రవాదులు ఉత్తరాంధ్ర మీద దండయాత్ర చేసేందుకు యత్నించడం దారుణమన్నారు. టీడీపీ నేతలు ప్రాంతాల మధ్య వైషమ్యాలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పతనమైన టీడీపీని బతికించుకునేందుకు చంద్రబాబు పన్నిన కుట్రే అమరావతి యాత్ర అని దుయ్యబట్టారు. దీని వల్ల చంద్రబాబుకు తప్ప ఎవరికీ ప్రయోజనం లేదన్నారు. అమరావతి ప్రాంతంలో చంద్రబాబు హయాంలో కంటే సీఎం వైఎస్ జగన్ పాలనలోనే నిజమైన అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, పల్లె బాబు పలువురు దళిత నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



రిలే దీక్షల్లో బహుజన పరిరక్షణ సమితి నేతలు

ద్వారకా పీఠాధిపతి స్వామి స్వరూపానంద శివైక్యం



భోపాల్: ద్వారకా పీఠాధిపతి స్వామి శంకరాచార్య స్వరూపానంద సరస్వతి (99) ఆదివారం శివైక్యం పొందారు. మధ్యప్రదేశ్‌లోని నర్సింగపూర్‌లోని ఆశ్రమంలో మధ్యాహ్నం 3.30 గంటలకు స్వరూపానంద సరస్వతి తుది శ్వాస విడిచినట్టు ఆయన ముఖ్య అనుచరుడైన స్వామి సదానంద మహారాజ్ తెలిపారు. ద్వారక, శారద, జ్యోతిష్ పీఠాలకు శంకరాచార్యుడిగా ఉన్న స్వామి స్వరూపానంద ఏడాదిగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లా డిఘోరిలో 1924లో జన్మించారు. తొమ్మిదేళ్ల వయసులో ఇల్లు వీడారు. స్వాతంత్ర్య సమయంలో జైలు జీవితం గడిపారు. 1981లో ద్వారకపీఠాధిపతి అయ్యారు. స్వరూపనంద శివైక్యం చెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

కరిగిపోతే ప్రళయమే!

వేగంగా అంతర్ధానమవుతున్న థ్వాయిట్స్ హిమానీనదం
- అది మాయమైతే 3 మీటర్ల మేర పెరగనున్న సముద్ర మట్టం
- అదే జరిగితే తీర ప్రజలకు, ఆవాసాలకు పెనుముప్పు



థ్వాయిట్స్ హిమానీనదం. అంటార్కిటికా ఖండం పశ్చిమ భాగంలోని అత్యంత భారీ మంచు కొండ. వైశాల్యం ఎంతంటే.. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్ర వైశాల్యంతో సమానం. శతాబ్దాలుగా స్థిరంగా నిలిచి ఉన్న థ్వాయిట్స్ కొంతకాలంగా వాతావరణ మార్పుల కారణంగా శరవేగంగా కరిగిపోతోందట. ఎంతలా అంటే ఇప్పుడిది మునివేళ్లపై నిలబడి ఉందట! అందుకే శాస్త్రవేత్తలు థ్వాయిట్స్‌కు ప్రళయకాల హిమానీనదం (డూమ్స్‌డే గ్లేసియర్) అని మరోపేరు పెట్టారు. ఈ గ్లేసియర్‌తో పాటు సమీప ప్రాంతాల్లోని మంచు మొత్తం కరిగిపోతే ప్రపంచమంతటా సముద్ర మట్టం ఏకంగా 3 మీటర్ల మేర పెరిగి, తీర ప్రాంతాలు చాలావరకు నీట మునిగి నామరూపాల్లేకుండా పోతాయని హెచ్చరిస్తున్నారు. థ్వాయిట్స్ తాజా స్థితిగతులపై అమెరికా, యూకే, స్వీడన్ సైంటిస్టులు సంయుక్తంగా అధ్యయనం చేశారు. గత 200 ఏళ్లలో కరిగిన దానికంటే ఇప్పుడు రెండింతలు ఎక్కువ వేగంగా కరిగిపోతున్నట్లు గుర్తించారు. ఈ అధ్యయనం వివరాలను 'నేచర్ జియోసైన్స్' పత్రికలో ప్రచురించారు. సైంటిస్టులు అత్యాధునిక పరికరాలతో థ్వాయిట్స్ గ్లేసియర్ పరిమాణాన్ని గణించారు. ప్రతిఏటా 1.3 మైళ్లకుపైగా(2.1 కిలోమీటర్ల) కరిగిపోతున్నట్లు తేల్చారు. ''గ్లేసియర్ చివరి దశకు చేరుకుంటోందని చెప్పొచ్చు. సమీప భవిష్యత్తులో పెద్ద మార్పులను మనం అంచనా వేయొచ్చు'' అని బ్రిటిష్ అంటార్కిటిక్ సర్వేకు చెందిన మెరైన్ జియోఫిజిసిస్ట్ రాబర్ట్ లార్టర్ చెప్పారు. ఐరాస సమాచారం ప్రకారం ప్రపంచ జనాభాలో 40 శాతం సముద్ర తీరాలకు 60 మైళ్ల పరిధిలోనే నివసిస్తున్నారు. సముద్ర మట్టం పెరిగితే సమీపంలోని ఆవాసాలు మునిగిపోతాయి. మనుషులకు, ఇతర జీవజాలానికి పెనుముప్పు తప్పదు.

గ్రేట్ బ్రిటన్ అంత పెద్దది!



- పశ్చిమ అంటార్కిటికాలోని థ్వాయిట్స్ గ్లేసియర్ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మొత్తం పరిమాణం కంటే కొంత తక్కువ పరిమాణంలో ఉంటుంది. అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రంతో దాదాపు సమాన పరిమాణంలో ఉంటుంది.
- గ్లేసియర్ మొత్తం చుట్టుకొలత 74,131 చదరపు మైళ్లు(1,92,000 చదరపు కిలోమీటర్లు). అంటే గ్రేట్ బ్రిటన్ చుట్టుకొలతతో సమానం.
- ఇక దీని మందం ఎంతంటే 4,000 మీటర్లు (13,100 అడుగులు). ప్రపంచవ్యాప్తంగా సముద్ర మట్టాల పెరుగుదలలో థ్వాయిట్స్ వాటానే అధికం.
- థ్వాయిట్స్ మొత్తం మందం 4 కిలోమీటర్లు కాగా, ఇందులో రెండు కిలోమీటర్లకు పైగా సముద్ర ఉపరితలం నుంచి దిగువ భాగాన ఉంది.
- థ్వాయిట్స్ హిమానీనదం పూర్తిగా కరిగిపోతే ప్రపంచవ్యాప్తంగా సముద్ర నీటిమట్టం దాదాపు మూడు మీటర్ల మేర(10 అడుగులు) పెరుగుతుందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

క్లుప్తంగా...

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఐఐటీ కళాశాలల్లో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను ఆదివారం ప్రకటించారు. ఈ పరీక్షలో బాంబే జోన్ నుంచి ఆర్ కే శిశిర్ మొదటి ర్యాంకు సాధించినట్టు అధికారులు వెల్లడించారు. ప్రవేశ పరీక్ష నిర్వహించిన ఐఐటీ బాంబే వెల్లడించిన వివరాల ప్రకారం శిశిర్ 360కి 314 మార్కులు సాధించాడు. ఢిల్లీ జోన్ నుంచి 277 మార్కులు సాధించిన తనిష్క కాబ్రా అమ్మాయిల్లో టాపర్‌గా నిలిచింది. ఆమె ఆల్ ఇండియా ర్యాంకు 16గా ఉంది. పరీక్షకు 1.5 లక్షల మంది హాజరైతే 40 వేల మంది ఐఐటీల్లో ప్రవేశానికి అర్హత సాధించారు. సాయి లోహిత్ రెడ్డి రెండో ర్యాంకు, థామస్ బిజు మూడో ర్యాంకు సాధించారు. దేశవ్యాప్తంగా 23 ఐఐటీలలో మొత్తం 16,598 సీట్లున్నాయి.

ఒకే వేదికపై సీజేఐతో షిండే

మహారాష్ట్రలో రాజకీయ దుమారం



ముంబై: భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్‌తో మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వేదికను పంచుకోవడం వివాదానికి దారి తీసింది. అసలు శివసేన తమదేనంటూ ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన, షిండే చీలిక వర్గం సుప్రీంకోర్టుకెక్కడం, దానిపై విచారణ కొనసాగుతుండటం తెలిసిందే. సీజేఐ రాజ్యాంగ ధర్మాసనమే కేసును విచారిస్తోంది. ఈ నేపథ్యంలో షిండేతో సీజేఐ ఎలా వేదిక పంచుకుంటారని ఎన్సీపీ ప్రశ్నించింది. ఇది సరికాదన్నారు. మహారాష్ట్రకు చెందిన జస్టిస్ లలిత్ సీజేఐ అయిన సందర్భంగా జరిగిన సన్మాన సభలో షిండే, కేంద్ర న్యాయ మంత్రి కిరణ్ రిజిజు పాల్గొన్నారు. ఈ ఫొటోలను శివసేన నేత అరవింద్ సావంత్ షేర్ చేస్తూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనడానికి ఇదే నిదర్శనమన్నారు.

ఆర్టికల్ 370 పునరుద్ధరణ సాధ్యం కాదు: ఆజాద్

బారాముల్లా: కశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 పునరుద్ధరణ సాధ్యం కాదని కాంగ్రెస్ మాజీ నేత గులాం నబీ ఆజాద్ తేల్చి చెప్పారు. ఈ విషయంలో తప్పుడు హామీలతో ప్రజల్ని పక్కదారి పట్టించబోనన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడాక కశ్మీర్‌లో తొలిసారి ఆదివారం యలో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ''గత పదేళ్లలో కాంగ్రెస్ 85 ఎంపీ సీట్లకు మించి గెలవలేదు. వచ్చే ఎన్నికల్లో 350కి పైగా సాధిస్తుందని భావించడం లేదు'' అన్నారు. 10 రోజుల్లో కొత్త పార్టీని ప్రకటిస్తానని చెప్పారు.

అడ్మిట్ కార్డులపై మోదీ, ధోనీ

పట్నా: బిహార్‌లోని లలిత్ నారాయణ్ మిథిలా యూనివర్సిటీ జారీ చేసిన పలు అడ్మిట్ కార్డులపై విద్యార్థులకు బదులు ప్రధాని నరేంద్ర మోదీ, క్రికెటర్ మహేంద్రసింగ్ ధోనీ, గవర్నర్ ఫగూ చౌహాన్ ఫొటోలు రావడం కలకలం రేపింది. ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో విచారణకు వర్సిటీ ఆదేశించింది. పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఎఫ్ఐఆర్ నమోదైందని అధికారులన్నారు. కొందరు ఆకతాయి విద్యార్థుల వల్లే ఇదంతా జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరు కావడానికి అడ్మిట్ కార్డుల (హాల్ టిక్కెట్లు) కోసం విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ధ్రువపత్రాలతోపాటు తమ ఫొటోలను అప్‌లోడ్ చేయాల్సి ఉంది. కొందరు మాత్రం ఉద్దేశపూర్వకంగా నరేంద్ర మోదీ, ధోనీ, ఫగూ చౌహాన్ ఫొటోలను అప్‌లోడ్ చేశారు. దాంతో అవే ఫొటోలతో అడ్మిట్ కార్డులు జారీ అయ్యాయి. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తప్పవని రిజిస్ట్రార్ ముస్తాఖ్ అహ్మద్ స్పష్టం చేశారు. బిహార్‌లోని ముజఫర్‌పూర్‌లో రెండేళ్ల క్రితం ఇలాగే అడ్మిట్ కార్డులపై విద్యార్థుల తల్లిదండ్రుల పేర్ల స్థానంలో బాలీవుడ్ నటులు సన్నీ లియోన్, ఇమ్రాన్ హష్మీ పేర్లు కనిపించాయి.

సవరణ

ఆదివారం నేషనల్ పేజీలో ప్రచురించిన బ్రిటన్ రాజకుటుంబం ఆస్తుల గ్రాఫ్‌లో కార్న్‌వాల్ ఎస్టేట్ విలువ 1,300 కోట్ల డాలర్లు, బకింగ్‌హాం ప్యాలెస్ విలువ 4,900 కోట్ల డాలర్లు అని పొరపాటుగా వచ్చింది. వాటిని 130 కోట్ల డాలర్లు, 490 కోట్ల డాలర్లుగా చదువుకోగలరు.

ఎడింబర్గ్‌కు రాణి భౌతికకాయం



బాల్మోరల్ కోట నుంచి బయల్దేరిన రాణి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న జనం

లండన్: రాణి ఎలిజబెత్–2 చివరియాత్ర లాంఛనంగా మొదలైంది. రాణి భౌతికకాయాన్ని ఆమె తుదిశ్వాస విడిచిన బాల్మోరల్ కోట నుంచి ఆదివారం స్కాట్లండ్ రాజధాని ఎడింబర్గ్‌లోని రాణి అధికారిక నివాసం హోలీ రుడ్‌హౌస్ ప్యాలెస్‌కు తరలించారు. ఈ సందర్భంగా తమ రాణిని కడసారి చూసుకునేందుకు ప్రజలు దారికిరువైపులా వేలాదిగా బారులు తీరారు. శవపేటికతో కూడిన వాహన కాన్వాయ్ వారి నివాళుల మధ్య ఆరు గంటల పాటు ప్రయాణించి ఎడింబర్గ్ చేరింది. రాణి భౌతికకాయాన్ని సోమవారం మధ్యాహ్నం దాకా ఎడింబర్గ్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. అనంతరం మంగళవారం విమానంలో లండన్‌కు తరలిస్తారు. వెస్ట్‌మినిస్టర్ ప్యాలెస్‌లో నాలుగు రోజుల పాటు ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. అనంతరం 19న అంత్యక్రియలు జరుగుతాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో పాటు పలువురు ప్రపంచ దేశాధినేతలు పాల్గొననున్నారు.

రాకుమారుల 'ఐక్యత'

విభేదాల వార్తల నేపథ్యంలో దివంగత రాణి మనవలు, కింగ్ చార్లెస్–3 కుమారులు ప్రిన్స్ విలియం, ప్రిన్స్ హ్యారీ దంపతులు శనివారం కలిసికట్టుగా ప్రజలకు కన్పించారు. విండ్సర్ ప్యాలెస్ నుంచి నలుగురూ కలిసే బయటికొచ్చారు. బయట రాణికి నివాళులు అర్పించేందుకు గుమిగూడిన ప్రజలతో కాసేపు కలివిడిగా గడిపారు. మరోవైపు, సోమవారం రాజ దంపతులు వెస్ట్‌మినిస్టర్ హాల్‌లో పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో పాల్గొని రాణికి నివాళులర్పిస్తారు.

కేరళ డీఎన్‌ఏలోనే 'జోడో' సందేశం

ఐదో రోజు యాత్రలో రాహుల్

తిరువనంతపురం: కేరళ అందరినీ గౌరవిస్తుందని, ప్రజల మధ్య విభజనను, సమాజంలో విద్వేషాల వ్యాప్తిని అనుమతించదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రశంసించారు. కేరళ ఆశయాలు, ఆలోచనలకు భారత్ జోడో యాత్ర కొనసాగింపు అన్నారు. రాహుల్ పాదయాత్ర ఆదివారం ఐదోరోజుకు చేరుకుంది. కేరళలోని తిరువనంతపురం జిల్లాలో భారీ జన సందోహాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో చక్కటి విద్యా విధానం అమలవుతోందని అన్నారు. కరుణామూర్తుల్లాంటి మంచి నర్సులు తయారవుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. కలిసికట్టుగా ఉండడం, కలిసి పనిచేయడం కేరళ ప్రజల సహజ గుణమని అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా దేశానికి తాము ఇవ్వాలనుకుంటున్న సందేశం కొత్తదేమీ కాదని, ఇది కేరళ డీఎన్‌ఏలోనే ఉందని వివరించారు. తన పాదయాత్రకు మద్దతిస్తున్న కేరళీయులకు రాహుల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

చేనేత కార్మికులకు భరోసా

కేరళలో రాహుల్ గాంధీ పాదయాత్ర తొలిరోజు పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. తిరువనంతపురం జిల్లాలోని పరస్సాల నుంచి నేమోమ్ వరకూ ఆయన యాత్ర సాగింది. పరస్సాలలో ఉదయం నుంచే కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతోపాటు సాధారణ ప్రజలు రాహుల్ రాక కోసం ఎదురు చూశారు. జీఆర్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులతో ఆయన మాట్లాడారు. బలరాంపురంలో చేనేత కార్మికులతో సంభాషించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారిని తాను కేవలం చేనేత కార్మికులుగా చూడడం లేదని, మన చారిత్రక, సంప్రదాయ పరిశ్రమను పరిరక్షిస్తున్న కళాకారులుగా భావిస్తున్నానని రాహుల్ చెప్పారు. కొత్త డిజైన్లు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని సూచించారు. తగిన సాయం అందిస్తానని కార్మికులకు భరోసా కల్పించారు.



కేరళలో రాహుల్‌తో కలిసి నడుస్తున్న బాలిక

రాహుల్! తమిళమ్మాయిని చేసుకుంటారా?



మార్తాండం (తమిళనాడు): భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీకి ఆసక్తికర అనుభవం ఎదురైంది. కేరళలో ప్రవేశించే ముందు తమిళనాడులోని మార్తాండంలో ఆయన ఉపాధి హామీ మహిళా కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు రాహుల్ పెళ్లి ప్రస్తావన తెచ్చారు. ''తమిళనాడు అంటే మీకెంతో ఇష్టమని మాకు తెలుసు. అందుకే మీరు సరేనంటే తమిళ అమ్మాయినిచ్చి పెళ్లి చేయడానికి రెడీగా ఉన్నాం'' అని ఓ మహిళ అన్నారు. బదులుగా రాహుల్ నవ్వేసి ఊరుకున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ తన ట్విట్టర్ అకౌంట్‌లో పోస్టు చేశారు. ఆ సమయంలో రాహుల్ ఎంత ఉత్సాహంగా ఉన్నారో మీరే చూడండి అంటూ ఆ ఫొటోలు కూడా షేర్ చేశారు.

ఆప్ సర్కార్‌పై మరో దర్యాప్తు

బస్సుల కొనుగోలు అక్రమాలపై సీబీ'ఐ'
- ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ నిర్ణయం
- సీఎంగా కేజ్రీవాల్ అనర్హుడు: బీజేపీ

న్యూఢిల్లీ: ఆప్ సర్కారుపై మరో దర్యాప్తుకు తెర లేచింది. ఢిల్లీలో 1,000 లో–ఫ్లోర్ బస్సుల కొనుగోలులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సీబీఐ దర్యాప్తుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆదేశించారు. టెండరింగ్, బస్సుల కొనుగోలుకు ఢిల్లీ రవాణా కార్పొరేషన్(డీటీసీ) ఆధ్వర్యంలో వేసిన కమిటీకి రవాణా మంత్రిని చైర్మన్‌గా నియమించారు. ఇది ముందస్తు ఒప్పందంలో భాగంగానే జరిగిందని ఎల్జీకు ఫిర్యాదు అందింది. ఈ వ్యవహారంలో భారీగా డబ్బులు చేతులు మారిందని అందులో ఆరోపించారు. దీనిపై ఎల్జీ వివరణ కోరగా అక్రమాలు నిజమేనని ఢిల్లీ చీఫ్ సెక్రెటరీ నివేదిక సమర్పించారు. ఎల్జీ ఆదేశాల మేరకు సీబీఐ ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తు చేపట్టింది. రెండు ఫిర్యాదులను కలిపి సీబీఐ విచారించేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ అంగీకరించారు. బస్సుల కొనుగోలులో అవినీతి జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రభుత్వం ఇంకా స్పందించలేదు.

కేజ్రీవాల్, అవినీతి.. పర్యాయపదాలు: బీజేపీ

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, అవినీతి అనేవి పర్యాయపదాలుగా మారిపోయాయని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా ఆరోపించారు. సీఎం పదవిలో ఇంకా కొనసాగే అర్హత కేజ్రీవాల్‌కు ఎంతమాత్రం లేదని తేల్చిచెప్పారు. భాటియా ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంలో ప్రతి విభాగం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కేజ్రీవాల్ మిత్రులకు లబ్ధి చేకూరేలా కాంట్రాక్టులు, టెండర్లు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. నిన్న ఎక్సైజ్ పాలసీలో, ఇప్పుడు బస్సుల కొనుగోలులో అవినీతి బయటపడిందని చెప్పారు. కేజ్రీవాల్ కరడుగట్టిన నిజాయతీపరుడు కాదు, కరడుగట్టిన అవినీతిపరుడని ప్రజలు భావిస్తున్నారని భాటియా వ్యాఖ్యానించారు. బస్సుల కొనుగోలు విషయంలో 'ఆప్' సర్కారు కేవలం కొన్ని కంపెనీలకు లాభం కలిగేలా టెండర్ నిబంధనలను, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాలను ఉల్లంఘించిందని ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు ఆదేశ్ గుప్తా విమర్శించారు.

విపక్షాలను ఏకం చేయగలిగేది పవార్ ఒక్కరే: ఎన్సీపీ



ముంబై: దేశంలో ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురాగల ఏకైక నాయకుడు శరద్ పవారేనని ఎన్సీపీ పేర్కొంది. ఆదివారం ఢిల్లీలో పార్టీ ఎనిమిదో జాతీయ సదస్సులో నేతలు ప్రఫుల్ పటేల్, పీసీ చాకో ఈ వ్యాఖ్యలు చేశారు. ''పవార్‌ను తెలంగాణ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ సీఎంలు కేసీఆర్, స్టాలిన్, మమతా బెనర్జీ, పలు పార్టీల అధినేతలు కలిస్తున్నారంటే అదే కారణం. విపక్షాలను ఐక్యం చేసే నాయకుడు కావాలని కోరుకుంటున్నారు'' అని పటేల్ అన్నారు. 2024 ఎన్నికల్లో విపక్షాల ప్రధాని అభ్యర్థి పవారేనని ఎన్సీపీ నేత వేద్‌పాల్ అన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పవార్‌ను మరోసారి వర్కింగ్ కమిటీ ఎన్నుకుంది. అయితే విపక్షాలను ఐక్యం చేసే విషయంలో నాయకత్వ బాధ్యత తీసుకోవద్దని పవార్ నిర్ణయించుకున్నారని ఎన్సీపీ పేర్కొంది.

చందమామే దిగి వచ్చిందా!



దుబాయ్: డబ్బుంటే ఆ అంతరిక్షాన్నే ఎంచక్కా కిందకి దింపేసుకోవచ్చేమో కదా! లగ్జరీ లైఫ్‌కు పెట్టింది పేరైన దుబాయ్‌లో పర్యాటకుల్ని ఆకర్షించడానికి చంద్రుడి ఆకృతిలో రిసార్ట్ నిర్మిస్తున్నారు. ఇది రెండేళ్లలో పూర్తవుతుందట. అచ్చు చంద్రుడి ఉపరితలం మాదిరిగా డిజైన్ ఆకర్షణీయంగా ఉంది. 735 అడుగుల ఎత్తైన ఈ మూన్ రిసార్ట్ దుబాయ్‌కి మరో ప్రధాన ఆకర్షణగా మారనుంది. ఇందులో స్పా, వెల్‌నెస్ సెక్షన్, నైట్‌క్లబ్, ఈవెంట్ సెంటర్ ఉంటాయి. వ్యోమగాములకు, అంతరిక్షంలోకి వెళ్లాలనుకునే సాధారణ పర్యాటకులకి శిక్షణ కూడా ఇస్తారట. దీనికి నిర్మాణానికి 500 కోట్ల డాలర్లు అవుతుందట. దీనిపై ఏటా 180 కోట్ల డాలర్ల ఆదాయం వస్తుందని నిర్మాణ కంపెనీ అంచనా. ఈ రిసార్ట్స్‌లో ఏడాదికి కోటి మంది పర్యాటకులు ఎంజాయ్ చేసే వీలుంటుంది.

పాక్‌లో వరద బాధితులను...
అక్కున చేర్చుకున్న ఆలయం



కరాచీ: కనీవిని ఎరగని వరదలతో అతలాకుతలమవుతున్న పాకిస్తాన్‌లో ఓ చిన్న గ్రామంలోని హిందూ దేవాలయం అందిస్తున్న సేవలు అందరి ప్రశంసలూ అందుకుంటున్నాయి. బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని జలాల్ ఖాన్ అనే మారుమూల కుగ్రామంలో ఉన్న బాబా మధో దాస్ మందిర్ వరదలో సర్వం కోల్పోయిన కనీసం 300 మంది ముస్లింలకు ఆశ్రయంతో పాటు భోజనం తదితర సదుపాయాలు కల్పిస్తోంది. చుట్టుపక్కల నదులన్నీ పొంగడంతో ఊరికి బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఆలయం ఎత్తయిన ప్రాంతంలో ఉండటంతో వరద ముంపు నుంచి తప్పించుకుంది. దాంతో గ్రామస్తులంతా ఆలయ ఆవరణలో ఉన్న 100పై చిలుకు గదుల్లో తలదాచుకుంటున్నారు. వారి పశువులు కూడా ఆలయ ప్రాంగణంలో ఆశ్రయం పొందుతున్నట్టు డాన్ వార్తా పత్రిక పేర్కొంది. దేశ విభజనకు ముందు ఇక్కడ సంచరించిన బాబా మధో దాస్‌ను హిందూ ముస్లింలిద్దరూ ఆరాధించేవారట. బలూచిస్తాన్ ప్రావిన్స్ నలుమూలల నుంచీ హిందువులు ఈ ఆలయ సందర్శనకు వస్తారు. ఊళ్లోని హిందూ కుటుంబాలు చాలావరకు ఉపాధి కోసం కరాచీ తదితర చోట్లకు వలస వెళ్లాయి. రెండు కుటుంబాలు మాత్రం గుడి బాగోగులు చూసుకుంటూ ఊళ్లోనే ఉండిపోయాయి. గుళ్లో ఆశ్రయం పొందుతున్న వరద బాధితులకు భోజనాదికాలను ఆ హిందూ కుటుంబాలే సమకూరుస్తున్నాయి. వారి సాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేమంటూ ఊరివాళ్లంతా ముక్త కంఠంతో చెబుతున్నారు. ఇది మత సామరస్యానికి అద్దం పట్టే ఉదంతమని డాన్ కథనం పేర్కొంది.

రష్యాకు ఎదురుదెబ్బ

తూర్పు ఉక్రెయిన్‌లో వెనుకంజ
- ఇజియుం నుంచి సైన్యం వెనక్కు
- భారీగా ఆయుధాలు ఉక్రెయిన్‌పరం
- వారికి తెలిసింది వెన్ను చూపడమే
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎద్దేవా
- యుద్ధానికి నేటితో 200 రోజులు



కీవ్: ఉక్రెయిన్‌తో యుద్ధంతో రష్యాకు తొలిసారి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తూర్పున ఖర్కీవ్ ప్రావిన్స్‌లో ఇజియుం పట్టణంతో పాటు పలుచోట్ల ఉక్రెయిన్ దళాల చేతిలో రష్యా సేనలు శనివారం ఓటమి చవిచూశాయి. ఉక్రెయిన్ సైనికుల కాల్పుల ధాటికి తాళలేక వెనుకంజ వేశాయి. దానికితోడు అన్నివైపుల నుంచీ ఉక్రెయిన్ దళాలు చుట్టుముట్టే ప్రమాదముండటంతో తమ సైన్యాన్ని వెనక్కు రావాల్సిందిగా రష్యా ఆదేశించింది. దాంతో భారీ సంఖ్యలో ఆయుధాలు తదితరాలను అక్కడే వదిలి మరీ రష్యా సేనలు వెనుదిరగాల్సి వచ్చింది. ఫిబ్రవరి 24 నుంచి 200 రోజులుగా సాగుతున్న యుద్ధంలో దీన్ని కీలక మలుపుగా భావిస్తున్నారు. యుద్ధం తొలినాళ్లలో రాజధాని కీవ్‌ను రష్యా భారీ ముట్టడి నుంచి విజయవంతంగా కాపాడుకున్న తర్వాత ఉక్రెయిన్‌కు ఇది అతి పెద్ద విజయం. ఈ పరిణామం పట్ల ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ''రష్యా సేనలు ఇటీవల తమకు బాగా వచ్చిన వెన్నుచూపే విద్యను అద్భుతంగా ప్రదర్శిస్తున్నాయి'' అంటూ ఎద్దేవా చేశారు. అక్కడ రష్యా సేనలకు సరఫరాలను పూర్తిగా అడ్డుకున్నట్టు ఉక్రెయిన్ రక్షణ మంత్రి ఒలెక్సీ రెంజికోవ్ ప్రకటించారు. త్వరలో మరిన్ని విజయాలు తథ్యమన్నారు. ఈ ఎదురుదెబ్బతో తల బొప్పి కట్టిన రష్యా పరువు కాపాడుకునేందుకు పాట్లు పడుతోంది. డొనెట్స్క్ ప్రాంతంలో సైన్యాన్ని బలోపేతం చేయడానికే ఇజియం తదితర చోట్ల నుంచి దళాలను వెనక్కు రప్పించామంటూ రక్షణ శాఖ ప్రకటన చేసింది. కీవ్ నుంచి ఖాళీ చేతులతో వెనుదిరిగినప్పుడు కూడా రష్యా ఇలాంటి ప్రకటనే చేయడం గమనార్హం. ఈ పరిణామంపై రష్యాలో ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణం యుద్ధ ప్రయత్నాలను మరింత తీవ్రతరం చేసి తిరిగి పైచేయి సాధించాలని డిమాండ్ చేస్తున్నారు. పుతిన్ శనివారం మాస్కో పార్కులో ఓ అబ్జర్వేషన్ వీల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధం సజావుగా సాగుతోందని ప్రజలను నమ్మించే ప్రయత్నాల్లో భాగమేనంటున్నారు.

తూర్పుపై సడలిన పట్టు!

డొనెట్స్క్ ప్రాంతాన్ని రష్యా ఆక్రమించడంలో ఇజియుం, పరిసరాల్లో మోహరించిన సేనల పాత్రే కీలకం. అవిప్పుడు అక్కడి నుంచి వెనుదిరగడం డొనెట్స్క్‌పై రష్యా పట్టును కూడా బాగా దెబ్బ తీస్తుందని భావిస్తున్నారు. తాజా పరాభవానికి సైనిక నాయకత్వం తప్పిదాలే కారణమంటూ రష్యా అనుకూల చెచెన్యా నాయకుడు రమజాన్ కదిరోవ్ కూడా దుయ్యబట్టారు. వ్యూహం మార్చుకుని ప్రత్యేక సైనిక చర్య చేపట్టకపోతే పరిస్థితి చేయి దాటుతుందన్నారు. ఉక్రెయిన్‌కు మద్దతును కొనసాగించాలని యూరప్ దేశాలకు అమెరికా విజ్ఞప్తి చేసింది.

అణు విద్యుత్కేంద్రం స్వాధీనం

యుద్ధ తొలినాళ్లలోనే రష్యా ఆక్రమించుకున్న జపోరిజియాలోని కీలక అణు విద్యుత్కేంద్రాన్ని కూడా ఉక్రెయిన్ తిరిగి స్వాధీనం చేసుకుంది. యూరప్‌లోనే అతి పెద్దదైన ఈ కేంద్రాన్ని ఆదివారం దేశ విద్యుత్ గ్రిడ్‌కు సంధానించింది. అనంతరం రేడియేషన్ లీకేజీ ముప్పును నివారించేందుకు అందులో పని చేస్తున్న చివరి రియాక్టర్‌ను కూడా ఇంజనీర్లు విజయవంతంగా నిలిపేశారు. రియాక్టర్లను నిత్యం చల్లగా ఉంచేందుకు ఇకనుంచి ఎమర్జెన్సీ జనరేటర్లను నడపాల్సి ఉంటుంది.

క్లుప్తంగా

జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2022 ఫలితాల్లో నారాయణ రికార్డు

సాక్షి, హైదరాబాద్‌: జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2022 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్‌ ర్యాంకులతో మరోసారి సత్తాచాటారు. ఓపెన్‌ కేటగిరీలో ఆలిండియా ఫస్ట్‌ ర్యాంక్‌ను నారాయణ విద్యార్థి శిశిర్‌ కైవసం చేసుకున్నట్లు ఆ విద్యాసంస్థల మేనేజింగ్‌ డైరెక్టర్స్‌ సింధూరనారాయణ, శరణినారాయణ తెలిపారు. ఆలిండియా ఫస్ట్‌ ర్యాంకు లాంటి అరుదైన రికార్డును నారాయణ రెండవసారి సాధించటం ఎంతో గర్వంగా ఉందన్నారు. అలాగే ఆలిండియా ఓపెన్‌ కేటగిరీలో 1, 2, 4, 8, 10, 11, 12 వంటి టాప్‌ 12 ర్యాంకుల్లో రికార్డు స్థాయిలో 7 టాప్‌ ర్యాంకులతో 60 శాతం ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. అలాగే 100 లోపు 17, 26, 33, 40, 43, 44, 58,59, 61, 74, 77, 79, 81, 82, 86 వంటి ర్యాంకులతో మొత్తం 22 ర్యాంకులు సాధించినట్లు వివరించారు. ఆలిండియా ఓపెన్‌ కేటగిరీలో శిశిర్‌ (హెచ్‌టీ నం: 1033118) 1వ ర్యాంకు, లక్ష్మీసాయిలోహిత్‌రెడ్డి (హెచ్‌టీ నం: 6077384) 2వ ర్యాంకు, సాయిసిద్ధార్థ (హెచ్‌టీ నం: 6092069) 4వ ర్యాంకు, ధీరజ్‌.కె(హెచ్‌టీ నం: 6091299) 8వ ర్యాంకు, జ్ఞానమహేశ్‌ (హెచ్‌టీ నం: 5044295) 10వ ర్యాంకు కైవసం చేసుకున్నారని తెలిపారు.

శ్రీచైతన్య సంచలనం

సాక్షి, హైదరాబాద్‌: జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2022 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలనం సృష్టించిందని ఆ విద్యాసంస్థల అకడమిక్‌ డైరెక్టర్, ఇన్ఫినిటీ లెర్న్‌ ఫౌండర్‌ డైరెక్టర్‌ సుష్మ తెలిపారు. తమ విద్యార్థులు ఆలిండియా 1వ ర్యాంకు(దయ్యాల జాన్‌ జోసెఫ్‌), ఆలిండియా 2వ ర్యాంకు(మెండ హిమ వంశీ), ఆలిండియా 3వ ర్యాంకు(పల్లి జలజాక్షి), ఆలిండియా 5వ ర్యాంకు(కజ్జయం వరుణ్‌ గుప్తా), ఆలిండియా 6వ ర్యాంకు (పి.కార్తికేయ) సాధించినట్లు వెల్లడించారు. ఆలిండియా ఓపెన్‌ కేటగిరీలో టాప్‌ 100లోపు 26 ర్యాంకులు, టాప్‌ 1,000లోపు 123 ర్యాంకులు, ఆల్‌ కేటగిరీల్లో ఆలిండియా 1, 2, 3, 4, 5, 6, 8, 9 టాప్‌ 10 లోపు.. టాప్‌ 100 లోపు 89.. టాప్‌ 1,000 లోపు 214 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్య విద్యార్థులే సాధించారని తెలిపారు. ఘనవిజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు.

గౌతమ్‌ జయభేరి

సాక్షి, హైదరాబాద్‌: జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2022 ఫలితాల్లో కేకేఆర్‌ గౌతమ్‌ స్కూల్‌ పూర్వ విద్యార్థులు జయభేరి మోగించారు. ఓపెన్‌ కేటగిరీలో మొదటి 100లోపు 5 ర్యాంకులు సాధించినట్లు సంస్థ యాజమాన్యం తెలిపింది. పోలిశెట్టి కార్తికేయ ఆలిండియా ఓపెన్‌ కేటగిరీలో 6వ ర్యాంకు, పి.రవికిశోర్‌ 14వ ర్యాంకు, జే.యశ్వంత్‌ 23వ ర్యాంకు, జి.హరిదీప్‌ 63వ ర్యాంకు, డి.జాన్‌ జోసెఫ్‌ 73వ ర్యాంకు సాధించారు. మొదటి 100 లోపు వివిధ కేటగిరీల్లో 1, 1, 6, 6, 14, 16, 22, 23, 27, 28, 34, 34, 35, 36, 43, 53, 63, 63, 70, 73, 92, 92, 93, 100 వంటి ర్యాంకులు సాధించినట్లు పేర్కొంది. విద్యార్థులు, తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించింది.

ఎస్‌ఆర్‌ ప్రభంజనం

హన్మకొండ చౌరస్తా: జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2022 ఫలితాల్లో ఎస్‌ఆర్‌ విద్యా సంస్థల విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారని విద్యా సంస్థల చైర్మన్‌ వరదారెడ్డి తెలిపారు. చౌహాన్‌ శ్రీచరి 4వ ర్యాంకు, రేవక్‌సాయి.పి 13వ ర్యాంకు, జూపాక వరుణ్‌తేజ 39వ ర్యాంకు, హర్షవర్ధన్‌.బి 41వ ర్యాంకు సాధించి ఎస్‌ఆర్‌ కీర్తి ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో నిలబెట్టారని హర్షం వ్యక్తంచేశారు. వీరితోపాటు ఓపెన్‌ కేటగిరీలో జాతీయ స్థాయిలో 4, 13, 39, 41, 57, 58, 87, 152, 276, 302, 310, 316, 459, 495, 576, 627, 677, 723, 754, 846, 925, 971 ర్యాంకులను సాధించారని తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయాలపై సంతోషం వ్యక్తంచేసిన వరదారెడ్డి, మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి.. భవిష్యత్‌లో వారు మరిన్ని అత్యుత్తమైన ర్యాంకులు సాధించేలా తీర్చిదిద్దుతామనే ఆశాభావం వ్యక్తం చేశారు.

సత్తా చాటిన శశి 'వేలివెన్ను' విద్యార్థులు

ఉండ్రాజవరం : జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2022 ఫలితాల్లో శశి వేలివెన్ను విద్యార్థులు వివిధ ఆలిండియా కేటగిరీల్లో అత్యుత్తమ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారని విద్యా సంస్థల చైర్మన్‌ బూరుగుపల్లి రవికుమార్‌ తెలిపారు. జీఎం మన్విత్‌ ప్రభాస్‌ ఆలిండియా 83వ ర్యాంకుతో పాటు 141, 184, 389, 405, 407, 468 ర్యాంకులను తమ విద్యార్థులు సాధించారని చెప్పారు. 500 లోపు 7 ర్యాంకులు, 1000 లోపు 13 ర్యాంకులు, 2000 లోపు 21 ర్యాంకులు, 5000లోపు 45 ర్యాంకులు సాధించారని వివరించారు.

'ఆదిత్య' ప్రతిభ

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2022 ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి దీపక్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఆలిండియా ఓపెన్‌ కేటగిరిలో టీకేపీ స్‌ఎస్‌ అశోక్‌ 254, బి.జ్ఞానసాయి 484, ఎస్‌.దేవిశ్రీప్రసాద్‌ 916, సీహెచ్‌ సాయిరామన్‌ 985 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. వివిధ కేటగిరిలలో 15, 126, 241, 254, 300, 388, 413, 414, 484, 531, 602, 668, 734, 740, 811, 985 ర్యాంకులు సాధించినట్టు పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్‌ ఎన్‌.శేషారెడ్డి, హాస్టల్స్‌ డైరెక్టర్‌ లక్ష్మీరాజ్యం, డైరెక్టర్లు శృతి, సుగుణ, అధ్యాపకులు అభినందించారు.

తెలుగు విద్యార్థుల విజయకేతనం



▶ మొదటి పేజీ తరువాయి

వంగపల్లి సాయి సిద్ధార్థ 4వ ర్యాంకు, పోలిశెట్టి కార్తికేయ 6వ ర్యాంకు, ధీరజ్‌ కురుకుంద 8వ ర్యాంకు, వెచ్చా జ్ఞాన మహేష్‌ 10వ ర్యాంకు సాధించారు. ఇక రిజర్వుడ్‌ కేటగిరీలకు సంబంధించి ఓబీసీ ఎన్‌సీఎల్, జనరల్‌ ఈడబ్ల్యూఎస్, ఎస్సీ కేటగిరీల్లోనూ ఆలిండియా టాప్‌ ర్యాంకుల్లో తెలుగు విద్యార్థులు నిలిచారు. కాగా ఐఐటీ–బాంబే జోన్‌లోని ఆర్కే శిశిర్‌ ఆలిండియా స్థాయిలో ప్రథమ ర్యాంకు దక్కించుకున్నాడు. శిశిర్‌.. అడ్వాన్స్‌డ్‌లో 360 మార్కులకుగానూ 314 మార్కులు సాధించాడు. అమ్మాయిల విభాగంలో ఐఐటీ ఢిల్లీ జోన్‌లో తనిష్క కాబ్రా టాప్‌ ర్యాంకర్‌గా (కామన్‌ ర్యాంకుల్లో 16వ స్థానం) నిలిచింది. ఈమెకు అడ్వాన్స్‌డ్‌లో 277 మార్కులు వచ్చాయి.

26.17 శాతం మందికే అర్హత మార్కులు

జేఈఈ అడ్వాన్స్‌డ్‌ పరీక్షను ఆగస్టు 28న నిర్వహించారు. రెండు పేపర్లలో నిర్వహించిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా 1,55,538 హాజరుకాగా 40,712 (26.17 శాతం) మంది మాత్రమే అర్హత మార్కులు సాధించారు. అబ్బాయిల్లో 1,21,930 మందికిగాను 34,196 (28 శాతం) మంది, అమ్మాయిల్లో 33,608 మందిలో 6,516 (19.38 శాతం) మంది మాత్రమే అర్హత సాధించారు. దివ్యాంగుల్లో 1,392 మందిలో 375 మంది, విదేశీ విద్యార్థుల్లో 280 మందిలో 145 మంది అర్హులుగా నిలిచారు.

నేటి నుంచి జోసా కౌన్సెలింగ్‌

జేఈఈ అడ్వాన్స్‌డ్‌ ఫలితాలు వెలువడడంతో జాయింట్‌ సీట్‌ అలకేషన్‌ అథారిటీ (జోసా) సోమవారం (నేడు) నుంచి ఐఐటీలు, ఎన్‌ఐటీలు, ఐఐఐటీలు, కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే ఇతర జాతీయ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్‌ను ప్రారంభించనుంది. ఇందుకు విద్యార్థులు జోసా వెబ్‌సైట్‌.. జ్టి్టఞట//జ్టిౌట్చ. ఽజీఛి. జీ/ లో రిజిస్ట్రేషన్‌ చేసుకోవాలి. ఇప్పటికే కౌన్సెలింగ్‌ షెడ్యూల్‌ను జోసా ప్రకటించింది. ఈ నెల 23న మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. చివరి రౌండ్‌ సీట్ల కేటాయింపు అక్టోబర్‌ 17తో ముగుస్తుంది. అనంతరం ఎవరైనా సీట్లను ఉపసంహరించుకుంటే మిగిలిన సీట్లకు అక్టోబర్‌ 18, 21 తేదీల్లో ప్రత్యేక రౌండ్‌ నిర్వహించి ఆ సీట్లను భర్తీ చేస్తారు.

మెరిట్, రిజర్వేషన్‌ ప్రాతిపదికన సీట్ల భర్తీ..

ఐఐటీలు, ఎన్‌ఐటీలు, ఐఐఐటీలు, జీఎఫ్టీఐలలో మొత్తం 54,477 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిని జేఈఈలో మెరిట్, రిజరేషన్ల ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు. 23 ఐఐటీల్లో 16,598 సీట్లు, 31 ఎన్‌ఐటీల్లో 23,994 సీట్లు, 26 ఐఐఐటీల్లో 7,126 సీట్లు, 33 జీఎఫ్టీఐల్లో 6,759 సీట్లు ఈసారి భర్తీకి అందుబాటులో ఉన్నాయి. వీటిలోనే అమ్మాయిలకు సూపర్‌ న్యూమరరీ కోటా కూడా అమలు కానుంది. ఐఐటీల్లో 1,567, ఎన్‌ఐటీల్లో 749, ఐఐఐటీల్లో 625, జీఎఫ్టీఐల్లో 30 సీట్లు అమ్మాయిలకు కేటాయిస్తారు.

14న ఏఏటీ పరీక్ష.. 17న ఫలితాలు..

ఆర్కిటెక్చర్‌ కోర్సులకు సంబంధించి ఆర్కిటెక్చర్‌ ఆప్టిట్యూడ్‌ టెస్ట్‌ (ఏఏటీ)కు 11, 12 తేదీల్లో రిజిస్ట్రేషన్‌ చేసుకోవాల్సి ఉంటుంది. సెప్టెంబర్‌ 14న ఏఏటీని నిర్వహించి 17న ఫలితాలను విడుదల చేయనున్నారు.

కామన్‌ ర్యాంకు లిస్టులో టాప్‌ 10 ర్యాంకర్లు వీరే..

1. ఆర్కే శిశిర్‌
2. పోలు లక్ష్మీసాయి లోహిత్‌రెడ్డి
3. దామస్‌ జిజు టీరమ్‌వేలిల్‌
4. వంగపల్లి సాయి సిద్ధార్థ
5. మయాంక్‌ మోత్వానీ
6. పోలిశెట్టి కార్తికేయ
7. ప్రతీక్‌ సాహు
8. ధీరజ్‌ కురుకుంద
9. మహిత్‌ గఢివాలా
10. వెచ్చా జ్ఞాన మహేష్‌



ఆలిండియా ర్యాంకులు సాధించిన తెలుగు విద్యార్థులు

పేరు	ఆలిండియా ర్యాంకు	పేరు	ఆలిండియా ర్యాంకు
పోలు లక్ష్మీసాయి లోహిత్‌రెడ్డి	2		
వంగపల్లి సాయి సిద్ధార్థ	4	జానపతి సాయి చరిత	87
పోలిశెట్టి కార్తికేయ	6	రథంశెట్టి రుషికేశ్‌	95
ధీరజ్‌ కురుకుంద	8	దరిశిపూడి శరణ్య	98
వెచ్చా జ్ఞాన మహేష్‌	10	కొత్తన భవ్యశ్రీ	110
నందన్‌ మంజునాథ్‌ ఇమ్మిడిశెట్టి	12	పులికల్లు యశ్వంత్‌ సాయి	113
పెనికలపాటి రవికిషోర్‌	14	కంభంపాటి గిరీష్‌	119
మెండ హిమవంశీ	22	ఎం.యశ్వంత్‌	125
పల్లి జలజాక్షి	24	నూతక్కి రితిక్‌	126
వెంకటసాయి ముకేష్‌ మిరియాల	33	కొయ్యనా సుహాస్‌	139
నక్కా సాయి దీప్తిక	34	పాతూరి నవనీత్‌ చౌదరి	142
బి.హరేన్‌ సాత్విక్‌	40	త్రిసూల ఉమేష్‌ కార్తికేయ	191
కె.సాయి ఆదిత్య	43	మేడ వెంకట సాయి అభినవ్‌	194
అక్షత్‌రెడ్డి అవనగంటి	44	నడిపిల్లి హర్షవర్ధన్‌	201
ఎ.వర్షిత్‌	61	బత్తుల శశాంక్‌	206
కజ్జయం వరుణ్‌ గుప్తా	62	ఎరపనేని శరత్‌చంద్ర చౌదరి	223
గండు హరిదీప్‌	63	పొత్తూరి విఘ్నేష్‌	230
దయ్యాల జాన్‌ జోసెఫ్‌	73	సద్దా సుచిత్‌రెడ్డి	255
టీఎస్‌ఎస్‌ బృహదీశ్వరరెడ్డి	82	నెమలి వేంకటేశ్వరరెడ్డి	267
పి.సాయికమల్‌	86	అమరపు అనూప్‌	292

ఐఐటీ బాంబేకే ప్రాధాన్యం

ఐఐటీ బాంబేలో కంప్యూటర్‌ సైన్స్‌ చదువుతా..

మాది ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం పెద ఇర్లపాడు. అమ్మానాన్న.. లక్ష్మీకాంతం, పోలు మాల్యాద్రిరెడ్డి ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు. ఇప్పటికే అన్నయ్య సాయి లోకేష్‌రెడ్డి ఐఐటీ బాంబేలో చదువుతున్నాడు. నాకు తాజా జేఈఈ అడ్వాన్స్‌డ్‌ ఫలితాల్లో ఆలిండియా స్థాయిలో రెండో ర్యాంక్‌ వచ్చింది. 360కి 307 మార్కులు వచ్చాయి. తెలంగాణ ఎంసెట్‌లో మొదటి ర్యాంకు సాధించాను. బాంబే ఐఐటీలో చేరాలనే లక్ష్యంతో రోజుకు 15 గంటల పాటు చదివాను.

– పోలు లక్ష్మీసాయి లోహిత్‌ రెడ్డి, ఆలిండియా రెండో ర్యాంకర్‌

నాలుగో ర్యాంక్‌ వచ్చింది.

మాది విజయవాడలోని గుణదల. నాన్న.. వెంకట సుబ్బారావు ఏపీ జెన్‌కోలో ఇంజనీర్‌. అక్క దీపిక సిద్దార్థ వైద్య కళాశాలలో హౌస్‌ సర్జన్‌గా చేస్తోంది. నాకు ఆలిండియా స్థాయిలో నాలుగో ర్యాంక్, ఓబీసీ విభాగంలో మొదటి ర్యాంక్‌ వచ్చింది. ఐఐటీ బాంబేలో కంప్యూటర్‌ సైన్స్‌ చేయడమే లక్ష్యం.

– వంగపల్లి సాయి సిద్ధార్థ, ఆలిండియా నాలుగో ర్యాంకర్‌

బీటెక్‌ చదువుతా..



మాది హైదరాబాద్‌. నాన్న బ్యాంక్‌ మేనేజర్‌. అమ్మ.. గృహిణి. నాకు జేఈఈ మెయిన్‌లో 4వ ర్యాంకు, అడ్వాన్స్‌డ్‌లో 8వ ర్యాంకు లభించాయి. ఐఐటీ బాంబేలో బీటెక్‌ చేయడమే నా లక్ష్యం.

– ధీరజ్‌ కురుకుంద, ఆలిండియా 8వ ర్యాంకర్‌

ర్యాంకర్ల మనోగతం

యూఎస్‌లో ఎంఎస్‌ చదువుతా..



మాది విశాఖపట్నంలోని సీతమ్మధార. నాన్న.. రామారావు కొవ్వొత్తుల వ్యాపారం చేస్తున్నారు. తల్లి.. ఝాన్సీలక్ష్మి గృహిణి. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో పదో ర్యాంకు వచ్చింది. ఈడబ్ల్యూఎస్‌ కేటగిరీలో ఆలిండియా రెండో ర్యాంకు సాధించాను. ఐఐటీ బాంబేలో కంప్యూటర్‌ సైన్స్‌లో చేరతా. యూఎస్‌లో ఎంఎస్‌ చేయడమే నా లక్ష్యం.

– వెచ్చా జ్ఞాన మహేష్, పదో ర్యాంకర్‌

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే..



మాది ప్రకాశం జిల్లా గిద్దలూరు. నాన్న.. సర్వేశ్వరరావు ఆయిల్‌ అండ్‌ గ్యాస్‌ కంపెనీలో ఇంజనీర్‌ కాగా, తల్లి మాధవీలత ప్రభుత్వ ఉపాధ్యాయిని. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 261 మార్కులు వచ్చాయి. దీంతో జాతీయ స్థాయిలో 33వ ర్యాంక్‌ సాధించాను. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సాహంతోనే ఈ ర్యాంకు సాధించగలిగాను.

– సాయి ముకేష్, ఆలిండియా 33వ ర్యాంకర్‌

సాఫ్ట్‌వేర్‌ ఇంజనీర్‌ కావాలన్నదే లక్ష్యం..



మాది నెల్లూరు. నాన్న కిశోర్‌ బట్టల షాపు నిర్వహిస్తున్నారు. అమ్మ వాణి గృహిణి. నాకు ఇంటర్‌లో 985 మార్కులు వచ్చాయి. జేఈఈ మెయిన్‌లో 101వ ర్యాంకు, అడ్వాన్స్‌డ్‌లో 61వ ర్యాంక్‌ సాధించాను. మంచి ఐఐటీలో చదివి సాఫ్ట్‌వేర్‌ ఇంజనీర్‌ కావాలన్నదే నా లక్ష్యం.

– అనుమాలశెట్టి వర్షిత్, ఆలిండియా 61వ ర్యాంకర్‌

పది మందికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తా..



మాది అంబేడ్కర్‌ కోనసీమ జిల్లా అమలాపురం. నాన్న.. వెంకట రమణ ఎల్‌ఐసీ అడ్వైజర్, అమ్మ.. లక్ష్మి గృహిణి. జేఈఈ మెయిన్‌లో 133వ ర్యాంక్, ఈడబ్ల్యూఎస్‌ విభాగంలో 19వ ర్యాంక్‌ వచ్చాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆలిండియా స్థాయిలో 63వ ర్యాంక్, ఈడబ్ల్యూఎస్‌ విభాగంలో 6వ ర్యాంక్‌ సాధించాను. బాంబే ఐఐటీలో చేరతా. పది మందికీ ఉపాధి అవకాశాలు కల్పించేలా సాఫ్ట్‌వేర్‌ కంపెనీ ఏర్పాటు చేస్తా.

– గండు హరిదీప్, ఆలిండియా 63వ ర్యాంకర్‌

సామాజిక సేవే లక్ష్యం..



మాది వైఎస్సార్‌ జిల్లా వేంపల్లె. అమ్మానాన్న సువర్ణలత, తిరుపాల్‌రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయులు. నేను 1వ తరగతి నుంచి 5 వరకు వేంపల్లెలో, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు గుడివాడలో, ఇంటర్‌ హైదరాబాద్‌లో చదివాను. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 82వ ర్యాంకు లభించింది. భవిష్యత్‌లో సాఫ్ట్‌వేర్‌ ఇంజనీర్‌నవుతా. సమాజంలో అందరికీ సేవచేయాలన్నదే నా లక్ష్యం.

– తమటం సాయిసింహ బృహదీశ్వరరెడ్డి, ఆలిండియా 82వ ర్యాంకర్‌

-సాక్షి, నెట్‌వర్క్‌

కేటగిరీల వారీగా జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అర్హత పొందిన వారు..

కేటగిరీ	హాజరైన వారు	అర్హత పొందిన వారు
జనరల్‌	38,180	15,277
ఓబీసీ	56,538	9,341
ఈడబ్ల్యూఎస్‌	24,104	5,032
ఎస్సీ	25,287	7,998
ఎస్టీ	11,429	3,064

'భాష్యం' జయకేతనం

గుంటూరు ఎడ్యుకేషన్‌ : జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2022 ఫలితాల్లో భాష్యం ఐఐటీ–జేఈఈ అకాడమీ విద్యార్థులు అఖిల భారత స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారని భాష్యం విద్యా సంస్థల చైర్మన్‌ భాష్యం రామకృష్ణ తెలిపారు. ఆదివారం గుంటూరు చంద్రమౌళీనగర్‌లోని భాష్యం ప్రధాన కార్యాలయంలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఆర్‌.శ్రీచరణ్‌సింగ్‌ అఖిల భారత స్థాయిలో 3వ ర్యాంకు, ఎం.యశ్వంత్‌కుమార్‌రెడ్డి 13వ ర్యాంకు, డి.కళ్యాణశ్రీరామ్‌ 29వ ర్యాంకు, బి.అభిషేక్‌ ప్రైజీ 41వ ర్యాంకు, ఎస్‌.హరీష్‌ 56వ ర్యాంకు, జి.దేవీసుమంత్‌ 66వ ర్యాంకు, జి.రుషిబాబు 79వ ర్యాంకు, కె.హితేష్‌ 80వ ర్యాంకు వంటి 100లోపు ఎనిమిది అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్టు తెలిపారు. అదే విధంగా 200లోపు 19 ర్యాంకులు, 500లోపు 29, వెయ్యిలోపు 46, రెండువేల లోపు 73, ఐదు వేలలోపు 135 ర్యాంకులు సాధించడంతో పాటు ఐఐటీ సెలక్షన్స్‌లో అఖిల భారత స్థాయిలో ఆల్‌టైం బెస్ట్‌గా నిలిచినట్టు వెల్లడించారు. అద్భుత ఫలితాలకు పక్కా ప్రణాళికతో కూడిన భాష్యం ఐఐటీ ఫౌండేషన్‌ కరిక్యులమే కారణమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను భాష్యం రామకృష్ణ, డైరెక్టర్‌ హనుమంతరావు అభినందించారు.

'తిరుమల' ప్రభంజనం

రాజమహేంద్రవరం రూరల్‌ : జేఈఈ అడ్వాన్స్‌డ్‌ పరీక్షలో తిరుమల ఐఐటీ అండ్‌ మెడికల్‌ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని తిరుమల విద్యా సంస్థల చైర్మన్‌ నున్న తిరుమలరావు తెలిపారు. వివిధ కేటగిరీల్లో జాతీయ స్థాయిలో జి.రాగరూప్‌ 2, ఎన్‌.సందీప్‌ 7, బి.సుచిత 55, ఎస్‌ఎస్‌ శ్రీశివరామకృష్ణ 66, జీఎస్‌ఎల్‌ మహతి 143, డి.సువేద్‌ 156, ఎం.శ్రీసాత్విక 178, జి.డింపుల్‌ 179, ఎంవీ ప్రణీత్‌ 189, ఓఎస్‌ తేజ్‌పాల్‌ 192 ర్యాంకులు సాధించారన్నారు. ఇంకా 223, 305, 326, 353, 353, 372, 388, 401, 467, 476, 492, 532, 552, 612, 619, 633, 673, 676, 693, 719, 745, 758, 768, 784, 791, 827, 854, 857, 898, 960, 984, 985 ర్యాంకులను తమ విద్యార్థులు సాధించినట్టు తెలిపారు. 1000 లోపు 45 మంది, 2000 లోపు 88 మంది, 3000 లోపు 123 మంది, 5000 లోపు 186 మంది ర్యాంకులు సాధించారని, మొత్తం 312 మంది విద్యార్థులు కోచింగ్‌ తీసుకోగా.. 286 మంది ర్యాంకులు సాధించి 91.7 % సక్సెస్‌ రేటు సాధించారని తిరుమలరావు తెలిపారు. 180 మంది విద్యార్థులు ఐఐటీల్లో సీట్లు సంపాదించగలరని ఆయన తెలిపారు.

'విశ్వ భారతి'కి 7 ర్యాంకులు

గుడివాడ టౌన్‌ : జేఈఈ అడ్వాన్స్‌డ్‌- 2022 ఫలితాల్లో తమ పూర్వ విద్యార్థులు ఏడుగురు 100 లోపు ర్యాంకులు సాధించారని విశ్వ భారతి చైర్మన్‌ పొట్లూరి శ్రీమన్నారాయణ ఆదివారం ఒక ప్రటనలో తెలిపారు. ఆల్‌ ఇండియా రెండో ర్యాంకు సాధించిన పి.లక్ష్మీసాయిలోహిత్‌రెడ్డి, 33వ ర్యాంకు సాధించిన ఎంవీఎస్‌ ముఖేష్, 56వ ర్యాంక్‌ సాధించిన ఎస్‌.హరీష్, 69వ ర్యాంక్‌ సాధించిన ఎస్‌.దిలీప్‌కుమార్, 75వ ర్యాంక్‌ సాధించిన కె.ప్రేమ్‌సాగర్, 82వ ర్యాంకు సాధించిన టి.బృహదీశ్వరరెడ్డి, 98వ ర్యాంకు సాధించిన ఆర్‌.విశ్వసాయి హవీష్‌ తమ పూర్వ విద్యార్థులేనని పేర్కొన్నారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

చరిత్రలో నిలిచిపోయేలా హామీల అమలు

- మేనిఫెస్టోలోని 98.44 శాతం హామీలు అమలయ్యాయి
- ఉత్తరాంధ్రపై చంద్రబాబు దండయాత్ర సరికాదు
- స్పీకర్‌ తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం పాతబస్టాండ్‌: మేనిఫెస్టోలోని 98.44 శాతం హామీలను ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్‌ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. టీడీపీ హయాంలో మేనిఫెస్టోను అమలు చేయలేక ఏకంగా పార్టీ వెబ్‌సైట్‌ నుంచి తొలగించారని గుర్తుచేశారు. 17,909 జంటలకు రూ. 68.68 కోట్లు పెళ్లి కానుకలు ఎగ్గొట్టిన మహానీయుడు చంద్రబాబు అని చురకలు అంటించారు. శ్రీకాకుళంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్‌ మాట్లాడుతూ.. వైఎస్సార్‌ కళ్యాణమస్తు, షాదీ తోఫాను అక్టోబర్‌ 1 నుంచి అమలుచేయనున్నట్లు తెలిపారు. 10వ తరగతి పాసైన జంటలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. ఈ పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కులాంతర వివాహాలకు టీడీపీ హయాంలో కంటే రెట్టింపు ఇవ్వడంపై ఆయా వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.

ఉత్తరాంధ్రపై దండయాత్ర చేస్తారా?

అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకృతం చేయడం వల్లే తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి బృహత్తరమైన ఆలోచన చేసి మూడు రాజధానులకు శ్రీకారం చుట్టారన్నారు. విశాఖలో పరిపాలన రాజధాని, కర్నూలులో న్యాయ రాజధాని, అమరావతిలో శాసన రాజధాని ఏర్పాటు చేస్తామంటే చంద్రబాబుకు ఎందుకంత నొప్పి అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రపై బాబు దండయాత్ర చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పేందుకు ప్రజల్ని ఉసిగొల్పడం సబబు కాదన్నారు. చంద్రబాబుకు వత్తాసు పలుకుతూ రామోజీరావు, రాధాకృష్ణ తప్పుడు రాతలు రాయడం మానుకోవాలని హితవు పలికారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడే ఉండిపోవాలని చంద్రబాబు కోరుకుంటున్నారని విమర్శించారు. అమరావతిలో చంద్రబాబు కులానికి చెందిన వారికి వేలాది ఎకరాలు కట్టబెట్టి, సింగపూర్‌ కంపెనీలతో చీకటి ఒప్పందాలు చేసుకుని రియల్‌ ఎస్టేట్‌ వ్యాపారం చేసుకున్నారని, తమ వారు ఎక్కడ నష్టపోతారోనని 3 రాజధానులను వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు.

అంపశయ్యపై టీడీపీ

రాష్ట్రంలో టీడీపీ వెంటిలేటర్‌పై ఉందని ఎన్ని ఆక్సిజన్‌ సిలిండర్లు పెట్టి బతికించాలని తాపత్రయపడినా బతికే పరిస్థితి లేదన్నారు. 2019 ఎన్నికల సమయంలో మార్చి నెలలోనే చంద్రబాబు రూ.42 వేల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. ధాన్యం కొనుగోలు, విత్తనాల సేకరణ, రైతుల నష్ట పరిహారం డబ్బులను ఎగవేసిన చరిత్ర ఆయనదన్నారు. వాస్తవాలను తెలుసుకోకపోతే చంద్రబాబుకు మరింత అధోగతి తప్పదన్నారు.

అమరావతి పేరిట అలజడికి చంద్రబాబు కుట్ర

- ఏ ముఖంతో చంద్రబాబు విశాఖలో అడుగు పెడతారు
- రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి సీఎం కృషి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



మహారాణిపేట(విశాఖ దక్షిణ): అమరావతి యాత్ర పేరుతో చంద్రబాబు రాష్ట్రంలో అలజడి సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని విమర్శించారు. ఆదివారం విశాఖలోని కేజీహెచ్‌లో పలు విభాగాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని, అందులో భాగంగా మూడు రాజధానులను తీసుకొచ్చారన్నారు. రాష్ట్రాభివృద్ధిని అడుగు అడుగునా చంద్రబాబు అడ్డుకుంటున్నారని విమర్శించారు. విశాఖ రాజధానికి చంద్రబాబు తొలి నుంచి అడ్డుపుల్ల వేస్తున్నారని, దీనికి దుష్ట చతుష్టయంతో జత కలిసి తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్‌ ఎన్ని యాత్రలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, జగన్‌మోహన్‌రెడ్డి వైపే ప్రజలు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల అభివృద్ధికి సీఎం కష్టపడి పనిచేస్తున్నారని, చంద్రబాబు అండ్‌–కో అమరావతి మీద ప్రేమ కురిపిస్తూ.. ఇతర ప్రాంతాలపై విషం చిమ్ముతున్నారని చెప్పారు. రాజధాని పేరుతో చేస్తున్న పాదయాత్ర వెనుక చంద్రబాబు ఉన్నారన్నారు. తానిప్పుడు పాదయాత్ర చేయలేనని, తన కొడుకు లోకేశ్‌ చేసినా ఉపయోగం ఉండదని చంద్రబాబుకు తెలుసునని.. అందుకే కుట్రకు తెరతీశారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య వస్తే దానికి చంద్రబాబుదే బాధ్యత అన్నారు. అమరావతి పేరుతో గ్రాఫిక్స్‌ చూపించి, ఇక్కడ రైతులను పచ్చి దగా చేసి, వారి పొలాలు తీసుకుని 5 ఏళ్లు ఏ ఒక్క పని చేయకుండా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి చంద్రబాబు ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. గతంలో పాదయాత్ర పేరిట తిరుపతికి వెళ్లి అక్కడ ప్రజల నుంచి నిధులు వసూలు చేశారని, ఇప్పుడు ఉత్తరాంధ్ర పాదయాత్ర అని మళ్లీ టీడీపీ నాయకులు వసూళ్లకు పాల్పడే అవకాశం ఉందని అన్నారు. రైతులను రోడ్ల మీద తిప్పుతూ, లబ్ధిపొందేందుకు చంద్రబాబు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని, చంద్రబాబు ఉచ్చులో రైతులు పడవద్దని సూచించారు.

ఉత్తరాంధ్ర ప్రజలంటే గౌరవం లేదా?

విశాఖకు పరిపాలన రాజధాని వద్దన్న చంద్రబాబు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఉత్తరాంధ్రలో అడుగుపెడతారని మంత్రి రజిని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంటును గౌరవించడం లేదని, అందువల్ల ఇక్కడ పాదయాత్ర చేసే అధికారం చంద్రబాబుకు లేదన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు ముక్తకంఠంతో విశాఖను పరిపాలన రాజధాని చేయాలని కోరుకుంటున్నారని, దానికి అనుగుణంగా సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని, సీఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయని, ఇంకా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. పాదయాత్ర పేరుతో ప్రాంతాల వారీగా రాష్ట్ర ప్రజల మధ్య చిచ్చుపెట్టే అవకాశం ఉందని మంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలు ఏమైనా పర్వాలేదని, అమరావతి మాత్రం అభివృద్ధి చెందితే చాలని చంద్రబాబు భావిస్తున్నట్టుగా ఉందన్నారు. రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు చంద్రబాబుతో చేతులు కలిపి ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌ కుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

'జేఈఈ అడ్వాన్స్‌'లో ఎస్సీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

- అర్హత సాధించిన 37 మంది
- 30 మందికి ఐఐటీల్లో సీట్లు వస్తాయి
- మంత్రి మేరుగు నాగార్జున వెల్లడి



సాక్షి, అమరావతి : జేఈఈ అడ్వాన్స్‌ పరీక్షలో ఎస్సీ గురుకులాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి, 37 మంది అర్హత సాధించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారిలో 30 మందికి ఐఐటీల్లో సీట్లు వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని చిన్న టేకూరు, ఈద్పుగల్లు, అడవి తక్కెళ్లపాడులో ఉన్న మూడు జేఈఈ శిక్షణ కేంద్రాల నుంచి 72 మంది విద్యార్థులు అడ్వాన్స్‌ పరీక్షలు రాశారని తెలిపారు. చిన్నటేకూరు కేంద్రం నుంచి హాజరైన 15 మందికి, అడవి తక్కెళ్లపాడు కేంద్రం నుంచి 10 మందికి, ఈద్పుగల్లు కేంద్రం నుంచి ఐదుగురు విద్యార్థులకు ఐఐటీల్లో సీట్లు వచ్చే అవకాశం ఉందని వివరించారు. అర్హత సాధించిన మిగిలిన విద్యార్థులకు కూడా ఎన్‌ఐటీతోపాటు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో సీట్లు వస్తాయని తెలిపారు. జేఈఈ అడ్వాన్స్‌ పరీక్షలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారికి సహకరించిన అధ్యాపకులు, అధికారులకు మంత్రి నాగార్జున అభినందనలు తెలిపారు.

అంగన్‌-2022 అంతర్జాతీయ సదస్సుకు ఏపీ


- ఆహ్వానించిన బీఈఈ డైరెక్టర్‌ జనరల్‌ అభయ్‌ బాక్రే
- రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్‌తో బీఈఈ ఆన్‌లైన్‌ సదస్సు

సాక్షి, అమరావతి: భవన నిర్మాణ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంధన సామర్థ్య చర్యలకు మరో గుర్తింపు దక్కింది. భవనాల్లో ఇంధన వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్య రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న ఆగమెంటింగ్‌ నేచర్‌ బై గ్రీన్‌ ఎఫర్డబుల్‌ న్యూ హెబీటాట్‌ (అంగన్‌)–2022 అంతర్జాతీయ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం లభించింది. బ్యూరో ఆఫ్‌ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) ఆధ్వర్యంలో ఢిల్లీలో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు జరగనున్న ఈ సదస్సులో పాల్గొనాలని బీఈఈ డైరెక్టర్‌ జనరల్‌ అభయ్‌ బాక్రే ఏపీని ఆహ్వానించారు. అంగన్‌ అంతర్జాతీయ సదస్సు నేపథ్యంలో రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్‌ (ఏపీఎస్‌ఈసీఎం)తో బీఈఈ ఆదివారం ఆన్‌లైన్‌ సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా అభయ్‌ బాక్రే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వం 2020లోనే ఎనర్జీ కన్సర్వేషన్‌ బిల్డింగ్‌ కోడ్‌ (ఈసీబీసీ) జీవోను విడుదల చేసి ఇంధన సామర్థ్య కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తోందని ప్రశంసించారు. ఈ రంగంలో రాష్ట్రం తీసుకున్న చర్యలను గురించి వివరించేందుకు ఇంధన శాఖ అధికారులను అంగన్‌ అంతర్జాతీయ సదస్సుకు పంపాలని కోరారు. బీఈఈ డైరెక్టర్‌ సౌరభ్‌ దిద్ది మాట్లాడుతూ దేశంలో అమలు చేయాల్సిన ఇంధన సామర్థ్య కార్యక్రమాలు, పర్యావరణహిత గృహనిర్మాణంపై దేశ, విదేశాల నుంచి వచ్చే 500 మంది నిపుణులు ఈ సదస్సులో చర్చిస్తారని చెప్పారు.

భవనాల్లో 900 మిలియన్‌ యూనిట్ల ఆదా!

ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ మాట్లాడుతూ రాష్ట్రంలో వాణిజ్య భవనాల్లో విద్యుత్‌ డిమాండ్‌ దాదాపు మూడువేల మిలియన్‌ యూనిట్లు ఉండగా ఇంధన సామర్థ్యం ద్వారా అందులో 30 శాతం.. అంటే 900 మిలియన్‌ యూనిట్ల విద్యుత్‌ను ఆదాచేసే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో వాణిజ్య భవనాల్లో ఇప్పటికే ఈసీబీసీ కోడ్‌ అమలు చేస్తుండగా, నివాస భవనాల కోసం ఎకో–నివాస్‌ సంహిత (ఈఎన్‌ఎస్‌) కోడ్‌ను అమల్లోకి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించడం, పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహించడం వంటివాటిపై సీఎం వైఎస్‌ జగన్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేకదృష్టి పెట్టారని పేర్కొన్నారు. ఇంధన సామర్థ్య చర్యల అమలు ద్వారా భవనాలు, పరిశ్రమల్లో విద్యుత్‌పై చేసే వ్యయం భారీగా తగ్గనుందన్నారు. విద్యుత్‌ డిమాండ్‌ తగ్గడంతో డిస్కంలకు విద్యుత్‌ పంపిణీ నష్టాలు, రవాణా రంగంలో నిర్వహణ వ్యయం తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వాలు ఇంధనంపై చేసే వ్యయం కూడా తగ్గించవచ్చని పేర్కొన్నారు. బీఈఈ ఆహ్వానం మేరకు న్యూఢిల్లీలో జరిగే అంతర్జాతీయ సదస్సులో ఏపీఎస్‌ఈసీఎం సీఈవో పాల్గొంటారని, ఈఎన్‌ఎస్‌పై అవగాహన కల్పించేందుకు బీఈఈ, ఇండో–స్విస్‌ బీప్‌ సహకారంతో తిరుపతి, వైజాగ్, విజయవాడల్లో సెమినార్లు నిర్వహించిన అనుభవం ఏపీఎస్‌ఈసీఎంకు ఉందన్నారు.

సాక్షి ఫ్యామిలీ
శ్రీకాకుళం
సోమవారం ■ 12-9-2022







కృష్ణంరాజసం

ఆరడుగుల ఆజానుబాహుడు..
వెండితెరపై 'రెబల్ స్టార్'.
బొబ్బిలి బ్రహ్మన్న, కటకటాల రుద్రయ్య, తాండ్ర పాపారాయుడు, భక్త కన్నప్ప...
సాంఘికం, పౌరాణికం... ఇలా దాదాపు అన్ని జానర్లు టచ్ చేసిన పరిపూర్ణ నటుడు.
'ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే గుణం. 'ఒక కారు కొంటాం.. ఇంకోటి కొంటాం.. కానీ ఆ కారు దిగి కాలు భూమి మీదే పెట్టాలి కదా.. కాళ్లతోనే నడవాలి కదా'.. రెబల్ స్టార్ చెప్పిన జీవిత సత్యం ఇది.
అందుకే ఆయన నిరాడంబరమైన మనిషి.
'ఈ చేత్తో చేసిన దానం ఆ చేతికి తెలియకూడదు' అనేది ఆయన సిద్ధాంతం. ఎన్నో సహాయ కార్యక్రమాలు చేశారు.
భర్తగా, తండ్రిగా, పెదనాన్నగా.. ఇంటిల్లిపాదినీ బాగా చూసుకున్నారు.
పేరుకి తగ్గట్టే రాజులా బతికారు.
అందుకే ఆయన పరిపూర్ణమైన మనిషి కూడా...
ఆదివారం తెల్లవారుజాము 'రెబల్ స్టార్ కృష్ణంరాజు' ఇక లేరని ఓ చేదు వార్తని మోసుకొచ్చింది.
82 ఏళ్ల క్రితం ఓ మంచి మనిషి ఈ భూమ్మీదకు వచ్చాడు.
రాజసంగా బతికాడు..
రాజసంగా వెళ్లిపోయాడు.
ఒక శకం ముగిసింది..

నివాళి: కృష్ణంరాజు (1940- 2022)

ప్రముఖ నటులు, నిర్మాత, మాజీ కేంద్ర మంత్రి రెబల్ స్టార్ కృష్ణంరాజు (82) కన్ను మూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున 3:25 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని మొగల్తూరులో ఉప్పలపాటి వీరవెంకట సత్యనారాయణరాజు, లక్ష్మీదేవి దంపతులకు 1940 జనవరి 20న కృష్ణంరాజు జన్మించారు. ఆయన అసలు పేరు శ్రీ ఉప్పలపాటి చినవెంకట కృష్ణంరాజు. అయితే ఆ పేరు పెద్దగా ఉందని శ్రీ, చినవెంకట పేర్లను తీసేసి, ఉప్పలపాటి కృష్ణంరాజు అని పెట్టుకున్నారు. మొగల్తూరులోని బోర్డింగ్, హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి వరకూ చదువుకున్నారు కృష్ణంరాజు. ఆ తర్వాత నర్సాపూర్ టైలర్ హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి ప్రవేశం కోసం వెళితే.. ఆ స్టాండర్డ్ సరిపోదని మళ్లీ ఎనిమిదో తరగతిలో చేరాలంటే, అదే స్కూల్‌లో ఎనిమిది, తొమ్మిది, ఎస్ఎస్ఎల్‌సి (పది) తరగతులు పూర్తి చేశారు. కాగా టైఫాయిడ్ జ్వరం కారణంగా ఎస్ఎస్ఎల్‌సి తప్పిన ఆయన రెండోసారి పాసయ్యారు. బీకాం మూడో సంవత్సరం చదువుతూ మధ్యలోనే మానేశారు.

జర్నలిస్టుగా...

ధనిక కుటుంబంలో పుట్టిన కృష్ణంరాజు పాఠశాలకు గుర్రపు బండిలో, కళాశాలకు బీఎస్ఏ మోడల్ మోటార్ బైక్, వోక్స్‌వాలిస్ అనే కారులో వెళ్లి వచ్చేవారు. కారులో కళాశాలకు వెళుతుంటే ఆయన్ను యంగ్ లెక్చరర్ అనుకునేవారు. కళాశాలలో జరిగిన ఎన్నికలప్పుడు లెక్చరర్ కాదు స్టూడెంట్ అని అందరికీ తెలిసిందట. డిగ్రీ డిస్‌కంటిన్యూ చేశాక కొంతకాలంపాటు 'ఆంధ్ర రత్న' అనే దినపత్రికలో జర్నలిస్టుగా చేశారు.

హైదరాబాద్‌లో రాయల్ స్టూడియో

చిన్నప్పటి నుంచి కృష్ణంరాజుకి ఫొటోగ్రఫీ అంటే ఇష్టం. 14 ఏళ్ల వయసు నుంచే మార్కెట్‌లోకి వచ్చిన ప్రతి కెమెరా కొని ఫొటోగ్రఫీలో ప్రయోగాలు చేశారు. ఆ అనుభవంతో హైదరాబాద్ అబిడ్స్‌లో 'రాయల్ స్టూడియో'ను ప్రారంభించారు. చూడటానికి హీరోలా ఉన్నావని సీహెచ్‌వీపీ మూర్తిరాజు (బంధువు), స్నేహితులు కృష్ణంరాజుకి చెబితే నవ్వి ఊరుకునేవారట.. అంతే కానీ, సినిమాలు చేయాలనే ఆలోచన ఉండేది కాదట.

'చిలకా గోరింకా'తో సినిమా ఎంట్రీ

'అక్కా చెల్లెలు' సినిమా తీసిన పద్మనాభరావు ఓ రోజు కృష్ణంరాజుని చూసి 'సినిమాల్లో నటిస్తావా?' అని అడగడం, అటు మూర్తిరాజు, ఇటు స్నేహితులు ప్రయత్నించి చూడమనడంతో పద్మనాభరావుతో కలిసి హైదరాబాద్ నుంచి మద్రాస్ (చెన్నై) వెళ్లారు కృష్ణంరాజు. అయితే ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆ సినిమా పట్టాలెక్కక పోవడంతో హైదరాబాద్‌కి తిరిగొచ్చేశారు. ఆ తర్వాత ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలోని 'తేనె మనసులు' సినిమా ఆడిషన్స్‌కి వెళ్లారు. ఆ ఆడిషన్స్‌కి కృష్ణ, జయలలిత, సంధ్యారాణి, హేమమాలిని కూడా హాజరయ్యారు. అయితే కృష్ణంరాజు, జయలలిత, హేమమాలినిలను రిజెక్ట్ చేశారట. ప్రత్యగాత్మ దర్శకత్వంలో చేసిన 'చిలకా గోరింకా' (1966) చిత్రంతో హీరోగా పరిచయం అయ్యారు కృష్ణంరాజు.

రెబల్ స్టార్‌గా...

ఐదున్నర దశాబ్దాల కెరీర్‌లో 'బుద్ధిమంతుడు, మనుషులు మారాలి, పెళ్లి కూతురు, మహ్మద్ బిన్ తుగ్లక్, హంతకులు దేవాంతకులు, తల్లీకొడుకులు, రారాజు, త్రిశూలం, రంగూన్ రౌడీ, మన ఊరి పాండవులు, కటకటాల రుద్రయ్య, సతీ సావిత్రి, పల్నాటి పౌరుషం, తాతా మనవడు, టూ టౌన్ రౌడీ, జీవన తరంగాలు' ఇలా... దాదాపు 185 సినిమాల్లో నటించారు. 'తాండ్ర పాపారాయుడు, భక్త కన్నప్ప, బొబ్బిలి బ్రహ్మన్న, కృష్ణవేణి, అమరదీపం' వంటి సినిమాలు కృష్ణంరాజుకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి. సాంఘిక, పౌరాణిక సినిమాల్లో చేసిన పాత్రలే ప్రేక్షకుల మనసుల్లో రెబల్‌స్టార్‌గా పేరు తీసుకొచ్చాయి.



స్టయిలిష్ విలన్‌గా..

హీరోగా చేస్తున్నప్పుడు 'నేనంటే నేనే' (తమిళ 'నాన్'కి రీమేక్) చిత్రంలో విలన్‌గా చేయమని నిర్మాత డూండీ (అప్పటికి పేరున్న నిర్మాత) అడిగారు. అయితే విలన్‌గా చేయడం ఇష్టంలేక 'సారీ' అనేశారు కృష్ణంరాజు. ఆ విషయం తెలిసి,' అంత పెద్ద నిర్మాత అడిగితే కాదంటావా? ఈరోజు పెద్ద హీరోలుగా రాణిస్తున్న శివాజీ గణేశన్‌వంటి వారు ఒకప్పుడు విలన్‌గా చేసినవారే' అని దర్శకుడు ప్రత్యగాత్మ అన్నారు. 'అయితే ఒక కండీషన్.. అందులో మనోహర్ కొంచెం ఓవర్ యాక్షన్ చేశారు.. నేను నా పద్ధతిలో చేస్తా' అని కృష్ణంరాజు అన్నారు. పెద్ద నిర్మాత అయిన నాకే కండీషనా? అన్నప్పటికీ డూండీ ఒప్పుకున్నారు. చిత్రదర్శకుడు రామచంద్రరావు మాత్రం షూటింగ్ లొకేషన్‌లో మనోహర్ స్టయిల్‌లో చేయమన్నారు. అయితే డూండీ మాత్రం కృష్ణంరాజుని తనదైన శైలిలో నటించమన్నారు.. కొత్తగా చేశారు. ఆ పాత్రకు మంచి ప్రశంసలు దక్కాయి. 'మరో ఆర్. నాగేశ్వరరావు (ప్రముఖ విలన్ నాగేశ్వరరావు అప్పటికి మరణించారు) ఇండస్ట్రీకి వచ్చాడు' అనే పేరు వచ్చింది. ఆ తర్వాత విలన్ పాత్రలు వచ్చినప్పటికీ అప్పుడు నడుస్తున్న ట్రెండ్ ప్రకారం గళ్ల లుంగీ, చారల బనియన్, క్రూరమైన చూపులు.. కృష్ణంరాజు ఇలా రొటీన్‌గా కనిపించదలచుకోలేదు. స్టైలిష్ విలన్‌గా చేయాలనుకున్నారు. ఆ విధంగా ట్రెండ్ సెట్టింగ్ విలన్ అనిపించుకున్నారు. అలాగే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా ఓ స్థాయి ఉన్న పాత్రలే చేశారాయన. 'బావా బావమరిది, జైలర్‌గారి అబ్బాయి, గ్యాంగ్ మాస్టర్, పల్నాటి పౌరుషం, నాయుడుగారి కుటుంబం, మా నాన్నకి పెళ్లి' తదితర చిత్రాల్లో మంచి పాత్రలు చేశారాయన.

అవార్డులు.. రివార్డులు


కె. రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన 'అమరదీపం (1977)', 'బొబ్బిలి బ్రహ్మన్న' (1984) చిత్రాలకు గానూ ప్రభుత్వం నుంచి రెండు నంది అవార్డులు అందుకున్నారు కృష్ణంరాజు. 'అమరదీపం', 'మన ఊరి పాండవులు' (1978) సినిమాల్లోని నటనకుగానూ రాష్ట్రపతి పురస్కారాలు వరించాయి. 1994లో శరత్ దర్శకత్వంలో వచ్చిన 'జైలర్‌గారి అబ్బాయి' చిత్రంలో ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నంది అవార్డు అందుకున్నారాయన. అదే విధంగా 2014లో 'రఘుపతి వెంకయ్య' అవార్డు అందుకున్నారు కృష్ణంరాజు. వీటితోపాటు పలు ప్రైవేట్ సంస్థల నుంచి ఎన్నో అవార్డులు అందుకున్నారాయన.

కేంద్రమంత్రిగా...

1991లో కాంగ్రెస్ పార్టీలో చేరి, అదే ఏడాది నర్సాపురం నుంచి లోక్‌సభకు పోటీచేసి ఓడిపోయారు కృష్ణంరాజు. ఆ తర్వాత బీజేపీలో చేరి, 1999లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో నర్సాపురం నుంచి ఎంపీగా విజయం సాధించి, కేంద్రమంత్రిగా చేశారు. ఆ తర్వాత చిరంజీవి స్థాపించిన 'ప్రజారాజ్యం' పార్టీలో చేరారు కృష్ణంరాజు. అనంతరం బీజేపీలోనే కొనసాగారు.

సినీ పరిశ్రమలో 'మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' (మా)కి సేవలందించారు. అలాగే 'క్రమశిక్షణా సంఘం (మా)'కి అధ్యక్షుడిగా ఉన్నారు. కాగా ప్రభాస్ హీరోగా నటించిన 'రాధే శ్యామ్' కృష్ణంరాజుకి ఆఖరి సినిమా. చిత్రసీమ ఓ మంచి నటుడిని కోల్పోయింది. ఆతిథ్యం ఇచ్చే విషయంలో రారాజు అనిపించుకున్న ఓ మంచి మనిషి దూరం అయ్యారు.

కృష్ణంరాజు అంత్యక్రియలు చేవెళ్లలోని మొయినాబాద్‌లో గల కనకమామిడి ఫామ్ హౌస్‌లో ఈరోజు మధ్యాహ్నం అధికారిక లాంఛనాలతో జరుగుతాయని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.



'రాధేశ్యామ్' లొకేషన్‌లో ప్రభాస్‌తో...

పరిశ్రమ నుంచి వెళ్లిపోవాలనుకున్నారు కానీ...!

కథానాయకుడిగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా తెలుగు చలన చిత్ర పరిశ్రమలో కృష్ణంరాజుది సుదీర్ఘమైన సక్సెస్‌ఫుల్ కెరీర్. అయితే ఇంత ప్రతిభావంతుడైన కృష్ణంరాజు ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడానికి ముఖ్యకారణం ప్రముఖ ప్రొడ్యూసర్, యాక్టర్, డైరెక్టర్ ఎల్వీ ప్రసాద్. వెండితెరపై కృష్ణంరాజు తొలి సినిమా 'చిలకా గోరింకా'. ఈ సినిమాకు బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో నంది అవార్డు వచ్చింది కానీ కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. దీంతో కాస్త దిగాలు పడ్డారు కృష్ణంరాజు. ఆ తర్వాత కృష్ణ హీరోగా నటించిన 'నేనంటే నేనే' చిత్రంలో కాస్త ప్రతినాయకుడి ఛాయలు ఉండే రోల్‌లో నటించే అవకాశం వచ్చింది కృష్ణంరాజుకు. దీంతో మరింత కలత చెందిన ఆయన సినీ పరిశ్రమకు వీడ్కోలు చెబుదాం అనుకున్నారట. కానీ పాత్ర ఏదైనా ప్రేక్షకులకు దగ్గర కావడం ముఖ్యమని, ఈ విషయంపై దృష్టి పెట్టమని కృష్ణంరాజుకు ఎల్వీ ప్రసాద్ హితబోధ చేశారు. దీంతో ఆలోచనలో పడ్డ కృష్ణంరాజు నూతనోత్సాహంతో మళ్లీ యాక్టర్‌గా మేకప్ వేసుకున్నారు. 'నేనంటే నేనే'లో కృష్ణంరాజు పోషించిన ఆనంద్ పాత్రకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు దక్కాయి. దీంతో నటుడిగా తిరుగులేని సక్సెస్‌ఫుల్ ప్రయాణాన్ని కొనసాగించారు కృష్ణంరాజు.



భార్య శ్యామల, కుమార్తెలు సాయి ప్రసీద, ప్రకీర్తి, ప్రదీప్తిలతో...

సీతాదేవితో వివాహం

1969లో కోట సంస్థానాధీశుల వంశస్థులు రాజా కలిదిండి దేవి ప్రసాద వరాహ వెంకట సూర్యనారాయణ కుమార లక్ష్మీ కాంత రాజ బహద్దూర్ (గాంధీబాబు), సరస్వతీ దేవిల కుమార్తె సీతాదేవిని వివాహమాడారు కృష్ణంరాజు. 1995లో సీతాదేవి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, 1996లో తూర్పుగోదావరి జిల్లా తునికి చెందిన శ్యామలాదేవిని రెండో వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు కుమార్తెలు.




సీతాదేవి

తీరని ఆశలు

కృష్ణంరాజు టైటిల్ రోల్‌లో బాపు దర్శకత్వంలో వచ్చిన 'భక్త కన్నప్ప' చిత్రానికి అమితమైన ప్రేక్షకాదరణ లభించింది. ఈ సినిమాను ప్రభాస్‌తో రీమేక్ చేయాలని కృష్ణంరాజు ఆశపడ్డారు.. కానీ కుదర్లేదు. అలాగే ప్రభాస్ హీరోగా నటించిన 'ఛత్రపతి' (2005) సినిమాలోని ఓ పవర్‌ఫుల్ డైలాగ్‌లో 'ఒక్క అడుగు' అనే పదం ఉంటుంది. దీన్నే టైటిల్‌గా పెట్టి, ఓ మల్టీస్టారర్ సినిమాను తన దర్శకత్వంలోనే చేయాలనుకున్నారు కృష్ణంరాజు. అయితే ఇది కూడా కార్యరూపం దాల్చలేదు. అలాగే 'విశాల నేత్రాలు, జీవన తరంగాలు' నవలలంటే ఆయనకు ఇష్టం. వీటి ఆధారంగా సినిమాలు తీయాలనుకున్నారు. అదీ నెరవేరలేదు. ఇక ప్రభాస్ పెళ్లి చూడాలని కృష్ణంరాజు ఎంతగానో ఆశపడ్డారు. కానీ ప్రభాస్‌కు ఉన్న వరుస సినిమాల కమిట్‌మెంట్స్ కారణంగా వివాహం వాయిదా పడుతూ వస్తోంది. అలాగే తన ముగ్గురు కుమార్తెలు సాయి ప్రసీద, సాయి ప్రకీర్తి, సాయి ప్రదీప్తిల వివాహాల విషయంలోనూ కృష్ణంరాజుకి ఆశ ఉండటం సహజం. మరోవైపు ఎంపీ అయిన కృష్ణంరాజుకు గవర్నర్ హోదాలో బాధ్యతలు నిర్వర్తించాలని ఉండేదట. ఓ దశలో కృష్ణంరాజుకు తమిళనాడు గవర్నర్ పదవి అంటూ వార్తలు వినిపించాయి. కానీ ఇది కూడా కార్యరూపం దాల్చలేదు.

యంగ్ రెబల్ స్టార్‌తో మూడు చిత్రాలు

కృష్ణంరాజు-ప్రభాస్ కాంబినేషన్‌లో మూడు సినిమాలు వచ్చాయి. పెద్ద నాన్న కృష్ణంరాజుతో కలిసి ప్రభాస్ స్క్రీన్ షేర్ చేసుకున్న తొలి సినిమా 'బిల్లా' (2009). ఈ సినిమా వచ్చిన మూడేళ్లకు 'రెబల్' (2012) సినిమాలో కలిసి నటించారు కృష్ణంరాజు, ప్రభాస్. 'రెబల్' తర్వాత మరోసారి కృష్ణంరాజు, ప్రభాస్ కలిసి నటించడానికి పదేళ్లు పట్టింది. ప్రభాస్ హీరోగా నటించిన 'రాధేశ్యామ్' (2022)లో పరమహంస అనే కీ రోల్ చేశారు కృష్ణంరాజు. ఇది ఆయనకు చివరి సినిమా.



'రాధేశ్యామ్'లో...

రాజుకి ఆకలి బాధ

పుట్టినప్పటినుంచి ఆకలి బాధ తెలియకుండా పెరిగిన కృష్ణంరాజు ఓ సందర్భంలో రెండు రోజులు పస్తులు ఉన్నారు. నటనలో సంతృప్తి పొందేవరకూ ట్రైనింగ్ తీసుకునే సమయంలోవచ్చిన ప్రతి సినిమానీ వదులుకున్నారాయన. అప్పటికి ఇంటి నుంచి కృష్ణంరాజు తండ్రి డబ్బులు పంపించేవారు. అయితే తన దగ్గర డబ్బులయిపోయాయని తండ్రికి ఉత్తరం రాయడానికి బద్ధకించి కృష్ణంరాజు రాయలేదు. దాంతో రెండు రోజులు పస్తులు ఉన్నారు. పోనీ ఎవరినైనా అడుగుదామంటే ఆత్మాభిమానం.. మొహమాటం. ఆ సమయంలో వచ్చిన శివకుమార్ రెడ్డి (పొలిటీషియన్ బెజవాడ గోపాల్‌రెడ్డి బావ) అనే ఫ్రెండ్ నీరసంగా ఉన్న కృష్ణంరాజుని చూసి, విషయం అడిగి తెలుసుకున్నారు. 'మాకయితే డబ్బులిస్తావు కానీ నీక్కావాలంటే అడగవా' అంటూ చివాట్లు పెట్టి, బలవంతంగా హోటల్‌కి తీసుకెళ్లి బిర్యానీ తినిపించారు. అయితే కృష్ణంరాజు తండ్రికి ఈ విషయం తెలిసి, బాధపడి అప్పట్నుంచి నెలకు 1200 రూపాయలు పంపించడం మొదలుపెట్టారు. అప్పట్లో 1200 అంటే పెద్ద మొత్తం కింద లెక్క.

మరణం గురించి కృష్ణంరాజు చెప్పిన విషయం

జీవించి ఉన్నప్పుడే చావు గురించిన ఆలోచన అంటే చాలామంది భయపడతారు. కానీ కృష్ణంరాజు భయపడలేదు. పైగా తాను ఎలా చనిపోవాలనుకుంటున్నారో ఓ సందర్భంలో ఆయనే చెప్పారు. 'పచ్చని చెట్టు నీడలో కూర్చొని.. జీవితంలో నేను ఎవరికీ అన్యాయం చేయలేదనే భావనతో గుండెల మీద చేతులు వేసుకుని నిర్మలమైన ఆకాశం వంక చూస్తూ నా తుదిశ్వాస విడవాలి. ఆ రోజూ, ఈ రోజూ .. అదే నా కోరిక" అని మరణం గురించి ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు కృష్ణంరాజు.

ధ్యానంలో దైవ దర్శనం

● కృష్ణంరాజుకి శివుడు అంటే ఇష్టం. ఆ విషయం గురించి, కొన్ని ఆధ్యాత్మిక విషయాలను గతంలో 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పంచుకున్నారు.

కృష్ణంరాజు: సినిమాల్లోకి వచ్చిన మొదట్లోనే శివయ్య పరిచయం అయ్యాడు. ధ్యానంలో అలా కైలాసగిరికి వెళ్లి స్వామిని దర్శించుకొని, తిరుమల వెంకన్నస్వామిని చేరుకొని ఆయన పాదాలకు నమస్కరించుకొని, అన్నవరం సత్యనారాయణ స్వామి దగ్గరకు వెళతాను. అక్కడి నుంచి షిరిడీ వెళ్లి బాబా హారతిలో పాల్గొని శబరిమలై వెళ్లి పద్దెనిమిది మెట్లు ఎక్కి స్వామిని దర్శిస్తే .. ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేం. ఈ ధ్యానప్రయాణంలో శరీరం తేలికైన భావన. పాజిటివ్ ఎనర్జీ శరీరాన్ని, మనసును తేజోవంతం చేస్తుంది. టికెట్ లేకుండా ఉచిత దర్శనాలు చేసుకొంటుంటారని మా ఇంట్లో అంటారు (నవ్వుతూ).

● మీ మీద దైవానికి కోపం వచ్చిందని ఎప్పుడైనా భావించారా?

సినిమాల్లోకి వచ్చిన మొదట్లో గమనించాను. నా పూర్తి పేరు శ్రీ ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌లో కుదించి 'కృష్ణంరాజు' అని రిజిస్ట్రేషన్ చేయించాను. అప్పటి నుంచి కొన్నాళ్లపాటు ఏ పని చేసినా కలిసి వచ్చేది కాదు. మా ఊళ్లో ఒకతను 'మీ కులదైవం వెంకటేశ్వర స్వామి. నీ పేరులో ముందున్న 'వెంకట' పేరు తీసేశావు.. అందుకే ఈ సమస్యలు' అన్నాడు. నాకూ అది నిజమే అనిపించింది. కొన్ని తరాల నుంచి 'వెంకట' అని మా ఇంట్లో అందరికీ వారి వారి పేర్ల ముందు ఉంటుంది. దాంతో నా పేరుకు ముందు మళ్లీ ఇంటిపేరు (యు), వెంకట (వి) జత చేసుకున్నప్పుడు నా ఎదుగుదలలో మంచి మార్పులు చూశాను.

● దేవుడు, భక్తుడి పాత్రలు చేస్తున్నప్పుడు దైవానికి సంబంధించిన వైబ్రేషన్స్ వచ్చేవా?

మేకప్ వేసుకున్నానంటే నాకు వేరే ఏదీ గుర్తొచ్చేది కాదు. ఆ పాత్రలో లీనమవుతాను. ఇక భక్తిరస సినిమాలైతే చెప్పక్కర్లేదు. 'భక్త కన్నప్ప'లో శివుడికి కన్ను ఇచ్చే సీన్ చేసేటప్పుడు శరీరం, మనసులో ఏదో తెలియని ఉద్వేగం ఆవరించేది.

నటన కోసం పుస్తక పఠనం

తొలి చిత్రం 'చిలకా గోరింకా' సినిమా కృష్ణంరాజుకు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. దాంతోపాటు ఈ సినిమాలో ఇంకా బాగా యాక్ట్ చేసుంటే బాగుండనే ఫీలింగ్ ఆయనకు కలిగింది. దీంతో నటన గురించి, నటనావిధానాల గురించి తెలుసుకోవడానికి పుస్తకాలు చదవాలనుకున్నారు. ఈ క్రమంలోనే రష్యన్ యాక్టర్ స్టాన్స్ లాస్కీ రచించిన 'మై లైఫ్ ఇన్ ఆర్ట్', మరో అంతర్జాతీయస్థాయి దర్శక - నటుడు పుడోకిన్స్ రాసిన వ్యాసాలు, వరల్డ్ లిటరేచర్‌లో వచ్చిన 'ది ఆర్ట్ ఆఫ్ సినిమా అండ్ యాక్టింగ్'పై వచ్చిన పుస్తకాలను చదివారాయన. కానీ పుస్తక జ్ఞానం మాత్రమే సరిపోదని, ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా ఉండాలని తెలుసుకున్నారు కృష్ణంరాజు. ఇందుకోసం అప్పటి సినీ ప్రముఖుడు సీహెచ్ నారాయణరావు దగ్గర కృష్ణంరాజు శిక్షణ తీసుకున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి లంచ్ అవర్ వరకు, మళ్లీ మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆరు గంటల వరకు కృష్ణంరాజు నటనలో శిక్షణ తీసుకునేవారు. ఇలా నటనలో తనకు కాన్ఫిడెన్స్ వచ్చేంత వరకు మేకప్ వేసుకోకూడదని నిర్ణయించుకున్నారు కృష్ణంరాజు. ఈ క్రమంలో రంగూన్ రామారావు డైరెక్షన్‌లోని ఓ సినిమా, జోసఫ్ తలియత్ అనే దర్శక- నిర్మాతలు ఇచ్చిన హీరో ఆఫర్స్‌ను రిజెక్ట్ చేశారు కృష్ణంరాజు. దీంతో ఆయన మిత్రులు కృష్ణంరాజుపై కోప్పడ్డారు. కానీ ఆయన మాత్రం తన నిర్ణయాన్ని మార్చుకునేందుకు ససేమిరా అన్నారు. నటనపై పూర్తి పట్టు సాధించిన తర్వాతే కృష్ణంరాజు తన తర్వాతి సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

నిర్మాతగానూ...

కన్నడ చిత్రం 'శరపంజర' (1971) ఆధారంగా తెలుగులో వచ్చిన 'కృష్ణవేణి' (1974) సినిమాతో నిర్మాతగా మారారు కృష్ణంరాజు. ఈ సినిమాకు మంచి ప్రేక్షకాదరణ లభించింది. దాంతో తన తమ్ముడు ఉప్పలపాటి సూర్య నారాయణ రాజు (ప్రభాస్ తండ్రి) నిర్మాతగా గోపీకృష్ణా మూవీస్ బ్యానర్‌ను స్థాపించి, 'భక్త కన్నప్ప' సినిమా నిర్మించి, నటించారు కృష్ణంరాజు. బాపు దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అనూహ్య విజయం సాధించింది. ఆ తర్వాత అమరదీపం, 'మన ఊరి పాండవులు, 'సీతారాములు , మధురస్వప్నం, బొబ్బిలి బ్రహ్మన్న, తాండ్ర పాపారాయుడు, బిల్లా' వంటి సినిమాలను నిర్మించారు కృష్ణంరాజు. 'రాధేశ్యామ్'కు సమర్పకులుగా ఉన్నారు. అలాగే హిందీ చిత్రం 'ధర్మ్ అధికారి'కి సమర్పకుడిగా ఉన్నారు కృష్ణంరాజు. ఇక 'బొబ్బిలి బ్రహ్మన్న' చిత్రానికి హిందీ రీమేక్‌గా 'ధర్మ్ అధికారి'ని నిర్మించారు. హిందీలోనూ ఈ చిత్రం బాగా ఆడినప్పటికీ కొందరు ఉత్తరాది పంపిణీదారులు మోసం చేయడంతో కొంత నష్టం జరిగిందని ఓ సందర్భంలో కృష్ణంరాజు పేర్కొన్నారు.



గతంలో కృష్ణంరాజు దంపతులు 'సాక్షి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ విశేషాలు సినిమా పేజీలో..

(2019లో తన సతీమణి శ్యామలాదేవితో కలిసి వివాహ వార్షికోత్సవం సందర్భంగా 'వైవాహిక జీవితం' గురించి కృష్ణంరాజు ఇచ్చిన 'ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూ'లోని ముఖ్య విశేషాలు.

కృష్ణంరాజుగారు నాకు పెద్ద బహుమతి

- శ్యామలా దేవి


కృష్ణంరాజు, శ్యామలా దేవి

మీ పెళ్లయ్యి 23 (2019కి) ఏళ్లు. ఇన్నేళ్ల వైవాహిక జీవితం గురించి...

కృష్ణంరాజు: ఇన్నేళ్లయిందా అనిపిస్తోంది. మా జీవితం మంచి కలలా సాగిపోతోందంటే.. మా మధ్య ఉన్న అండర్‌స్టాండింగ్ కారణం. కోపాలు ఉంటాయి. అలా కోపం వచ్చినప్పుడు కాసేపు మాట్లాడుకోం. అయితే కోపం తగ్గి, కొంత గ్యాప్ ఇచ్చాక మాట్లాడుకుంటాం చూడండి.. అది మాత్రం భలే ఉంటుంది.

పెళ్లి రోజుకి కానుకలు ఇచ్చుకుంటారా?

శ్యామల: కృష్ణంరాజుగారే నాకు పెద్ద గిఫ్ట్. నేను పెట్టుకునే నగలు, కట్టుకునే చీరలు అన్నీ ఆయన కొనేవే. అన్నింటికీ మించి ఆయనే పెద్ద బహుమతి.

శ్యామలగారు ఇచ్చిన బహుమతుల గురించి?

కృష్ణంరాజు: తనే నాకు గిఫ్ట్.

శ్యామల: నేను మాత్రమే కాదు.. బుద్ధిమంతులైన ముగ్గురు పిల్లలను బహుమతిగా ఇచ్చాను (నవ్వుతూ).

కృష్ణంరాజుగారికి మీరు అభిమాని. అభిమాన హీరోతో పెళ్లి విశేషాలు చెబుతారా?

శ్యామల: పెళ్లి రోజున కృష్ణంరాజుగారి వైపు తలెత్తి చూడాలంటే వణుకు. ఎలాగో ధైర్యం కూడదీసుకుని ముందు కాళ్ల నుంచి చూసుకుంటూ ముఖం చూశాను. కలా? నిజమా అర్థం కాలేదు. పెళ్లికి ముందు రోజు విజయనగరం నుంచి హైదరాబాద్ వచ్చాం. నాకు జామకాయలంటే ఇష్టం. విడిది ఇంట్లో జామ చెట్టు ఉంది. నేను జామకాయలు కోస్తుంటే 'పెళ్లి కూతురివి. కొయ్యకూడదు' అని అమ్మ మందలించింది.

పెద్ద కుటుంబంలోకి కోడలిగా అడుగుపెడుతుంటే భయం అనిపించిందా?

శ్యామల: వీళ్లది పెద్ద ఫ్యామిలీ కాబట్టి అంత మందిలో నేను ఇమడగలుగుతానా అని అమ్మ భయపడింది. కానీ కృష్ణంరాజుగారు నాతో 'ఎవరో ఏదో అంటారని భయపడొద్దు. ఏ పని చేసినా చక్కగా చెయ్' అని ధైర్యం ఇచ్చారు.

మరి.. పెళ్లి చూపుల గురించి?

శ్యామల: ఆయన వాళ్ల కజిన్‌ని పంపించి, అమ్మాయిని బలవంతంగా ఒప్పించి, పెళ్లి చేస్తున్నారా? ఇష్టపడే చేసుకుంటుందా? అని అడిగి తెలుసుకోమన్నారు. 'నాకిష్టం' అని చెప్పాను. ఆయన కజిన్ వచ్చేసరికి మా ఇంటి చుట్టుపక్కల పిల్లలతో ఆడుకుంటున్నాను. 'నేను వెళ్లేసరికి వదినగారు పిల్లలతో ఆడుకుంటున్నారు' అని ఆయన చెబితే, 'అయితే ఓకే.. మనస్తత్వం కూడా పిల్లల్లానే ఉంటుంది. మంచిదే' అని నా ఫొటో చూసి, ఓకే చేశారు.

కృష్ణంరాజుగారి ఫస్ట్ భార్య చనిపోయాక మిమ్మల్ని పెళ్లి చేసుకున్నారు... బాగా చూసుకుంటారో లేదోననే సందేహం ఏమైనా?

శ్యామల: అస్సలు లేదు. ఆయన మంచితనం గురించి ముందే మాకు తెలుసు. ఎన్నో దాన ధర్మాలు చేసేవారు. ఆ కుటుంబానికి ఎంతో మంచి పేరుంది. ఆ ఫ్యామిలీలోకి వచ్చిన కొన్నాళ్లకే అందరికీ దగ్గరయ్యాను.

ఇంట్లో ఎవరి మాట నెగ్గుతుంది?

కృష్ణంరాజు: బేసిక్‌గా నా అభిప్రాయాలను వేరేవాళ్ల మీద రుద్దడం నాకు ఇష్టం ఉండదు. ఒకరి అభిప్రాయానికి విలువ ఇవ్వకపోతే అండర్‌స్టాండింగ్ ఉండదు. తన విషయంలోనే కాదు.. నా పిల్లల విషయంలోనూ అంతే చేస్తాను.

శ్యామల: మనం నమ్మితే పిల్లలు ఆ నమ్మకాన్ని నిలబెడతారన్నది మా అభిప్రాయం.

కృష్ణంరాజు: 'జీన్స్' అంటారు కదా.. అది నిజమే. ఆ ఫ్యామిలీ తాలూకు జీన్స్ పిల్లలకు కచ్చితంగా వస్తాయి. నా చిన్నప్పుడు మా నాన్నగారికి ఆరోగ్యం బాగా లేకపోతే నన్ను పిలిచి 'మన కుటుంబం ఇలాంటిది. మన పూర్వీకులు ఇలాంటివారు' అని చెబితే, నా మనసులో నాటుకుపోయింది. మా నాన్నగారు ఎన్నో వందల కుటుంబాలను ఆదుకున్నారు. అవన్నీ తెలిసిన వ్యక్తిగా నాకూ సహాయం చేయడం అలవాటైంది. అలాగే కుటుంబ పరువుకి నష్టం కలగకూడదనేది డెవలప్ అయింది. అప్పుడు మా నాన్నగారు నాకు చెప్పినట్లుగా ఇప్పుడు నేను నా పిల్లలకు చెబుతుంటాను. అలాగే మా నాన్నగారికి ఉన్న సహాయ గుణం నాకు వచ్చినట్లుగా నా పిల్లలకూ వచ్చింది. 'కుటుంబ గౌరవం' అనే విషయాన్ని నా పిల్లలు కూడా తెలుసుకున్నారు.

ప్రభాస్ గురించి?

శ్యామల: మా ఆయన్ను ప్రభాస్ 'పెద్ద బాజీ' అని పిలుస్తాడు. నన్ను 'కన్నమ్మా' అని పిలుస్తాడు. ప్రభాస్ మాకు కొడుకే. ఇప్పుడు మా ప్రభాస్ ఏమంటాడంటే.. 'ఇన్నేళ్లు కష్టపడ్డారు. ఇప్పుడు మీరు సుఖపడాలి. మిమ్మల్ని మేం హ్యాపీగా చూడాలి' అని వాళ్ల పెదనాన్నతో అంటాడు. పెదనాన్న అంటే.. తనకు సుప్రీమ్ అన్నమాట. అంత ప్రేమ. చెల్లెళ్లతో కూడా చాలా ప్రేమగా ఉంటాడు.

మీకు ముగ్గురి పిల్లల చదువుల విషయంలో, ఇతర వ్యక్తిగత విషయాల్లో వాళ్లకు మీరు ఇస్తున్న గైడెన్స్ గురించి?

కృష్ణంరాజు: మా అమ్మాయిలు ఎప్పుడైనా డౌన్ అయితే 'యు ఆర్ కృష్ణంరాజు డాటర్.. యు ఆర్ గ్రేట్. డోంట్ వర్రీ. భయపడొద్దు. మీ గురించి ఎవరో ఏదో చెబుతారని అనుకోవద్దు. నేను నమ్మను' అని చెబుతుంటాను. అలా నమ్మి పెంచడంవల్ల పిల్లలు డొనేషన్ కట్టించుకోవడానికి, రికమండేషన్ చేయించుకోవడానికి ఇష్టపడలేదు. ముగ్గురూ చదువుల్లో బెస్ట్. మా పెద్ద అమ్మాయి సాయిప్రసీద లండన్‌లో మెరిట్ మీద ఎంబీఏ సీట్ సంపాదించుకుంది. చిన్న పాప సాయి ప్రకీర్తి ఆర్కిటెక్చర్ చదువుతోంది. మంచి పర్సంటేజ్ రావడంతో జేఎన్‌టీయూలో సీట్ వచ్చింది. మూడో పాప సైకాలజీ చదువుతానంది. సరే.. మూడు నాలుగు లక్షలు డొనేషన్ కడతా అన్నాను. అయితే బాగా చదువుకుని తనే సీట్ తెచ్చుకుంది.

పిల్లలు చక్కగా పెరగడంలో ఎవరి పాత్ర ఎక్కువ?

కృష్ణంరాజు: తన పాత్ర ఎక్కువ. నిద్ర లేచిన దగ్గర్నుంచి వాళ్లకేం కావాలి? ఇంట్లో ఎలాంటి వాతావరణం ఉంటే చదువుకోగలుగుతారు? అన్నీ తనకు తెలుసు. ఆవిడకి ముగ్గురు పిల్లలు కాదు... నాతో కలిపి నలుగురం.

ముగ్గురు అమ్మాయిలను పెంచడం కష్టంగా ఉందా? బాబు (కృష్ణంరాజు)ని పెంచడమా?

శ్యామల: (నవ్వుతూ).. నాకు ఈయన్ని పెంచడమే చాలా ఇష్టం. పిల్లలు పుట్టాక చాలామంది భర్త మీద ప్రేమ తగ్గిందని, శ్రద్ధ తగ్గిందని అంటారు. కానీ నాకు మాత్రం ముందు ఆయనే. ఆయన్ను చూసుకుంటూ పిల్లల్ని కూడా బ్యాలెన్స్ చేసుకుంటాను. పిల్లల సెలవులప్పుడే నేను గుడికి వెళుతుంటాను. ఆ సమయంలో పిల్లల్ని వాళ్ల నాన్న దగ్గర పెట్టి నేను పూజలకు వెళతాను. మా పుట్టింటికి వెళ్లాలన్నా ఒకటీ రెండు రోజులు మాత్రమే. కృష్ణంరాజుగారికి అందరి ఆకలి తెలుసు కానీ ఆయన ఆకలి ఆయనకు తెలియదు. మనం తెలుసుకుని పెట్టాలి. ఆ విషయంలో అత్తింట్లో వాళ్లకి భార్య ఎలా చూస్తుందో అని కాస్త టెన్షన్ ఉండేది. కానీ నేను వచ్చి, చూసుకోవడం మొదలుపెట్టాక ఆ టెన్షన్ పోయింది.

(మధ్యలో కృష్ణంరాజు అందుకుంటూ).. మా అమ్మ అయితే చాలా టెన్షన్ పడేది. ఆకలైనా చెప్పేవాడిని కాదు. నీరసం వచ్చి అలా నిద్రపోయేవాడిని. అందుకని వాడు అడగడు.. మనమే పెట్టాలనేది. ఇప్పుడు ఈవిడ అలానే పెడుతుంది.

కృష్ణంరాజుగారు భోజనప్రియుడు.. మీ వంటల్లో ఆయనకు బాగా నచ్చినవి?

శ్యామల: అన్నీ ఇష్టమే. నాన్‌వెజ్ అంటే చాలా ఇష్టం. మావాళ్లు ఫుడ్ బాగా తింటారు.. అలానే అందరికీ పెడతారు. ఆయనకు పెసరట్టు అంటే ఇష్టం. ఆయన పెద్దక్క నాకు నేర్పించారు. ఆయన చేపల కూర బాగా వండుతారు.

మీరు వంట ఎలా నేర్చుకున్నారు?

కృష్ణంరాజు: నేను వేటకు వెళ్లేవాడిని. పొద్దున్నే పచ్చ పావురాలను వేటాడి తీసుకు వస్తే.. అక్కడే అడవిలో వండి పెట్టేవాళ్లు. లంచ్‌కి కొండ గొర్రె వండించేవాళ్లం. ఒక్కోసారి పులి గాండ్రింపులు వినపడినప్పుడు వంట చేసే వాళ్లు పారిపోతే, నేనే వంట చేసేవాడిని. ఆ విధంగా వంట నేర్చుకున్నాను.

ఎప్పుడైనా పులిని వేటాడారా?

కృష్ణంరాజు: లేదు. అయితే నా వెనకాల నుంచి ఒక్క పరుగుతో ముందుకు వెళ్లింది. పులి మహా పిరికి. తననెవరైనా ఎటాక్ చేస్తారనే అనుమానం కలిగితేనే అది ఎటాక్ చేస్తుంది. లేకపోతే చేయదు.

శ్యామల: మీకు ఓ పులి ఫ్యాన్ కదా..

కృష్ణంరాజు: అవును. ఒక పులి ఉండేది. 'కటకటాల రుద్రయ్య' కోసం ఆ పులిని తీసుకొచ్చారు. అది గాండ్రించడం మొదలుపెట్టింది. నేను దాని మెడ దగ్గర నిమురుతూ మచ్చిక చేసుకున్నాను. ఆ పులితో నాకు ఫైట్ సీన్ ప్లాన్ చేశారు. అంతకుముందు నేను దాని మెడ పట్టుకుంటే విసిరి కొట్టింది. అంత దూరం పడ్డాను. అయితే మచ్చిక చేసుకున్న తర్వాత ఫ్రెండ్లీ అయిపోయింది. అదే పులిని ఏడాది తర్వాత వేరే సినిమా కోసం తెస్తే.. నన్ను గుర్తు పట్టింది.

హ్యాపీ మ్యారీడ్ లైఫ్‌కి కొన్ని టిప్స్?

ఇద్దరూ: ఇప్పుడు ఆడపిల్లలు, మగపిల్లలు కలిసి చదువుకుంటున్నారు. ఫ్రెండ్లీగా ఉంటున్నారు. అయితే పెళ్లయ్యాక కొందరు మగపిల్లలు ఆంక్షలు పెడుతున్నారు. ఫ్రెండ్లీనెస్ పోతోంది. అది తప్పు. అలాగే 'ఈగో' సమస్యలతో విడిపోతున్నారు. చిన్న చిన్న విషయాలను పెద్దవి చేసుకోకుండా ఉంటే కాపురం హాయిగా ఉంటుంది. అలాగే ఇద్దరూ సంపాదించుకుంటున్నారు కాబట్టి కొన్ని జంటలు 'నువ్వెంత అంటే నువ్వెంత' అన్నట్లు ఉంటున్నారు. భార్యాభర్తల మధ్య పోటీ తప్పు. ఇద్దరూ సమానం అనుకోవాలి.

- డి.జి. భవాని

● ప్రముఖుల నివాళి

కృష్ణంరాజు మృతిపట్ల పలువురు చిత్రరంగ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

● కృష్ణంరాజు మన మధ్యన లేకపోవడం చాలా దురదృష్టకరం. యాభై ఏళ్ల స్నేహం మాది. 'తేనె మనసులు' సినిమా ఆడిషన్స్‌కి తను కూడా వచ్చాడు. ఆ సినిమాతో నేను హీరోగా పరిచయమయ్యాను. అతను 'చిలకా..గోరింకా!'తో హీరో అయ్యాడు. ఆ తర్వాత నేను హీరోగా చేసిన 'నేనంటే నేనే' సినిమాలో విలన్‌గా చేశాడు. ఆ తర్వాత హీరోగానూ, సెకండ్ హీరోగానూ చాలా సినిమాలు చేశాడు. నేను, తను కలిసి చేసిన 'ఇంద్ర భవనం', 'యుద్ధం', 'అడవి సింహాలు' వంటివి సక్సెస్ అయ్యాయి. ఇంత త్వరగా మనల్ని విడిచి వెళ్లినందుకు బాధగా ఉంది.
- కృష్ణ

● కృష్ణంరాజుగారు నాకు అన్నయ్య లాంటివారు. మా మొగల్తూరు బిడ్డ. ఆయన లేరన్న మాటని జీర్ణించుకోలేకపోతున్నా. ఇటీవలే ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశా.. కోలుకుని తిరిగి వస్తారనుకున్నాను.. మరణ వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యా. 'చిలకా గోరింకా' షూటింగ్ మొగల్తూరులో జరిగినప్పుడు ఆయన్ను చూసేందుకు ఎగబడిన వాళ్లల్లో నేనూ ఒకణ్ణి. ఆయన చెయ్యి ఊపితే హీరో అంటే ఇలా ఉండాలనిపించింది. 'మన ఊరి పాండవులు' చేస్తున్నప్పుడు నన్ను ప్రోత్సహించారు. రావు గోపాల్ రావుగారు ఆయన్ని రాజావారు అని పిలిచేవారు. ఆ పిలుపుకు నిలువెత్తు నిదర్శనం కృష్ణంరాజుగారు.
- చిరంజీవి

● నేను, కృష్ణంరాజుగారు అత్యంత సన్నిహితులం. నెలరోజుల ముందు ఆయనతో కలిసి భోజనం చేశాను. నటుడిగా ఆయన దగ్గర నేర్చుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. ఆయన సొంత బ్యానర్‌లో వచ్చిన 'తాండ్ర పాపారాయుడు' సినిమాలో యాక్ట్ చేశాను. ఇద్దరం కొన్ని సినిమాలు చేశాం. కష్టం వస్తే కరెక్ట్‌గా న్యాయం చెప్పగలిగిన వ్యక్తి. అత్యంత ఆత్మీయుణ్ణి కోల్పోయాను. నన్ను ఆప్యాయంగా 'ఒరే' అని పిలిచే వ్యక్తి.. ఆ గొంతు మూగబోయింది.
- మోహన్‌బాబు

● మంచితనానికి మారుపేరైన కృష్ణంరాజుగారి మరణం తీవ్రంగా కలిచివేసింది. సినీ, రాజకీయ రంగాల్లో ఆయనది చెరగని ముద్ర. విలక్షణ నటనతో ప్రేక్షకుల మదిలో రెబల్ స్టార్‌గా శాశ్వత స్థానం సంపాదించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఆయనతో రెండు చిత్రాల్లో నటించడం మర్చిపోలేని గొప్ప అనుభవం. ఆయన హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నప్పుడు వెళ్లి కలిశాను.. ఆరోగ్యం గురించి తరచూ తెలుసుకునేవాణ్ని.
- బాలకృష్ణ

కృష్ణంరాజుగారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను.
- నాగార్జున

● కృష్ణంరాజుగారితో చాలా జ్ఞాపకాలు ముడిపడి ఉన్నాయి. ఆయన మరణవార్త విని షాక్ అయ్యాను. ప్రతి ఒక్కరూ బాగుండాలని కోరుకునే వ్యక్తి ఆయన.
- వెంకటేష్

● రౌద్రం, కరుణ.. ఇలా అన్ని రకాల పాత్రల్లోనూ కృష్ణంరాజుగారు ఒదిగిపోయారు. ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక శైలి కలిగి ఉన్నారు. నటుడిగా, నిర్మాతగా, రాజకీయ నాయకుడిగా అందరి మన్ననలు పొందిన ఆయన లేరనే వార్త దిగ్భ్రాంతి కలిగించింది.
- పవన్ కల్యాణ్

● నాకు, చిత్ర పరిశ్రమకు చాలా బాధాకరమైన రోజు ఇది. కృష్ణంరాజుగారి జీవితం, పని చేసిన విధానం, సినిమాకు ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.
- మహేశ్‌బాబు

● తెలుగు ఇండస్ట్రీకి ఓ దిగ్గజం అయిన కృష్ణంరాజుగారు భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలు, ఆశీర్వాదాలు ఇండస్ట్రీపై ఉండాలని కోరుకుంటున్నాను.
- ఎన్టీఆర్

● కృష్ణంరాజుగారి మరణవార్త విని చాలా బాధ అనిపించింది. ఆయన సినీ పరిశ్రమకు, సమాజానికి చేసిన సేవలు గుర్తుండిపోతాయి.
- రామ్‌చరణ్


● కృష్ణంరాజుగారి మరణం తెలుగు ఇండస్ట్రీకి తీరని లోటు. 50 సంవత్సరాలకుపైగా ఆయన ఇండస్ట్రీకి ఎన్నో సేవలు అందించి, సినీ రంగంపై తనదైన ముద్ర వేశారు. అలాంటి అద్భుతమైన ఒక లెజెండ్‌ను కోల్పోవడం బాధాకరం.
- అల్లు అర్జున్

● కృష్ణంరాజుగారి మరణం యావత్ సినీ లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన సినీ పయనం చెన్నై నుంచే ప్రారంభమైంది. గోపీకృష్ణా మూవీస్ పతాకంపై పలు అద్భుతమైన చిత్రాలను నిర్మించారు.
- కాట్రగడ్డ ప్రసాద్, నిర్మాత, దక్షిణ భారత చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు

● కృష్ణంరాజుగారితో 24 చిత్రాల్లో హీరోయిన్‌గా చేశాను. మేం నటించిన 'రిక్షా రుద్రయ్య'లోని ఓ పాటను శనివారం చూశాను.. ఆదివారం ఇలా జరిగింది. నా హీరో నాకు దూరం అవుతున్నాడని ఆ పాట చూశానేమో!
- జయసుధ

వెర్‌స్టాపెన్ ఖాతాలో 11వ విజయం

ఏడో స్థానం నుంచి రేసును మొదలుపెట్టినా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ ఈ ఏడాది ఫార్ములావన్ సీజన్‌లో 11వ విజయాన్ని సాధించాడు. ఆదివారం జరిగిన ఇటలీ గ్రాండ్‌ప్రిలో వెర్‌స్టాపెన్ విజేతగా నిలిచి వరుసగా ఐదో విజయం నమోదు చేశాడు. 12వ ల్యాప్‌లో ఆధిక్యంలోకి వెళ్లిన వెర్‌స్టాపెన్ అదే జోరులో నిర్ణీత 53 ల్యాప్‌ల రేసును గంటా 20 నిమిషాల 27.511 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. 'పోల్ పొజిషన్'తో రేసును ఆరంభించిన ఫెరారీ డ్రైవర్ లెక్‌లెర్క్ రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ప్రస్తుతం వెర్‌స్టాపెన్ 335 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. లెక్‌లెర్క్ 219 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. సీజన్‌లోని తదుపరి రేసు సింగపూర్ గ్రాండ్‌ప్రి అక్టోబర్ 2న జరుగుతుంది.



సూపర్ స్వియాటెక్

నంబర్‌వన్ ర్యాంక్ స్థాయి ఆటతీరును కనబరిచిన పోలాండ్ టెన్నిస్ స్టార్ ఇగా స్వియాటెక్ సీజన్ చివరి గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్‌లో చాంపియన్‌గా అవతరించింది. తన ప్రత్యర్థి ఆన్స్ జబర్‌కు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా వరుస సెట్‌లలో స్వియాటెక్ గెలిచి తన కెరీర్‌లో మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను సాధించింది. వందేళ్ల కంటే ఎక్కువ చరిత్ర ఉన్న యూఎస్ ఓపెన్ టోర్నీలో విజేతగా నిలిచిన తొలి పోలాండ్ ప్లేయర్‌గా ఆమె గుర్తింపు పొందింది.

- యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ హస్తగతం
- ఫైనల్లో ఆన్స్ జబర్‌పై విజయం
- కెరీర్‌లో మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించిన పోలాండ్ స్టార్
- రూ. 20 కోట్ల 71 లక్షల ప్రైజ్‌మనీ సొంతం


స్వియాటెక్

న్యూయార్క్: ఈ ఏడాది అద్భుతమైన ఫామ్‌లో ఉన్న పోలాండ్ టెన్నిస్ స్టార్ ఇగా స్వియాటెక్ యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ టైటిల్‌ను తొలిసారి దక్కించుకుంది. భారత కాలమానం ప్రకారం శనివారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్ స్వియాటెక్ 6-2, 7-6 (7/5)తో ప్రపంచ ఐదో ర్యాంకర్ ఆన్స్ జబర్ (ట్యూనిషియా)పై విజయం సాధించింది. విజేతగా నిలిచిన స్వియాటెక్‌కు 26 లక్షల డాలర్లు (రూ. 20 కోట్ల 71 లక్షలు)... రన్నరప్ ఆన్స్ జబర్‌కు 13 లక్షల డాలర్లు (రూ. 10 కోట్ల 35 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి. నేడు విడుదలయ్యే మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) ర్యాంకింగ్స్‌లో జబర్ మూడు స్థానాలు ఎగబాకి రెండో ర్యాంక్‌కు చేరుకుంటుంది. ఈ ఏడాది వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలోనూ ఫైనల్ చేరిన ఆన్స్ జబర్ రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకుంది.

గంటా 51 నిమిషాలపాటు జరిగిన తుది పోరులో 21 ఏళ్ల స్వియాటెక్ పూర్తి ఆధిపత్యం చలాయించింది. తొలి సెట్‌లో రెండో గేమ్‌లో, నాలుగో గేమ్‌లో, ఎనిమిదో గేమ్‌లో జబర్ సర్వీస్‌ను బ్రేక్ చేసిన స్వియాటెక్ 30 నిమిషాల్లో సెట్‌ను సొంతం చేసుకుంది. 81 నిమిషాలపాటు జరిగిన రెండో సెట్‌లో జబర్ గట్టిపోటీ ఇచ్చింది. రెండుసార్లు స్వియాటెక్ సర్వీస్‌ను బ్రేక్ చేసిన జబర్ తన సర్వీస్‌ను రెండుసార్లు కోల్పోయింది. అయితే టైబ్రేక్‌లో జబర్ 5-4తో ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ స్వియాటెక్ వెంటనే తేరుకొని వరుసగా మూడు పాయింట్లు గెలిచి సెట్‌తోపాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. స్వియాటెక్ కెరీర్‌లో ఇది మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌కాగా ఈ ఏడాది రెండోది. ఈ సంవత్సరం ఫ్రెంచ్ ఓపెన్‌లోనూ చాంపియన్‌గా నిలిచిన స్వియాటెక్ తొలిసారి 2020 ఫ్రెంచ్ ఓపెన్‌లో టైటిల్ సాధించింది. ఎంజెలిక్ కెర్బర్ (2016) తర్వాత ఒకే ఏడాది రెండు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా స్వియాటెక్ నిలిచింది.


ఆన్స్ జబర్

7 ఈ ఏడాది స్వియాటెక్ నెగ్గిన సింగిల్స్ టైటిల్స్ (దోహా, ఇండియన్ వెల్స్, మయామి, స్టుట్‌గార్ట్, రోమ్, ఫ్రెంచ్ ఓపెన్, యూఎస్ ఓపెన్). 2014లో సెరెనా ఒకే ఏడాది ఏడు అంతకంటే ఎక్కువ టైటిల్స్ నెగ్గింది.

10 స్వియాటెక్ కెరీర్‌లో సాధించిన సింగిల్స్ టైటిల్స్. ఈ పది ఫైనల్స్‌లో స్వియాటెక్ వరుస సెట్‌లలో గెలుపొందడం విశేషం.

10 ఒకే ఏడాది ఫ్రెంచ్ ఓపెన్, యూఎస్ ఓపెన్ టైటిల్స్ నెగ్గిన పదో ప్లేయర్‌గా స్వియాటెక్ నిలిచింది. గతంలో మార్గరెట్ కోర్ట్, బిల్లీజీన్ కింగ్, క్రిస్ ఎవర్ట్, మార్టినా నవ్రతిలోవా, స్టెఫీ గ్రాఫ్, మోనిక సెలెస్, అరంటా శాంచెజ్, సెరెనా విలియమ్స్, హెనిన్ మాత్రమే ఈ ఘనత సాధించారు.

స్వియాటెక్		ఆన్స్ జబర్
1	ఏస్‌లు	0
2	డబుల్ ఫాల్ట్‌లు	4
11/16	నెట్ పాయింట్లు	7/15
5/12	బ్రేక్ పాయింట్లు	3/9
19	విన్నర్స్	14
30	అనవసర తప్పిదాలు	33
81	మొత్తం పాయింట్లు	66



ఆసీస్ క్లీన్‌స్వీప్

కెయిన్స్: ఆస్ట్రేలియా కెప్టెన్ ఆరోన్ ఫించ్ తన వన్డే కెరీర్‌కు ఘనంగా వీడ్కోలు పలికాడు. అతని నాయకత్వంలోని ఆసీస్ 3-0 తేడాతో న్యూజిలాండ్‌పై వన్డే సిరీస్‌ను సొంతం చేసుకుంది. ఆదివారం జరిగిన చివరి వన్డేలో ఆస్ట్రేలియా 25 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 267 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్' స్టీవ్ స్మిత్ (131 బంతుల్లో 105; 11 ఫోర్లు, 1 సిక్స్) వన్డే కెరీర్‌లో 12వ సెంచరీ సాధించగా, లబుషేన్ (52), అలెక్స్ క్యారీ (42 నాటౌట్) రాణించారు. చివరి వన్డేలోనూ ఫించ్ (5) విఫలం కాగా, బౌల్ట్‌కు 2 వికెట్లు దక్కాయి. అనంతరం న్యూజిలాండ్ 49.5 ఓవర్లలో 242 పరుగులకు ఆలౌటైంది. గ్లెన్ ఫిలిప్స్ (47) టాప్ స్కోరర్ కాగా... నీషమ్ (36), అలెన్ (35), సాన్‌ట్నర్ (30) ఫర్వాలేదనిపించారు. స్టార్క్ 3 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌తో ఫించ్ వన్డేలనుంచి రిటైర్ అయ్యాడు. ఓవరాల్‌గా 146 వన్డేలు ఆడిన ఫించ్ 38.89 సగటుతో 5406 పరుగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 30 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

భారత మహిళలకు నిరాశ

చెస్టర్ లీ స్ట్రీట్: ఇంగ్లండ్ పర్యటనను భారత మహిళల క్రికెట్ జట్టు పరాజయంతో ప్రారంభించింది. తొలి టి20 మ్యాచ్‌లో ఇంగ్లండ్ 9 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ముందుగా భారత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. దీప్తి శర్మ (24 బంతుల్లో 29 నాటౌట్; 3 ఫోర్లు) టాప్ స్కోరర్ కాగా... స్మృతి మంధాన (23), హర్మన్‌ప్రీత్ (20), షఫాలీ వర్మ (14) ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సారా గ్లెన్ (4/23) భారత్‌ను దెబ్బ తీసింది. అనంతరం ఇంగ్లండ్ 13 ఓవర్లలో వికెట్ నష్టానికి 134 పరుగులు చేసింది. సోఫియా డంక్లీ (44 బంతుల్లో 61 నాటౌట్; 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ సాధించగా...అలైస్ క్యాప్సీ (20 బంతుల్లో 32 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), డాని వ్యాట్ (24) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. ఓటమి అనంతరం భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ మైదానం పరిస్థితిపై విమర్శలు చేసింది. మ్యాచ్ ఆడేందుకు అవుట్‌ఫీల్డ్ పూర్తి స్థాయిలో అనుకూలంగా లేకపోయినా బలవంతంగా తమతో మ్యాచ్ ఆడించారని ఆమె వ్యాఖ్యానించింది.

శ్రీలంక 'సిక్సర్'



- ఆరోసారి ఆసియా కప్ సొంతం
- ఫైనల్లో పాకిస్తాన్‌పై 23 పరుగులతో ఘనవిజయం
- గెలిపించిన రాజపక్స, మదుషన్

దుబాయ్: అనామక జట్టుగా బరిలోకి దిగి ఆసియా కప్ టి20 క్రికెట్ టోర్నీలో శ్రీలంక అద్భుతం చేసింది. అనుభవం లేని కొత్త కుర్రాళ్లతో నిండిన టీమ్ స్ఫూర్తిదాయక ప్రదర్శనతో విజేతగా నిలిచింది. తొలి లీగ్ మ్యాచ్‌లో అఫ్గానిస్తాన్ చేతిలో చిత్తుగా ఓడటంతో అందరూ తక్కువగా అంచనా వేసినా 'అధికారిక ఆతిథ్య జట్టు'... ఆ తర్వాత వరుసగా ఐదు విజయాలు సాధించి ఆరోసారి ఆసియా కప్‌ను సగర్వంగా అందుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్లో లంక 23 పరుగులతో పాకిస్తాన్‌పై నెగ్గింది. గతంలో శ్రీలంక 1986, 1997, 2004, 2008, 2014లలో ఆసియా కప్ టైటిల్‌ను సాధించింది. శ్రీలంక గత ఐదు టైటిల్స్ వన్డే ఫార్మాట్‌లో రాగా... టి20 ఫార్మాట్‌లో తొలిసారి విజేతగా నిలిచింది.

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది. రాజపక్స (45 బంతుల్లో 71 నాటౌట్; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో చెలరేగగా... హసరంగ (36; 5 ఫోర్లు, 1 సిక్స్), ధనంజయ (28; 4 ఫోర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడారు. పవర్‌ప్లే లోపే 3 వికెట్లు కోల్పోయిన లంక ఒకదశలో 58/5తో కష్టాల్లో పడింది. ఈ దశలో రాజపక్స జట్టును ఆదుకున్నాడు. ఆరో వికెట్‌కు హసరంగతో 58 పరుగులు (36 బంతుల్లో), ఏడో వికెట్‌కు కరుణరత్నేతో అభేద్యంగా 54 పరుగులు (31) జోడించి లంకకు మంచి స్కోరు అందించాడు. తొలి 10 ఓవర్లలో 67 పరుగులు సాధించిన జట్టు తర్వాతి 10 ఓవర్లలో 103 పరుగులు జోడించడం విశేషం. అనంతరం పాకిస్తాన్ 20 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైంది. లంక బౌలర్లు మదుషన్ (4/34), హసరంగ (3/27), కరుణరత్నే (2/33) పాక్ జట్టును దెబ్బ తీశారు. రిజ్వాన్ (55; 4 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ చేశాడు. లంక కట్టుదిట్టమైన బౌలింగ్, ఫీల్డింగ్ కారణంగా ఇన్నింగ్స్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడలేకపోయిన పాక్ ఆ తర్వాత ఏ దశలోనూ జోరు అందుకోలేకపోయింది. విజయం కోసం 24 బంతుల్లో 61 పరుగులు చేయాల్సిన దశలో హసరంగ ఒకే ఓవర్లో 3 వికెట్లు తీయడంతో పాక్ గెలుపు ఆశలు కోల్పోయింది. ఆసియా కప్‌లో పాక్ రన్నరప్‌గా నిలువడం ఇది మూడోసారి కావడం గమనార్హం. 1986, 2014 ఆసియా కప్ ఫైనల్స్‌లోనూ శ్రీలంక చేతిలోనే పాక్ ఓడింది.

విజయం దిశగా ఇంగ్లండ్

లండన్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న చివరిదైన మూడో టెస్టులో ఇంగ్లండ్ విజయానికి చేరువైంది. మ్యాచ్ నాలుగో రోజు 130 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 17 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 97 పరుగులు సాధించింది. ఓపెనర్లు అలెక్స్ లీస్ (32 బ్యాటింగ్), జాక్ క్రాలీ (57 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. నేడు మరో 33 పరుగులు చేస్తే ఇంగ్లండ్ గెలుస్తుంది. అంతేకాకుండా మూడు టెస్టుల సిరీస్‌ను 2-1తో సొంతం చేసుకుంటుంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 154/7తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ మరో నాలుగు పరుగులు జోడించి 158 పరుగుల వద్ద ఆలౌటైంది. 40 పరుగులతో వెనుకబడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా 169 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లండ్ బౌలర్లు బ్రాడ్ (3/45), స్టోక్స్ (3/39), అండర్సన్ (2/37), ఒలీ రాబిన్సన్ (2/40) రాణించారు.

భారత డేవిస్‌కప్ టెన్నిస్ జట్టులో సాకేత్



సాక్షి, హైదరాబాద్: నార్వే వేదికగా నార్వే జట్టుతో ఈనెల 16, 17వ తేదీల్లో జరిగే డేవిస్‌కప్ టెన్నిస్ వరల్డ్ గ్రూప్-1 మ్యాచ్‌లో పాల్గొనే భారత జట్టులో ఒక మార్పు జరిగింది. గాయంతో వైదొలిగిన డబుల్స్ స్టార్ రోహన్ బోపన్న స్థానంలో ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ సాకేత్ మైనేనిని ఎంపిక చేశారు. ఈ ఏడాది యూకీ బాంబ్రీతో కలిసి సాకేత్ ఐదు ఏటీపీ చాలెంజర్ డబుల్స్ టైటిల్స్ గెలిచాడు. ప్రస్తుతం సాకేత్ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో 96వ ర్యాంక్‌లో ఉన్నాడు. 2014లో తొలిసారి భారత డేవిస్‌కప్ జట్టులోకి ఎంపికైన సాకేత్ డేవిస్‌కప్‌లో నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచి, నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయాడు.



రోబో పనితీరును మేయర్, కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్‌కు వివరిస్తున్న లైఫ్ సేవ్ సంస్థ సిబ్బంది



అలలపై దూసుకుపోతున్న రోబో



సముద్రంలో వెళుతున్న రోబో

రోబో రక్షిస్తుంది

దాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): సముద్రంలో ప్రమాదవశాత్తూ మునిగిపోతున్న వారిని క్షణాల్లో రక్షించేందుకు రోబో అందుబాటులోకి వచ్చింది. దేశంలోనే తొలిసారిగా వైజాగ్ సేఫ్ సంస్థ 'లైఫ్ బాయ్' పేరుతో ఈ రోబోను రూపొందించింది. దీనిని ఇటీవల నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ ప్రారంభించారు. ఈ రోబో పూర్తిగా బోటు తరహాలోనే పనిచేస్తుంది. ఒకేసారి ముగ్గురిని కాపాడనుంది. సెకనుకు 7 మీటర్ల వేగంతో 600 మీటర్ల వరకు పనిచేస్తుంది. ఈ రోబో ధర రూ.5.50 లక్షలు కాగా, వీటిని కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఉంచేందుకు ఐదు యంత్రాలను ప్రభుత్వ అనుమతితో కొనుగోలు చేయనున్నారు.

స్వాతంత్య్ర సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధికి పాటుపడాలి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



ఉంగుటూరు (గన్నవరం): భారత స్వరాజ్యం కోసం ఎందరో మహానుభావులు చేసిన ఆత్మత్యాగాలను తెలుసుకోవడం తోపాటు, స్వాతంత్య్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్ విజయవాడ చాప్టర్‌లో శ్రీవాణి మాసపత్రిక ప్రత్యేక సంచికను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఆజాదీ కా అమృతమహోత్సవ్ నేపథ్యంలో స్వాతంత్య్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన 75 మంది జీవితగాథలతో రూపొందించిన శ్రీవాణి సాంస్కృతిక మాసపత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరిచడం ఆనందంగా ఉందన్నారు. సినీనటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ శ్రీవాణి సాంస్కృతిక మాసపత్రిక ఇలాంటి పుస్తకం ఆవిష్కరిచండం శుభపరిణామమన్నారు. రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సత్యసాయిబాబా సేవాసంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణ్‌రావు, సినీగేయ రచయిత భువన చంద్ర శ్రీవాణి మాసపత్రిక సంపాదకురాలు కొమరగిరి జయప్రద, సహ సంపాదకుడు శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ఇక గంటకు 130 కి.మీ. వేగంతో ప్రయాణం!

నేటి నుంచి రైళ్ల వేగం పెంపు



సాక్షి, అమరావతి: దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ, గుంతకల్ రైల్వే డివిజన్లలో రైళ్ల వేగం పెరగనుంది. సోమవారం నుంచి గరిష్టంగా గంటకు 130 కి.మీ. వేగంతో రైళ్లు ప్రయాణించనున్నాయి. ఈ మేరకు రైల్వే ట్రాక్‌ల సామర్థ్యాన్ని పెంపొందించారు. విజయవాడ డివిజన్‌లోని కొండపల్లి– గూడూరు, గుంతకల్ డివిజన్‌లోని రేణిగుంట–గుంతకల్ సెక్షన్లలో రైళ్ల రద్దీ అధికంగా ఉంది. దీంతో రైల్వే ట్రాక్‌ల సామర్థ్యాన్ని పెంచాలని 2020లో నిర్ణయించారు. ఇందుకు లక్నోలోని ఆర్‌డీఎస్‌వో అనుమతి ఇచ్చిన తర్వాత 2020 నుంచే రైల్వే అధికారులు దశలవారీగా రైల్వే ట్రాక్‌ల సామర్థ్యాన్ని పెంచుతూ వచ్చారు. దీంతో ఇప్పటివరకు గంటకు 110 కి.మీ. వేగంతో ప్రయాణించిన రైళ్లు సోమవారం నుంచి గంటకు 130 కి.మీ. వేగంతో ప్రయాణించనున్నాయి. ఇక నుంచి రైళ్ల ప్రయాణ సమయం తగ్గడంతోపాటు ప్రయాణికులకు సుఖ ప్రయాణం సాధ్యపడుతుందని దక్షిణ మధ్య రైల్వే ఇన్‌చార్జ్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆహ్వానిస్తూ.. అర్జీలిస్తూ

గడప గడపనా నాయకులకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



అరకులోయ మండలం పెదవలసలో గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



ప్రొద్దుటూరు మండలం ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో మహిళలకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్నఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్రప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అన్ని జిల్లాల్లోనూ విజయవంతంగా కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామగ్రామానికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. తమ గ్రామానికి వచ్చిన నాయకులను ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తూ తమ సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ప్రభుత్వానికి తామంతా అండగా నిలుస్తామని చెప్పారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను నాయకులు అధికారులతో చెప్పి అక్కడికక్కడే పరిష్కరించారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Survey no 125/P, Etcherla Village & Mandal, Srikakulam Dist - 532402. and Pulished at Survey No. 125/P, Etcherla Village & Mandal, Srikakulam Dist - 532402.
Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 08942-281444, 499, 466 Fax No. 08942-281666 RNI Regn No. APTEL/2008/23798.

స్టాక్ మార్కెట్లు (శుక్రవారం ముగింపు)

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	105	59,793
నిఫ్టీ ▲	35	17,833

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు			
నాస్‌డాక్	12,112	▲	250
డోజోన్స్	32,152	▲	377
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,351	▲	89
డాక్స్	13,088	▲	184
షాంఘై	3,262	▲	26
నికాయ్	28,215	▽	149

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

బ్యాంక్ డిపాజిట్ కంటే ఎక్కువ రాబడి!

అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్నాయి. అమెరికా, యూరోప్‌లో మాంద్యం వస్తుందన్న భయాలు నెలకొన్నాయి. దీంతో అంతర్జాతీయ ఇన్వెస్టర్లు (మ్యూచువల్ ఫండ్స్, పెన్షన్ ఫండ్స్) తమ పెట్టుబడులను రిస్క్ ఎక్కువగా ఉండే ఈక్విటీల నుంచి సురక్షిత సాధనాలైన అమెరికా ట్రెజరీ బిల్లులకు మళ్లిస్తున్నారు. అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు అమెరికా ట్రెజరీలు ఎలానో.. భారత ఇన్వెస్టర్లకు ట్రెజరీ బిల్లులు (టీ బిల్లులు) కూడా అలాంటివే. పైగా బ్యాంకు డిపాజిట్ల కంటే ఇవి మరింత సురక్షితమైనవి. కాస్తంత అధిక రాబడినిచ్చేవి కూడా. అయితే, వీటిలో ఇన్వెస్ట్ చేయడానికి గల మార్గాలు.. వీటివల్ల ప్రయోజనాలు వంటి అంశాలన్నింటినీ వివరించేదే ఈ కథనం.



రిటైల్ ఇన్వెస్టర్లకు ట్రెజరీ బిల్లుల మార్గం...

- ఒక శాతం వరకు వడ్డీ అదనం
- పెట్టుబడికి నూరు శాతం రక్షణ
- 91, 182, 364 రోజుల కాలవ్యవధికి అందుబాటు
- ఆర్‌బీఐ ఖాతా ద్వారా పెట్టుబడి పెట్టొచ్చు

టీ బిల్లులు అంటే..?



ప్రభుత్వ వ్యయాలు, ఆదాయానికి మధ్య అంతరాన్ని ద్రవ్యలోటు (ఫిస్కల్ డెఫిసిట్)గా పేర్కొంటారు. ఈ అంతరాన్ని పూడ్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మార్కెట్ నుంచి రుణాల రూపంలో నిధులను సమీకరిస్తుంటుంది. ఇలా సమీకరించే నిధులకు హామీగా బాండ్లను జారీ చేస్తుంది. వీటినే టీ బిల్లులు/జీసెక్‌లు అంటారు. ఇవి 91 రోజుల కాలవ్యవధి నుంచి, దీర్ఘకాలానికి అందుబాటులో ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం తరఫున ఈ రుణ సమీకరణ వ్యవహారాలను ఆర్‌బీఐ చూస్తుంటుంది. ఏడాదివ్యాప్తంగా టీ బిల్లులకు వేలాన్ని నిర్వహిస్తుంటుంది. దీర్ఘకాలానికి బాండ్లను జారీ చేస్తే అవి డేటెడ్ జీసెక్‌లు అవుతాయి. అంటే ప్రభుత్వ సెక్యూరిటీలు. అవే బాండ్లు ఏడాది వరకు కాలవ్యవధిపై జారీ చేస్తే వాటిని టీ బిల్లులు లేదా వై బిల్లులుగా వ్యవహరిస్తారు. గతంలో అయితే కేవలం బ్యాంకులు, బీమా కంపెనీలు, పెన్షన్ ఫండ్స్ మాత్రమే ఆర్‌బీఐ నిర్వహించే వేలంలో టీ బిల్లులు, జీసెక్‌లను కొనుగోలు చేసుకునే అవకాశం ఉండేది. కానీ, రిటైల్ ఇన్వెస్టర్లు సైతం ఆర్‌బీఐ వేలంలో పాల్గొని టీ బిల్లులను కొనుగోలు చేసే అవకాశాన్ని గతేడాది కేంద్ర ప్రభుత్వం కల్పించింది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఎన్‌బీఎఫ్‌సీ డిపాజిట్లు, చిన్న మొత్తాల పొదుపు పథకాలు, ఓవర్‌నైట్, లిక్విడ్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసే వారికి టీ బిల్లులు మంచి ప్రత్యామ్నాయం అవుతాయి. భారత ప్రభుత్వం 91 రోజులు, 182 రోజులు, 364 రోజులు.. ఇలా మూడు రకాల కాల వ్యవధితో టీ బిల్లులను జారీ చేస్తోంది. వీటిపై వడ్డీ రేటు స్థిరంగా ఉంటుంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బాండ్ల మాదిరి వడ్డీని ప్రత్యేకంగా చెల్లించడం టీ బిల్లుల్లో ఉండదు. దీనికి బదులు ఆఫర్ చేస్తున్న వడ్డీ రేటు ప్రకారం నిర్ణీత కాల వ్యవధికి ఎంత వస్తుందో ముందుగానే లెక్కించి, ఆ మేరకు టీ బిల్లు ముఖ విలువ (ఫేస్ వ్యాల్యూ)లో డిస్కౌంట్ ఆఫర్ చేస్తారు. దాంతో ఫేస్ వ్యాల్యూపై ఇస్తున్న తగ్గింపే రాబడిగా పరిగణించాలి. ఉదాహరణకు 91 రోజుల టీ బిల్లు ముఖ విలువ రూ.100 అనుకుంటే.. దాన్ని రూ.98.5కు జారీ చేస్తారు. ఇక్కడ 91 రోజులకు వచ్చే రాబడి 6.1 శాతం అవుతుంది.

మధ్యలో నగదు కష్టమే!

టీ బిల్లులు, జీసెక్‌లు ఎన్‌డీఎస్ ఓఎం ప్లాట్‌ఫామ్‌లో రోజువారీగా ట్రేడ్ అవుతుంటాయి. అయితే, రిటైల్ ఇన్వెస్టర్లకు సంబంధించి చిన్న లాట్లకు లిక్విడిటీ చాలా తక్కువగా ఉంటుంది. కనుక కాలవ్యవధి ముగిసేలోపు అవసరం ఏర్పడితే, టీ బిల్లులను నగదుగా మార్చుకోవడం కష్టం అవుతుంది. బ్యాంక్ డిపాజిట్లకు ఈ ప్రతికూలత లేదు. కోరుకున్న రోజు వెళ్లి డిపాజిట్ రద్దు చేసుకోవచ్చు. ఇలా రద్దు చేసుకుంటే, అప్పటి వరకు హోల్డ్ చేసిన కాల వ్యవధికి అనుగుణమైన వడ్డీ రేటే లభిస్తుందన్నది మర్చిపోవద్దు. 91 రోజుల నుంచి 364 రోజులు స్వల్పకాలమే కనుక.. గడువు ముగిసేవరకు టీ బిల్లులను కొనసాగించడమే మెరుగైన నిర్ణయం అవుతుంది. ఇందుకు ముందే సన్నద్ధం కావాలి. మీ నిధుల అవసరాలకు తగిన కాలవ్యవధిని ఎంపిక చేసుకుంటే ఈ సమస్య ఉండదు.

కొనుగోలు మార్గం ఇలా...

టీ బిల్లుల వేలంలో పాల్గొని కొనుగోలు చేసుకోవాలని అనుకుంటే.. రిటైల్ ఇన్వెస్టర్లు 'రిటైల్ డైరెక్ట్ గిల్ట్ (ఆర్‌డీజీ) అకౌంట్'ను ఆర్‌బీఐ వద్ద తెరవాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఆర్‌డీజీ ఖాను బ్యాంక్ ఖాతాకు లింక్ చేసుకోవాలి. కొనుగోలు విలువకు సరిపడా మొత్తాన్ని ముందుగానే బ్యాంక్ ఖాతా నుంచి చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆర్‌బీఐ వేలాన్ని రద్దు చేస్తే తప్ప.. రిటైల్ ఇన్వెస్టర్లకు టీ బిల్లుల జారీ నిలిచిపోవడం ఉండదు. ఒక్కసారి ఆర్‌డీజీ ఖాతాను తెరిచారంటే.. ఆ తర్వాత రానున్న వేలం వివరాలు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్ రూపంలో మెయిల్‌కు వస్తుంటాయి. ఆర్‌బీఐ ఆర్‌డీజీ సపోర్ట్ టీమ్ వీటిని పంపిస్తుంటుంది. సాధారణంగా టీ బిల్లుల వేలం శుక్రవారం మొదలవుతుంది. తదుపరి బుధవారం ముగుస్తుంటుంది. రిటైల్ ఇన్వెస్టర్ బిడ్ దాఖలు చేసే సమయంలోనే టీ బిల్లు కాలవ్యవధి, ముగింపు తేదీ (మెచ్యూరిటీ), ఇష్యూ సైజు, బిడ్ మొదలయ్యే, ముగిసే తేదీ తదితర వివరాలను తెలుసుకోవచ్చు. ఆర్‌బీఐ ముందే సూచనీయంగా ఈల్డ్ (రాబడి) ఎంతన్నది తెలియజేస్తుంది. అయితే, ఇన్‌స్టిట్యూషన్స్ వేసే బిడ్డింగ్ ఆధారంగా వేలంలో జీ సెక్‌లు, టీ బిల్లుల ఈల్డ్ కొంత మార్పునకు గురికావచ్చు. తుది కటాఫ్ ఈల్డ్ ఆధారంగా రిటైల్ ఇన్వెస్టర్లకు టీ బిల్లులు కేటాయిస్తారు. దీనికి అదనంగా ఏమైనా మిగిలితే ఆ మొత్తాన్ని ఇన్వెస్టర్ బ్యాంకు ఖాతాకు తిరిగి జమ చేస్తారు. రిటైల్ ఇన్వెస్టర్లు టీ బిల్లుల్లో కనీసం రూ.10,000 నుంచి ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ప్రతి రూ.10,000 చొప్పున రూ.2 కోట్ల వరకు పెట్టుబడి పెట్టుకునేందుకు అనుమతి ఉంది. ప్రతి వేలంలో ఒక ఇన్వెస్టర్ నుంచి ఒక బిడ్ దాఖలుకే అనుమతి ఉంటుంది.

రాబడి..

బ్యాంక్ డిపాజిట్లు, చిన్న మొత్తాల పొదుపు పథకాల మాదిరిగా కాకుండా.. టీ బిల్లులుపై ఈల్డ్స్ అన్నవి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎంతో సున్నితంగా ఉంటాయి. వడ్డీ రేట్లు పెరిగే క్రమంలో ఈల్డ్స్ వేగంగా పెరుగుతాయి. తగ్గే క్రమంలోనూ అదే విధంగా తగ్గుతుంటాయి. ఆర్‌బీఐ వ్యవస్థ నుంచి నిధులను వెనక్కి తీసుకుంటూ, వడ్డీ రేట్లను పెంచుతున్న తరుణంలో ఇటీవలే టీ బిల్లుల రేట్లు పెరిగాయి. 2022 ఆగస్ట్ 5 నాటి ఎంపీసీ సమావేశంలో రేట్ల పెంపు తర్వాత.. 364 రోజుల టీ బిల్లు ఈల్డ్స్ రేటు 6.23 శాతం, 182 రోజుల టీ బిల్లు ఈల్డ్స్ 5.89%, 91 రోజుల టీ బిల్లు ఈల్డ్స్ 5.56 శాతంగా ఉన్నాయి. కానీ, ఏడాది క్రితం ఇవే ఈల్డ్స్ వరుసగా 3.39%, 3.53%, 3.73 శాతంగా ఉండడాన్ని గమనించాలి. ప్రస్తుతం ఎస్‌బీఐ టర్మ్ డిపాజిట్ రేట్లను పరిశీలించినట్టయితే.. 46 రోజుల నుంచి 179 రోజుల కాల వ్యవధికి 3.90%, 180–210 రోజుల కాలవ్యవధి డిపాజిట్లపై 4.55%, 211 రోజుల నుంచి ఏడాది కాల వ్యవధి డిపాజిట్లపై 4.60% చొప్పున ఉన్నాయి. ఈ రేట్లతో పోల్చినా, ప్రముఖ ప్రైవేటు బ్యాంకు డిపాజిట్ రేట్లతో పోల్చి చూసినా.. టీ బిల్లు ఈల్డ్స్ మెరుగ్గా ఉన్నట్టు తెలుస్తోంది. పైగా ఇందులో చేసే పెట్టుబడి మొత్తానికి 100% సార్వభౌమ హామీ ఉంటుంది. పోస్టాఫీసు టైమ్ డిపాజిట్లలోనూ రేటు 5.5 శాతమే ఉంది. ముఖ్యంగా వడ్డీ రేట్లు పెరిగే క్రమంలో టీ బిల్లుల్లో ఇన్వెస్ట్ చేసుకోవడం అనుకూలమే అవుతుంది.

ప్రయోజనం..




అధిక భద్రతతో కూడిన టీ బిల్లులను రిటైల్ ఇన్వెస్టర్లు తప్పకుండా పరిగణనలోకి తీసుకోవచ్చు. బ్యాంక్ ఎఫ్‌డీ లేదా పోస్టాఫీసు పథకానికి ఇది కచ్చితంగా ప్రత్యామ్నాయం అవుతుంది. దీర్ఘకాలం పాటు పెట్టుబడులను కొనసాగించాల్సిన అవసరం ఉండదు. మూడు నెలల నుంచి ఏడాది వరకు ఆగితే పెట్టుబడి వెనక్కి వచ్చేస్తుంది. వడ్డీ రేట్లు పెరిగే క్రమంలో దీర్ఘకాలానికి ఇన్వెస్ట్ చేసుకోవడం అనుకూలం కాదు. ఈ తరుణంలో స్వల్పకాల పెట్టుబడులే ఎక్కువ ఫలితమిస్తాయి. బోనస్ రూపంలో, ప్రాపర్టీ విక్రయం రూపంలో నిధులు సమకూరితే, ముందుగా వాటిని టీ బిల్లుల్లో ఇన్వెస్ట్ చేసుకుని.. దీర్ఘకాలం కోసం అనుకూలమైన సాధనం ఎంపిక చేసుకున్న తర్వాత అందులోకి మళ్లించుకోవచ్చు. అలాగే, ఈక్విటీ పెట్టుబడులను ఇతర సాధనాల్లోకి మళ్లించేట్టు అయితే, అలాగే, ఇతర సాధనాల నుంచి ఈక్విటీల్లోకి మళ్లించేందుకు టీ బిల్లులను తాత్కాలిక వేదికలుగా ఉపయోగించుకోవచ్చు. ఉదాహరణకు ఈక్విటీ మార్కెట్ల వాల్యేషన్లు అధికంగా ఉంటే ఒకేసారి పెట్టుబడి అనుకూలం కాదు. కనుక ఈ మొత్తాన్ని టీ బిల్లుల్లో 91 రోజులు, 182 రోజులు, 364 రోజులకు మూడు భాగాలుగా ఇన్వెస్ట్ చేసి.. వెనక్కి వచ్చిన ప్రతి విడత మొత్తాన్ని ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. అయి తే, అధిక పన్ను బ్రాకెట్‌లో ఉన్న వారికి టీ బిల్లులు అనుకూలం కాదు. ఎందుకంటే టీ బిల్లులపై రాబడి వ్యక్తిగత ఆదాయానికి కలుస్తుంది. కనుక దీనిపైనా 30 శాతం పన్ను చెల్లించాల్సి వస్తుంది.

యాక్సిస్ ఎంఎఫ్ నుంచి సిల్వర్ ఈటీఎఫ్



యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ తాజాగా సిల్వర్ ఈటీఎఫ్ (ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్), సిల్వర్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్‌ఓఎఫ్) పేరిట రెండు ఫండ్‌లను ఆవిష్కరించింది. సెప్టెంబర్ 15 వరకు వీటిలో ఇన్వెస్ట్ చేయచ్చు. సిల్వర్ ఈటీఎఫ్‌లో కనీసం రూ. 500 నుంచి, ఎఫ్‌ఓఎఫ్‌లో కనీసం రూ. 5,000 నుంచి ఇన్వెస్ట్ చేయొచ్చు. ఈటీఎఫ్‌లో ఎగ్జిట్ లోడు ఉండదు. ఫండ్ ఆఫ్ ఫండ్‌లో మాత్రం అలాట్‌మెంట్ తేదీ నుంచి ఏడు రోజుల్లోగా రిడీమ్ చేసుకుంటే 0.25 శాతం ఎగ్జిట్ లోడు ఉంటుంది. ఈ రెండూ కూడా ఎల్‌బీఎంఏ సిల్వర్ డైలీ స్పాట్ రేటు ఆధారంగా పనిచేస్తాయి. ఇటు పారిశ్రామిక కమోడిటీగాను అటు విలువైన లోహంగాను వెండికి ప్రత్యేక స్థానం ఉందని యాక్సిస్ ఏఎంసీ ఎండీ చంద్రేశ్ నిగమ్ తెలిపారు.

పీఎన్‌బీ మెట్‌లైఫ్ కొత్త యులిప్



పీఎన్‌బీ మెట్‌లైఫ్ ఇన్సూరెన్స్ 'పీఎన్‌బీ మెట్‌లైఫ్ గోల్ ఎన్స్యూరింగ్ మల్టిప్లయర్' పేరుతో కొత్త యులిప్ ప్లాన్‌ను విడుదల చేసింది. ఈ ప్లాన్‌లో భాగంగా ఇన్వెస్టర్లు తమ రాబడుల అవసరాలకు తగినట్టు 13 ఫండ్స్ నుంచి అనుకూలమైన దానిని ఎంపిక చేసుకోవచ్చు. పాలసీ కాలవ్యవధిలో ఉపసంహరించుకున్న చార్జీలను సంస్థ చివర్లో చెల్లిస్తుంది. ఫండ్ మేనేజ్‌మెంట్, ప్రీమియం అలోకేష్, మోర్టాలిటీ చార్జీలను సాధారణంగా ఇన్వెస్టర్ల పెట్టుబడి విలువ నుంచి బీమా సంస్థ ఏటా మినహాయించుకుంటుంది. కానీ, ఈ ప్లాన్‌లో ఈ చార్జీలన్నీ చివర్లో వెనక్కి వస్తాయి. టాపప్ సదుపాయంతో కవరేజీని కూడా పెంచుకోవచ్చు. ప్లాన్‌లో భాగంగా ఐదు రకాల కవరేజీ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి.

సాక్షి వ్యూ

ఎన్‌టీపీసీ లిమిటెడ్ | ఎమ్‌కే గ్లోబల్ | కొనొచ్చు

ప్రస్తుత ధర: రూ. 166 టార్గెట్: రూ. 188

ఎందుకంటే: బొగ్గు ఆధారిత తాల్చేర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ మూడో దశ(2660 మెగావాట్లు) నిర్మాణానికి పీఎస్‌యూ దిగ్గజం ఎన్‌టీపీసీ బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు రూ. 11,800 కోట్ల పెట్టుబడులు వెచ్చించనుంది. మధ్యకాలానికి 5 గిగావాట్ల బొగ్గు ఆధారిత ప్రాజెక్టుల విస్తరణ దిశలో కంపెనీ వేస్తున్న తొలి అడుగుగా ఈ ప్రాజెక్టు నిలవనుంది. ఈ అంశాన్ని గత త్రైమాసికంలోనే కంపెనీ ప్రస్తావించింది. దేశీయంగా ఇటీవల(2021 అక్టోబర్– 2022 ఏప్రిల్ మధ్య విద్యుత్ కోతలు) కనిపించిన విద్యుత్ కొరత కంపెనీ తాజా ప్రణాళికలకు ఉసిగొల్పింది. బ్యాటరీ ద్వారా ఇంధన స్టోరేజీ విధానం, పంప్‌డ్ స్టోరేజీ వ్యవస్థలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్న నేపథ్యంలో అన్ని కాలాలకు తగిన పరిష్కారం కింద బొగ్గు ఆధారిత ప్లాంట్ల విస్తరణకు ప్రాధాన్యత పెరుగుతోంది. కంపెనీ చేతిలో ప్రస్తుతం దాదాపు 11.5 గిగావాట్ల సామర్థ్యంగల పునరుత్పాదక(ఆర్‌ఈ) ఇంధన ప్రాజెక్టులు వివిధ దశలలో ఉన్నాయి. 2 గిగావాట్లు ఇన్‌స్టాలేషన్ పూర్తి కాగా.. 4.1 గి.వా. నిర్మాణంలో ఉన్నాయి. 3.2 గి.వా. టెండరింగ్‌లో ఉన్నాయి. కంపెనీ సమీప భవిష్యత్‌లో ఆర్‌ఈ ఆస్తులను మానిటైజ్ చేసే వీలుంది. 2032కల్లా 60 గిగావాట్లకుపైగా ఆస్తులను సమకూర్చుకునే లక్ష్యంలో సాగుతోంది. మరోపక్క థర్మల్ పవర్ ప్లాంట్ల ద్వారా నిలకడైన ఆదాయాన్ని పొందనుంది. ఈ విభాగంలో జత కలవనున్న 5 గిగావాట్ల సామర్థ్యం భవిష్యత్ ఆర్జనకు అండగా నిలవనుంది.



పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ | ఆనంద్ రాఠీ ఇన్వెస్ట్‌మెంట్ సర్వీసెస్ | కొనొచ్చు

ప్రస్తుత ధర: రూ. 371 టార్గెట్: రూ. 437

ఎందుకంటే: ఓ వైపు బిజినెస్‌ను పెంచుకోవడం, మరోపక్క కంపెనీని సరికొత్త స్థాయిలో నిలపడం లక్ష్యాలుగా పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ ప్రణాళికలు అమలు చేస్తోంది. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ప్రధానంగా పట్టణాలలో ఫ్లాట్లకు డిమాండ్ జోరందుకుంటోంది. వ్యక్తిగత గృహాలకు ప్రాధాన్యత పెరగనుంది. చిన్న పట్టణాలలో సొంత నిర్మాణ వ్యక్తిగత గృహాలకు గిరాకీ కనిపించనుంది. కొన్నేళ్లుగా రుణగ్రస్తుల సగటు వయసు తగ్గుతుండటంతో హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలకు లబ్ధి చేకూరనుంది. 2020కల్లా సగటు వయసు 33 ఏళ్లకు చేరినట్లు అంచనా. 2025కల్లా రుణగ్రస్తుల సగటు వయసు 30 ఏళ్లకు తగ్గనున్నట్లు రీసెర్చ్ దిగ్గజం క్రిసిల్ అభిప్రాయపడింది. 2016 నుంచి అమలు చేస్తున్న రెరా చట్టం రియల్టీ రంగంలో డిమాండ్, సరఫరాలలో మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇది గృహ రుణ రంగంపైనా ప్రభావం చూపుతోంది. కంపెనీకున్న డిజిటల్ సామర్థ్యాల ద్వారా అండర్‌రైటింగ్ బిజినెస్‌ను పెంచుకోనుంది. గణాంకాలు, సమాచారం ఆధారంగా ఉద్యోగస్తుల విభాగంపై కన్నేయనుంది. ఇదేవిధంగా కంపెనీకిగల కీలక సామర్థ్యాలతో స్వయంఉపాధి నిపుణులపైనా దృష్టిపెట్టనుంది. భారీగా పెరిగిన రుణ వ్యయాలు, నీరసిస్తున్న హోల్‌సేల్ లోన్‌బుక్ కారణంగా రెండేళ్ల కాలంలో నిర్వహణలోని ఆస్తులు(ఏయూఎం) 8–10 శాతం వృద్ధికి పరిమితంకానుంది. అయితే కార్పొరేట్ రుణాలపై అప్రమత్తత, అధిక లిక్విడిటీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టింది.



గమనిక: షేర్లపై ఇచ్చిన సలహాలు, సూచనలు, వివిధ బ్రోకరేజ్ సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మాత్రమే..

ఈక్విటీల్లో రిటైలర్లకు రాబడులు అంతంతే!

- ఫండ్స్ సంస్థలకు అధిక రాబడి
- అస్థిరతల్లో స్థిరత్వం కోల్పోతున్న ఇన్వెస్టర్లు
- యాక్సిస్ ఫండ్ అధ్యయనం



ముంబై: గడిచిన రెండు దశాబ్దాల్లో ఈక్విటీ మార్కెట్లు ఎన్నో రెట్లు వృద్ధి చెందాయి. కానీ, ఈ ప్రయాణంలో రిటైల్ ఇన్వెస్టర్లు పొందిన రాబడులు (సొంతంగా) మ్యూచువల్ ఫండ్స్‌తో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయి. అంతేకాదు, మార్కెట్లు ప్రతికూలంగా మారిపోతే రిటైల్ ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోను వేగంగా మార్చేస్తున్నారు. ఈ ఆసక్తికరమైన వివరాలను యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ వెల్లడించింది. 2003 నుంచి 2022 వరకు (20 ఏళ్లు) ఈక్విటీ మార్కెట్లు, డెట్ ఫండ్స్‌కు సంబంధించి 2009–2022 (14 ఏళ్లు) గణాంకాలను యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ విశ్లేషణ చేసి ఓ నివేదికను విడుదల చేసింది. ఈ కాలంలో ఈక్విటీ లేదా హైబ్రిడ్ ఫండ్స్ విభాగాల్లో రిటైల్ ఇన్వెస్టర్ల రాబడులు కనిష్ట స్థాయిలో ఉంటే, మ్యూచువల్ ఫండ్స్ రాబడులు గరిష్టంగా ఉన్నాయి.


ఇదీ వ్యత్యాసం..

2003 నుంచి 2022 మధ్య మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు ఈక్విటీ పెట్టుబడులపై సగటున 19.1 శాతం వార్షిక రాబడులను సంపాదించాయి ఇదే కాలంలో రిటైల్ ఇన్వెస్టర్ల రాబడి 13.8 శాతంగానే ఉంది. ఇక సిప్ ద్వారా వచ్చిన రాబడులు 15.2 శాతంగా ఉన్నాయి. ఈక్విటీ, డెట్ కలయికతో కూడిన హైబ్రిడ్ పథకాల్లో రిటైల్ ఇన్వెస్టర్ల రాబడి 7.4 శాతం మేర ఉంటే, ఫండ్స్ సంస్థలకు 12.5 శాతం చొప్పున వచ్చాయి. ఇక్కడ కూడా సిప్ రాబడి 10.1 శాతానికి పరిమితమైంది. ఇక పూర్తిగా డెట్ పథకాల్లో రిటైల్ ఇన్వెస్టర్లు 6.6 శాతం మేర వార్షిక రాబడి సంపాదించగా, సిప్ ఫండ్స్ సంస్థల రాబడి 7 శాతం చొప్పున ఉంది.

ఎందుకని..?

మరి రిటైల్ ఇన్వెస్టర్ల రాబడులు ఎందుకు తక్కువగా ఉన్నాయి..? మార్కెట్లు అస్థిరంగా మారిన వెంటనే ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోలో ఉన్న స్టాక్స్‌ను వేగంగా మార్చేస్తుండడం రాబడులను దెబ్బతీస్తోంది. మార్కెట్ ధోరణికి తగ్గట్టు పరుగెత్తకుండా.. పూర్తి మార్కెట్ సైకిల్ వరకు పెట్టుబడులను కొనసాగించడమే దీనికి పరిష్కారమని యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ తన నివేదికలో సూచించింది. పాయింట్ టు పాయింట్ (కచ్చితంగా నిర్ణీత కాలానికి) రాబడులు అధ్యయనంలోకి తీసుకుంది. స్వల్పకాల మార్కెట్ల అస్థిరతలను చూసి సిప్ నిలిపివేస్తే, అసలు లక్ష్యమే దెబ్బతింటుందని యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ హెచ్చరించింది. అస్థిరతల్లో స్థిరత్వం కోల్పోకుండా, పెట్టుబడులను నమ్మకంగా కొనసాగించడం.. అది సాధ్యం కాకపోతే రిటైల్ ఇన్వెస్టర్లు మ్యూచువల్ ఫండ్స్ ద్వారా ఇన్వెస్ట్ చేయడం మంచిదని ఈ నివేదిక తెలియజేస్తోంది.

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడికి 'క్యాన్' కావాలా?



Q & A

ధీరేంద్ర కుమార్
సీఈవో, వ్యాల్యూ రీసెర్చ్

మ్యూచువల్ ఫండ్స్‌లో కామన్ అకౌంట్ నంబర్ (క్యాన్) అంటే ఏమిటి? ఇందులో అనుకూల, ప్రతికూలతలు ఏమున్నాయి? ఇన్వెస్టర్లు దీని కోసం దరఖాస్తు చేసుకోవడం తప్పనిసరా? – దిలీప్ సాహి

కామన్ అకౌంట్ నంబర్/క్యాన్ అనేది ఎంఎఫ్ యుటిలిటీస్ వద్ద రిజిస్టర్ చేసుకున్న వారికి ఇచ్చే ఏకీకృత ఖాతా. ఇది మ్యూచువల్ ఫండ్స్‌కు సంబంధించి అన్ని రకాల లావాదేవీలను నిర్వహించే వేదిక. 2015లో మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు అన్నీ కలసి దీన్ని ఏర్పాటు చేశాయి. ఇన్వెస్టర్లు, మ్యూచువల్ ఫండ్స్ పంపిణీదారుల సౌకర్యం, సులభతర నిర్వహణ దీని ఏర్పాటు ఉద్దేశ్యం. ఈ ప్లాట్‌ఫామ్ మ్యూచువల్ ఫండ్స్ డైరెక్ట్ ప్లాన్లలో పెట్టుబడికి వీలు కల్పిస్తుంది. ఒక ఇన్వెస్టర్ వేర్వేరు మ్యూచువల్ ఫండ్స్ సంస్థలకు చెందిన పథకాల్లో ఇన్వెస్ట్ చేసేట్టు అయితే, విడివిడిగా లావాదేవీలను నిర్వహించుకోవాలి. ఇందుకోసం ప్రతి ఏఎంసీ వద్ద విడిగా నమోదు చేసుకోవాలి. 2015లో ఎంఎఫ్‌యూ ఏర్పాటు తర్వాత ఇన్వెస్టర్లు ఇందులో క్యాన్ తెరిచి వాటన్నింటినీ దీని నుంచే నిర్వహించుకునే ఏర్పాటు అందుబాటులోకి వచ్చింది. ఏ మ్యూచువల్ ఫండ్స్ సంస్థలో ఇన్వెస్ట్ చేసినా క్యాన్‌కు మ్యాపింగ్ చేసుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులన్నింటినీ ఈ ఖాతా నుంచే చూసుకోవచ్చు. నిర్వహించుకోవచ్చు. తాజా పెట్టుబడులు, పెట్టుబడుల ఉపసంహరణలు, కాంటాక్టు వివరాల్లో మార్పులు అన్నీ కూడా క్యాన్‌లో చేసుకుంటే సరిపోతుంది. క్యాన్‌ను కలిగి ఉండడం తప్పనిసరి కాదు. ఎంఎఫ్ యుటిలిటీ ద్వారానే ఇన్వెస్ట్ చేయాలని లేదు. ఇదొక వేదిక మాత్రమే. ఆ తర్వాత కాలంలో ఎన్నో ఫిన్‌టెక్ కంపెనీలు అందుబాటులోకి వచ్చాయి. మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయాలంటే కేవైసీ పూర్తి చేసి ఉండాలి. పాన్, ఫొటో, చిరునామా ధ్రువీకరణ పత్రం, ఆదాయ మూలం తదితర వివరాలతో ఏదైనా మ్యూచువల్ ఫండ్ సంస్థను లేదా క్యామ్స్ తదితర ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లను సంప్రదించి కేవైసీ నమోదు చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో మ్యూచువల్ ఫండ్స్ పంపిణీదారుల ద్వారా కూడా చేసుకోవచ్చు.

ఈటీఎఫ్‌లకు సంబంధించి డివిడెండ్లు నా బ్యాంకు ఖాతాకు జమ అవుతాయా? వాటిపై పన్ను ఎలా లెక్కిస్తారు? – శరణ్

డివిడెండ్లు అన్నవి కంపెనీ నుంచి వాటాదారులకు అందే లాభాలు. మన దేశంలో ఈటీఎఫ్‌లు ఇన్వెస్టర్లకు డివిడెండ్లు చెల్లించడం లేదు. దీనికి బదులు డివిడెండ్ రూపంలో కంపెనీల నుంచి వచ్చిన మొత్తాన్ని ఈటీఎఫ్‌లు తిరిగి అదే పథకంలో ఇన్వెస్ట్ చేస్తుంటాయి. ఇటువంటి సందర్భాల్లో బెంచ్‌మార్క్ రాబడులకు, ఈటీఎఫ్ రాబడులకు మధ్య వ్యత్యాసం కనిపిస్తుంది. ఈటీఎఫ్‌లు బెంచ్‌మార్క్‌ను అనుసరించే ఇన్వెస్ట్ చేస్తాయి. కనుక ఈ రెండింటి మధ్య డివిడెండ్ల రూపంలో వచ్చిన రాబడుల వ్యత్యాసాన్ని ట్రాకింగ్ ఎర్రర్‌గా పరిగణిస్తారు. 'గతంలో ఈటీఎఫ్‌లు ఇన్వెస్టర్లకు డివిడెండ్లు ప్రకటించేవి. కానీ, ఇప్పుడు కేవలం లిక్విడ్ ఈటీఎఫ్‌ల వరకే ఇన్వెస్టర్లకు డివిడెండ్ ప్రకటిస్తున్నాయి. వారి ఖాతాల్లో జమ చేస్తున్నాయి'అని ఓ ప్రముఖ ఫండ్ హౌస్ సీనియర్ అధికారి ఈ విషయంలో సమాచారాన్ని తెలియజేశారు. ఇక డివిడెండ్ల రూపంలో వచ్చే ఆదాయం 2020–21 తర్వాత నుంచి ఇన్వెస్టర్ల ఆదాయంగా పరిగణించి పన్ను అమలు చేస్తున్నారు. ఇన్వెస్టర్ ఆదాయపన్ను శ్లాబు రేటు ప్రకారం పన్ను చెల్లించాలి.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)	
12-9-2022	
విశాఖ	450–00
చిత్తూరు	473–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	425–00
విజయవాడ	425–00
రిటైల్ ధర (డజను)	66.00
11-9-2022 ఫామ్ ధర...	
హైదరాబాద్	390–00
వరంగల్	392–00
రిటైల్ ధర	4.50